అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంగళవారం 2-1-2024
సంపుటి : 9 | సంచిక : 315 | Published from Karimnagar, Rangareddy, Hyderabad, Khammam | 12 పేజీలు | వెల : 6.50

ఫార్మాసిటీని రద్దు చేయం

ఎయిర్‌పోర్టు వరకూ మెట్రో...



- సంస్కరణలతో అత్యుత్తమ పాలన
- అధికారుల నియామకాల్లో సామాజిక న్యాయం
- సీఎం క్యాంపు కార్యాలయాన్ని స్టేట్ గెస్ట్ హౌస్‌గా మారుస్తాం
- రేపు పీసీసీ విస్తృతస్థాయి సమావేశం
- పార్టీ కోసం పని చేసిన వారికే పదవులు
- ఈ ప్రక్రియలో పైరవీలకు తావుండదు : మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రంగారెడ్డి జిల్లాలోని ఫార్మా సిటీని రద్దు చేయబోమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మెట్రో, ఫార్మా సిటీని రద్దు చేస్తున్నట్టు వస్తున్న వార్తల్లో ఎంత మాత్రమూ నిజం లేదన్నారు. ప్రభుత్వం చేపట్టిన వివిధ ప్రాజెక్టులకు సంబంధించి గతంలో కంటే ఎక్కువ ప్రయోజనాలు చేకూరేలా నిర్ణయాలు తీసుకుంటామని ఆయన తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో తనను కలిసిన మీడియా ప్రతినిధులతో సీఎం ఇష్టాగోష్టిగా మాట్లాడారు. మియాపూర్ నుంచి మైండ్ స్పేస్ వరకూ ఉన్న మెట్రోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వరకు పొడిగిస్తామని చెప్పారు. తాము కొత్తగా ప్రతిపాదించబోతున్న మెట్రో కారిడార్లు గత ప్రభుత్వం ప్రతిపాదించిన ఖర్చుతో పోలిస్తే తక్కువ వ్యయంతోనే పూర్తవుతాయని ఆయన వివరించారు. గత ప్రభుత్వం ఎయిర్‌పోర్టుకు ప్రతిపాదించిన రూట్లతో పోలిస్తే ఇప్పుడు దూరాన్ని మరింతగా తగ్గిస్తామని చెప్పారు. బీహెచ్‌ఈఎల్ నుంచి ఎయిర్‌పోర్టు వరకూ 32 కిలోమీటర్ల దూరముంటుందని తెలిపారు. మరోవైపు ఎంజీబీఎస్ నుంచి పాతబస్తీ మీదుగా శంషాబాద్ విమానాశ్రయం వరకూ మెట్రో ఉంటుందని స్పష్టం చేశారు. నాగోల్ నుంచి ఎల్బీ నగర్, ఓవైసీ ఆస్పత్రి మీదుగా వెళ్లే మెట్రోను చాంద్రాయణగుట్ట వద్ద ఎయిర్‌పోర్టుకి వెళ్లే లైన్‌కి లింక్ చేస్తామని ...11లో



చార్మినార్..ట్యాంక్‌బండ్ తర్వాత నుమాయిషే...

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి


నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్ అంటే చార్మినార్.. ట్యాంక్ బండ్ తరువాత గుర్తొచ్చేది నాంపల్లి నుమాయిషే (ఎగ్జిబిషన్) అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో 83వ నుమాయిష్‌ను ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రతీ ఏటా నుమాయిష్ ప్రాధాన్యత తగ్గకుండా నిర్వహిస్తున్న సొసైటీ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కమలా నెహ్రూ పాలిటెక్నిక్ కాలేజీని ఇంజనీరింగ్ కాలేజీగా అప్ గ్రేడ్ చేయటానికి ప్రభుత్వం తరపు నుంచి పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. సామాజిక బాధ్యతతో విద్యా సంస్థలను నిర్వహిస్తున్న ఎగ్జిబిషన్ సొసైటీకి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. నుమాయిష్‌ను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అండగా ఉంటామన్నారు.

కేంద్రం కక్షసాధింపు

గ్రాంట్లలో రాష్ట్రానికి భారీ కోతలు

- 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.41,259 కోట్ల ప్రతిపాదనలు
- ఎనిమిది నెలల్లో ఇచ్చింది రూ.4,532 కోట్లు
- సగటున చెల్లించింది 11 శాతమే
- కాగ్ తాజా నివేదికలో వెల్లడి



మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తెలంగాణపై వివక్ష కొనసాగుతోంది. బీజేపీ పాలిత రాష్ట్రాలకు ఎలాంటి కొర్రీలు లేకుండా నిధులను ఇస్తున్న కేంద్రం ఇతర రాష్ట్రాల పట్ల కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది. ప్రతి రాష్ట్రం ఏటా ఆర్థిక ప్రణాళికను రూపొందించుకుని...అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టటం ఆనవాయితీ. కేంద్రం నుంచి చట్టబద్ధంగా రావాల్సిన నిధులు, రాష్ట్ర అభివద్ధి కోసం కేంద్రం ఇస్తుందని ఆశించిన నిధులతో రాష్ట్రాల పద్దులను ఖరారు చేస్తారు. ఈ రకంగానే 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.41,259 కోట్లు గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూపంలో కేంద్రం నుంచి వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో అంచనా వేసుకుంది. కానీ ఆ అంచనాలు తారుమారయ్యాయి. 2023 ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు కేవలం రూ.4,532 కోట్లు మాత్రమే ఈ రూపంలో కేంద్రం నుంచి మనకు అందాయి.

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బడ్జెట్ అంచనాల్లో కేంద్రం రాష్ట్రానికి ఇచ్చింది కేవలం 11 శాతమే. ఒకవైపు పన్నుల్లో వాటాలు ఇచ్చేందుకు కొర్రీల మీద కొర్రీలు పెడుతున్న కేంద్రం...మరోవైపు గ్రాంట్ ఇన్ ఎయిడ్ సాయంలోనూ కక్షసాధింపు ధోరణిని అవలంభిస్తున్నది. రాష్ట్రంపై మోడీ సర్కార్ చూపుతున్న ఈ వివక్షను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా(కాగ్) తన తాజా నివేదికలో స్పష్టం చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచే గ్రాంట్ ఇన్ ఎయిడ్ విషయంలో తెలంగాణపై కేంద్రం వివక్ష చూపింది. ప్రారంభ మాసం ఏప్రిల్‌లో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. మేలో రూ.1438.61 కోట్లు, జూన్‌లో రూ.372.91 కోట్లు, జూలైలో రూ.506.3 కోట్లు, ఆగస్టులో రూ.691.44 కోట్లు, సెప్టెంబర్‌లో రూ.610.18 కోట్లు, అక్టోబర్‌లో రూ.216.47 కోట్లు, నవంబర్‌లో రూ.696.83 కోట్లను కేంద్రం ఇచ్చింది. ఈ రకంగా చూస్తే మోడీ సర్కార్ ఇచ్చింది మొదటి ఎనిమిది నెలల్లో ఒక్కో నెలకు సగటున బడ్జెట్ అంచనాల్లో 1.4 శాతం మాత్రమే. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మిగిలిన డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు కలిపి మొత్తంగా మరో ఐదారు శాతం గ్రాంట్లే వచ్చే అవకాశముందని ఆర్థిక నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ఆ రకంగా రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ అంచనాల్లో 18 నుంచి 20 శాతంలోపే గ్రాంట్ ఇన్ ఎయిడ్ అందే అవకాశం ఉందని వారు చెబుతున్నారు.

కాగా తెలంగాణకు ఈ పద్దులో కోత పెడుతున్న కేంద్రం... బీజేపీ పాలిత రాష్ట్రాలకు మాత్రం నిధుల వరదను పారిస్తోంది. రాష్ట్రాలు చిన్నవైనా, పెద్దవైనా, వాటి వార్షిక పద్దు ఎంతనే దానితో సంబంధం లేకుండా నిధులను విడుదల చేసింది. ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌కు నవంబర్ వరకే అంచనాల్లో 102 శాతం గ్రాంట్లను విడుదల చేసింది. కేంద్రం నుంచి ఆ రూపంలో రూ.16,290.35 కోట్లు అందుతాయని గుజరాత్ ప్రభుత్వం ఆశించగా, మొదటి ఎనిమిది నెలల్లోనే రూ.16,582.02 కోట్లు అందటం గమనార్హం. ప్రస్తుత (2023-24) ఆర్థిక సంవత్సరంలో నవంబర్ వరకు బడ్జెట్ అంచనాల్లో తెలంగాణకు కేవలం 11 శాతం గ్రాంట్లనే అందించిన కేంద్రం.. బీజేపీ పాలిత రాష్ట్రాలైన గుజరాత్‌కు 101.79 శాతం, హర్యానాకు 59.57 శాతం, త్రిపురకు 45.12 శాతం, మధ్యప్రదేశ్‌కు 44.10 శాతం, ఉత్తరాఖండ్‌కు 39.23 శాతం, ఛత్తీస్‌గఢ్‌కు 33.46 శాతం, రాజస్థాన్‌కు 28.74 శాతం, ఉత్తర ప్రదేశ్‌కు 26.06 శాతం, మహారాష్ట్రకు 19.59 శాతం గ్రాంట్‌ను విడుదల చేసింది.

నయాసాల్ జోష్

- రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా కొత్త సంవత్సరం వేడుకలు
- గవర్నర్‌కు ముఖ్యమంత్రి, మంత్రులు, స్పీకర్ శుభాకాంక్షలు
- సీఎంను కలిసిన మంత్రులు, అధికారులు, ఇతర ప్రముఖులు
- తెలంగాణ భవన్‌లో ఘనంగా వేడుకలు
- కేటీఆర్‌ను కలిసి బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు

వివరాలు 3లో

నిప్పులు చిమ్ముతూ నింగిలోకి..

పీఎస్ఎల్‌వీ-సీ58 ప్రయోగం సక్సెస్



సూళ్లూరుపేట : ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి పీఎస్ఎల్‌వీ- సీ58 రాకెట్ ద్వారా ఎక్స్‌పో శాట్ ఉపగ్రహం విజయవంతంగా అంతరిక్ష కక్ష్యలోకి చేరుకుంది. నూతన సంవత్సర శుభారంభం అని ఇస్రో చైర్మెన్ సోమనాథ్ ఆనందం వ్యక్తంచేశారు. భూమికి 650 కిలోమీటర్ల దూరంలో నిర్దేశిత కక్ష్యలోకి ఎక్స్‌పో శాట్ చేరుకుంది. ఎక్స్ పో శాట్ ఉపగ్రహంలోని సోలార్ ప్యానల్స్ విచ్చుకొని బ్యాటరీలను ఛార్జింగ్ చేసే పనిని ప్రారంభించిందని శాస్త్రవేత్తలు వెల్లడించారు. 1963 తరువాత జరిగిన నేటి ప్రయోగ విజయంతో ఇస్రో 60 ఏండ్ల చరిత్ర పూర్తి చేసుకుంది. నూతన సంవత్సరం రోజున ఈ రాకెట్ ప్రయోగ విజయం భారత ప్రజలకు ఇస్రో బహుమతని ఇస్రో చైర్మెన్ ఎస్.సోమనాథ్ తెలిపారు. భవిష్యత్ ప్రయోగాలకు, పరిశోధనాత్మక ప్రయోజనాలకు ఈ ఉపగ్రహం కీలకంగా ...11లో

కె-స్మార్ట్‌ను ఆవిష్కరించిన కేరళ



కొచ్చి : కేరళ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కె-స్మార్ట్‌ను ముఖ్యమంత్రి పినరయి విజయన్ సోమవారం ప్రారంభించారు. కొచ్చిలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కె-స్మార్ట్ యాప్‌ను విజయన్ ప్రారంభించడంతో రాష్ట్రవ్యాప్తంగా ఈ యాప్ సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. ఇటువంటి యాప్‌ను దేశంలోనే తొలిసారిగా కేరళలో రూపొందించారు. రాష్ట్రంలో వివిధ పట్టణాల్లో కూడా కె-స్మార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరిగాయి. కొచ్చిలో ప్రారంభోత్సవం సందర్భంగా విజయన్ మాట్లాడుతూ కె-స్మార్ట్ యాప్‌తో స్థానిక స్వపరిపాలన సంస్థలు అందించే సేవలన్నీ ఒకే ప్లాట్‌ఫారమ్‌లో డిజిటల్‌గా అందుబాటులోకి వచ్చాయి' అని తెలిపారు. ఈ యాప్‌తో ముఖ్యంగా 40 లక్షల మంది ప్రవాస కేరళీయులకు ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు.. ఇది ఒకే క్లిక్‌తో స్థానిక సంస్థలకు చెందిన ...11లో

పారిశుధ్య కార్మికులతో కేటీఆర్ వేడుకలు



వారితో కలిసి భోజనం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నూతన సంవత్సర వేడుకలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పారిశుధ్య కార్మికులతో కలిసి చేసుకున్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో వారితో కలిసి కేటీఆర్ భోజనం చేశారు. కార్మికుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారితో సెల్ఫీలు దిగారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం శానిటరీ కార్మికులకు మూడుసార్లు వేతనాలు పెంచిందన్నారు. పట్టణాలకు, పల్లెలకు అత్యంత కీలకమైన పారిశుధ్య కార్మికులకు తాము ప్రాధాన్యత ఇచ్చామని, వారికి గౌరవం పెంచెలా జీతాలు పెంచామని అన్నారు. భవిష్యత్తులోనూ వారికి అండగా ఉంటామనీ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీనిచ్చారు. జీహెచ్ఎంసీ పరిధిలో సమస్యలను చెబితే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ప్రయత్నం చేస్తామన్నారు. ఈ విషయంలో తమ పార్టీ మేయర్ విజయలక్ష్మీతో సమన్వయం చేసుకోవాలన్నారు. జీతాల పెంపుతోపాటు, ఆరోగ్య, ఉద్యోగ భద్రత అంశాలను కేటీఆర్ దృష్టికి పారిశుధ్య కార్మికులు తీసుకొచ్చారు. ఇతర అవుట్ సోర్సింగ్ కార్మికుల మాదిరే తమకు కూడా ఇతర సదుపాయాలు కల్పించేలా ప్రభుత్వంపైన ఒత్తిడి ...11లో

న్యూ ఇయర్ ధమాకా

రాష్ట్రంలో ఏరులై పారిన మద్యం

- సలార్ సినిమా కలెక్షన్లను దాటిన లిక్కర్ సేల్స్
- మూడు రోజుల్లో రూ.620 కోట్ల అమ్మకాలు
- డిసెంబర్ మాసంలో రూ.4,274 కోట్లు
- గత ఏడాది కన్నా 26 శాతం పెరుగుదల



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్.

కొత్త సంవత్సరం సందర్భంగా రాష్ట్రంలో మద్యం ఏరులై పారింది. మందు బాబులు గత రికార్డులను బద్దలు కొట్టారు. మూడు రోజుల్లోనే ప్రభాస్ నటించిన సలార్ సినిమా కలెక్షన్లను తెలంగాణ లిక్కర్ సేల్స్ దాటేశాయి. అర్ధరాత్రి 12 గంటల వరకు లిక్కర్ షాపులకు, ఒంటి గంట వరకు బార్‌లకు అనుమతి ఉండడంతో అమ్మకాలు పెద్ద ఎత్తున జరిగాయి. మూడు రోజుల్లో రూ.620 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. డిసెంబర్ 29న రూ.180 కోట్లు, 30న రూ.127 కోట్లు, 31న రూ.313 కోట్ల మద్యం అమ్ముడైంది. మొత్తం 11.7 లక్షల కేసుల మద్యం అమ్ముడు కాగా అందులో 4.76 లక్షల కేసుల విస్కి, బ్రాండి, 6.31 లక్షల కేసుల బీర్లను విక్రయించినట్లు సమాచారం. న్యూ ఇయర్ వేడుకుల వేళ ప్రతి ఏటా మద్యం అమ్మకాలు పెరుగుతూనే ఉన్నాయి. ఓవరాల్‌గా డిసెంబర్ మాసంలో రూ.4,274 కోట్ల అమ్మకాలు సాగాయి. గత ఏడాది డిసెంబర్ మాసంతో పోల్చితే 26 శాతం పెరుగుదల నమోదైంది. ఇందులో హార్డ్ 33 శాతం, బీర్ల అమ్మకాలు 16 శాతం పెరిగిందని అబ్కారి శాఖ అధికారులు చెబుతున్నారు. మద్యంతో పాటు కూల్ డ్రింక్స్, చికెన్, మటన్, చేపలు పెద్ద ఎత్తున అమ్ముడయ్యాయి.

అయోధ్యలో మాంసం.. మందు నిషేధం

వేలాది మంది జీవనోపాధికి దెబ్బ

- పూట గడవక అవస్థలు
- యోగి సర్కారు తీరుపై ఆందోళన

చిరు వ్యాపారులకు తప్పని తిప్పలు




లక్నో : యూపీలోని అయోధ్య కేంద్రంగా కేంద్ర, రాష్ట్ర బీజేపీ ప్రభుత్వాలు ఆధ్యాత్మికత పేరుతో రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నాయి. అయోధ్యలో మాంసం, మందును ఇటీవల నిషేధించింది. దీంతో వీటి మీద ఆధారపడి బతుకుతున్న ...11లో

వణికిన జపాన్

వరుసగా 21 భూకంపాలు

- తీరంలో సునామీ ప్రకంపనలు
- ఇండ్లు ధ్వంసం.. మౌలిక సదుపాయాలు ఛిన్నాభిన్నం



టోక్యో : నూతన సంవత్సరం రోజే జపాన్‌లో పెను విపత్తు సంభవించింది. దేశంలోని పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. సముద్ర తీర ప్రాంతాల్లో సునామీ అలలు ఎగిసిపడ్డాయి. సునామీ రావడానికి ముందు ఇషికావా జిల్లాలోని నోటో ప్రాంతంలో రిక్టర్ స్కేలుపై 7.4 తీవ్రతతో భూమి కంపించింది. దేశంలోని పలు ప్రాంతాలలో గంటన్నర వ్యవధిలోనే 4.0 తీవ్రతతో 21 భూకంపాలు సంభవించాయని రాయి టర్స్ వార్తా సంస్థ తెలిపింది. సముద్రపు ...11లో

మత్తు దించారు..

న్యూ ఇయర్ వేడుకల వేళ..

- మందుబాబులపై కొరడా ఝళిపించిన పోలీసులు
- మూడు కమిషనరేట్ల పరిధిలో డ్రంకన్ డ్రైవ్‌లు... చిక్కిన 3,000 మందికిపైగా..



నవతెలంగాణ-సిటీబ్యూరో

సందర్భం ఏదైనా.. హంగామా ఒక్కటే.. 2023కి గుడ్‌బై చెబుతూ.. 2024 సంవత్సరానికి.. ప్రజలు గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పారు. అందులో భాగంగా హైదరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధుల్లో వేడుకలు అట్టహాసంగా కొనసాగాయి. ఇదిలావుండగా వేడుకల్లో కొందరు మద్యం సేవించి హంగామా సృష్టిస్తారని గత అనుభవాలను దృష్టిలో పెట్టుకున్న పోలీస్ అధికారులు ముందస్తు చర్యల్లో భాగంగా ...11లో

వీఆర్ఏల సమస్యలను పరిష్కరించండి

- సీఎంకు డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లచ్చిరెడ్డివినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో వీఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం పలు రెవెన్యూ సంఘాల నాయకులతో కలిసి సచివాలయంలో వీఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విన్నవించారు. ఉద్యోగాల క్రమబద్ధీకరణ సమయంలో వయసు పైబడిన, మతి చెందిన వారి స్థానాల్లో వారసులకు అవకాశం కల్పించడంతో పాటు వీఆర్ఏలు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలు పరిష్కరించాలని సీఎంను కోరారు. సానుకూలంగా స్పందించిన సీఎం తగు చర్యలు చేపట్టాల్సిందిగా ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎంకు వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కె.రామకష్ణ, ఎస్.రాములు, రమేష్, ఫూల్‌సింగ్ చౌహాన్, వీఆర్ఏ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



మణిపూర్ హింసాకాండపై ఎందుకు ప్రశ్నించలేదు

- క్రిస్టియన్ బిషప్‌ల తీరుపై కేరళ మంత్రి ఆక్షేపణ



అలప్పుజ : మణిపూర్ హింసాకాండపై మౌనం వహించిన క్రిస్టియన్ బిషప్‌లపై కేరళ మంత్రి ధ్వజమెత్తారు. ఆదివారం అలప్పుజలో సీపీఐ(ఎం) స్థానిక కమిటీ కార్యాలయాన్నికేరళ సాంస్కృతిక వ్యవహారాల మంత్రి సాజీ చెరియన్ ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రధాని కార్యక్రమానికి రావాలని బీజేపీ నేతలు ఆహ్వానించినపుడు వారు ఉబ్బి తబ్బిబ్బై పోయారని ఎద్దేవా చేశారు. వారం దించిన కేకులు, ద్రాక్ష వైన్‌లతో మణిపూర్‌లో తమ కమ్యూనిటీ లక్ష్యంగా జరిగిన హింసాకాండను మరిచిపోయారని మండిపడ్డారు. ఈ విషయంపై స్పందించాలని వారు ప్రధానిని ఎందుకు కోరలేదని ప్రశ్నించారు. ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో ప్రధాని మోడీ నిర్వహించిన క్రిస్మస్ కార్యక్రమానికి పలువురు బిషప్‌లు హాజరైన సంగతి తెలిసిందే.

మణిపూర్‌లో క్రిస్టియన్ కమ్యూనిటీపై బీజేపీ మద్దతుదారులు హింసాకాండ సాగించినప్పటికీ.. కేరళలో కొంతమంది బిషప్‌లు బీజేపీలో చేరుతున్నారని విమర్శించారు. పథనంతిట్ట జిల్లాలో ఓ బిషప్ సహా క్రైస్తవ కుటుంబాలు బీజేపీలో చేరడంపై పైవిధంగా స్పందించారు.

ఆర్టీసీ కార్మిక సంఘాల గెట్ టు గెదర్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

నూతన సంవత్సరం సందర్భంగా టీఎస్ఆర్టీసీలోని కార్మిక సంఘాలు గెట్ టు గెదర్ నిర్వహించాయి. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమం టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) అధ్యక్షులు వీరాంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఆ సంఘం ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు, ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ) ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న, కార్మిక పరిషత్ ప్రధాన కార్యదర్శి యాదగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత ప్రయాణం పథకం విజయవంతం అయ్యిందనీ, ఆర్టీసీలకు పూర్వ వైభవం వస్తున్నదని అభిప్రాయపడ్డారు. అయితే కార్మికుల సమస్యలు మాత్రం ఇంకా పరిష్కారం కాలేదనీ, ప్రభుత్వం వాటిపై దృష్టి పెట్టాలని కోరారు. నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రచార కార్యదర్శి పీ రవీందర్‌రెడ్డి, కోశాధికారి గంగాధర్, రాష్ట్ర కార్యదర్శులు ఏవీ రావు, కేబీ గౌడ్, ఎస్ కృష్ణ, చంద్రప్రకాష్. ఈయూ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్న గౌడ్, జోనల్ కార్యదర్శి రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ స్థలాలు లీజుకు ఇవ్వొద్దు-ఎస్‌డబ్ల్యూఎఫ్

ఆర్టీసీకి చెందిన ఖాళీ స్థలాలను ప్రయివేటు సంస్థలు, వ్యక్తులకు లీజుకు ఇవ్వొద్దని టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, వీఎస్ రావు డిమాండ్ చేశారు. ఆ స్థలాలను ఆర్టీసీ విస్తరణ కోసమే వినియోగించాలని కోరారు. ఈ స్థలాలన్నీ కీలక ప్రాంతాల్లో ఉన్నాయనీ, గత అనుభవాలను పరిగణనలోకి తీసుకొని, లీజు వంటి ప్రతిపాదనలు ఏవైనా ఉంటే ప్రభుత్వం తక్షణం వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో లీజుకు తీసుకున్న సంస్థలు, వ్యక్తులు ఆర్టీసీకి కోట్ల రూపాయలు బకాయి పడ్డారని గుర్తుచేశారు. మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీలో ప్రయాణీకుల సంఖ్య పెరిగిందనీ, దీనివల్ల బస్టాండ్లు, డిపోలు విస్తరించాల్సి ఉందన్నారు. ఆర్టీసీ స్థలాల వినియోగానికి ప్రభుత్వమే ఒక సంస్థను లేదా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి, దానిద్వారా నిధులు సమీకరించుకోవచ్చనీ, దీనివల్ల ఆర్టీసీ స్థలాలు ఆర్టీసీ ఆధీనంలోనే ఉంటాయనీ, ఆదాయం కూడా పెరుగుతుందని సూచించారు.

కొత్త సంవత్సరంలోనూ ఇజ్రాయిల్

గాజా : కొత్త సంవత్సరం తొలి రోజునా గాజాపై ఇజ్రాయిల్ సైన్యం దాడులు కొనసాగాయి. కేవలం గత 24 గంటల వ్యవధిలోనే ఇజ్రాయిల్ దాడులు కారణంగా 156 మంది మరణించారని సోమవారం సాయంత్రం గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. సెంట్రల్ గాజాలోని మఘజి రెఫ్యూజీ క్యాంప్‌లోని ఒక ఇంటిపై బాంబులు దాడితో 15 మంది మృతి చెందినట్లు తెలిపింది. దీంతో ఇప్పటి వరకూ ఇజ్రాయిల్ దాడుల కారణంగా మొత్తంగా 21,978 మంది మరణించినట్లు పేర్కొంది. మరోవైపు గాజా నుంచి 284 మంది పాలస్తీనీయుల్ని ఖాళీ చేయించినట్లు ఖతార్ తెలిపింది. అలాగే ఎర్ర సముద్రంలో 10 మంది హౌతీలను అమెరికా సైన్యం హతమార్చినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఇరాన్ ఆ ప్రాంతానికి ఒక యుద్ధనౌకను పంపింది.



జవహర్‌లాల్ నెహ్రూ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సభ్యులు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని సచివాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల ఇండ్లస్థలాల సమస్యను త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. దానికి సీఎం సానుకూలంగా స్పందించారు.

బైరి నరేష్ ప్రసంగాన్ని అడ్డుకున్న అయ్యప్ప స్వాములు

- నరేష్ వాహనం ఢీకొని భక్తుడికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



నాస్తికుడు బైరి నరేష్ ప్రసంగాన్ని అయ్యప్ప స్వాములు అడ్డుకున్నారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం బీఆర్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం(ఎంఎన్ఎస్) ఆధ్వర్యంలో ప్రజా చైతన్య సదస్సును నిర్వహించారు. గతంలో అయ్యప్పస్వామి జన్మ రహస్యంపై వక్రీకరించిన బైరి నరేష్ ఈ సదస్సుకు హాజరయ్యారు. అయితే ఈ సదస్సులో పలు సూచనలు, ప్రసంగాలు చేస్తుండగా ఈ విషయాన్ని తెలుసుకున్న అయ్యప్పస్వాములు బైరి నరేష్ దగ్గరకు చేరుకొని అన్యమత ప్రచారాన్ని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఇరువురి మధ్య వాగ్వివాదం జరిగింది. నరేష్ సైతం అయ్యప్పస్వాములపై విరుచుకుపడ్డారు. ఇక్కడి నుంచి వెంటనే వెళ్లిపోవాలని స్వాములు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తనపై దాడి జరుగుతుందన్న ఆవేశంలో వెంటనే తన బోలేరో వాహనంలోకి చేరుకొని వెళ్లిపోతుండగా.. పోగు నర్సింగరావు స్వామి కాలుపై నుంచి వాహనం వెళ్లగా స్వామికి కుడికాలు ఎముకలు విరిగిపోయాయి. దాంతో సందర్శకులు నరేష్ వాహనాన్ని వెంబడించారు. కాగా, అతివేగంగా వాహనం నడుపుతూ మంగపేట వైపు వెళ్తుండగా.. ప్రమాదవశాత్తు జీడివాగు వద్ద వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో ఎయిర్‌బెలూన్స్ ఓపెన్ అయి ప్రమాదం నుంచి బైరి నరేష్‌తోపాటు మరో ముగ్గురు బయట పడ్డారు. విషయం తెలుసుకున్న ఏటూరునాగారం ఎస్ఐ గుర్రం కృష్ణప్రసాద్, మంగపేట ఎస్ఐ బైరి నరేష్ కోసం గాలించినా దొరకలేదు. ప్రమాదం జరిగిన వాహనాన్ని స్టేషన్‌కు తరలించారు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తి న్యాయం చేయాలని, బైరి నరేష్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ వై జంక్షన్ వద్ద అయ్యప్ప, శివ స్వాములు రాస్తారోకో చేశారు. పోలీసులు వారిని అదుపు చేయడంతో ఆందోళన విరమించారు. కాగా, కార్యక్రమ నిర్వాహకుడు కొండగొర్ల రాజేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకెళ్లారు. అనంతరం ప్రమాదంపై అయ్యప్పస్వాములు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

636 మంది పోలీసులకు సేవా పతకాలు

- ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలను అందించినందుకు గానూ 636 మంది రాష్ట్ర పోలీసులకు నూతన సంవత్సరం 2024 పురస్కరించుకొని వివిధ సేవా పతకాలను ప్రభుత్వం సోమవారం రాత్రి ప్రకటించింది. ఇందులో తెలంగాణ రాష్ట్ర శౌర్య పతకాలు, మహోన్నత సేవా పతకాలు, ఉత్తమ సేవా పతకాలు, కఠిన సేవా పతకాలు ఉన్నాయి. పతకాలు పొందినవారిలో పోలీసు, ఫైర్ సర్వీసు, ఎస్పీఎఫ్, విజిలెన్స్, ఏసీబీ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది ఉన్నారు.

తెలంగాణ రాష్ట్ర శౌర్య పతకాలు పొందినవారిలో గ్రేహౌండ్స్‌కు పీసీ చెందిన కె.ఉపేందర్ (పీసీ), ఫైర్ సర్వీసులకు చెందిన డిప్యూటీ డైరెక్టర్ బి. సుధాకర్ రావ్, మహేశ్వరం స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పండ్ల రమేశ్, జడ్చర్ల ఫైర్ స్టేషన్ ఫైర్‌మెన్ సి.నవీన్ కుమార్, అసెంబ్లీ ఫైర్ స్టేషన్‌కు లీడింగ్ ఫైర్‌మెన్ పి. నాగయ్య, మరో ఇద్దరు ఫైర్‌మెన్లు ఆర్. ఆదర్శ్, ఎండి ఐజాజ్‌లు ఉన్నారు.

మహోన్నత సేవా పతకాలు పొందిన వారిలో ఆదిలాబాద్ డీసీఆర్బీ హెడ్‌కానిస్టేబుల్ ఎస్. ప్రేమ్‌సింగ్, దస్తూరాబాద్ ఎస్సై బి.ప్రభాకర్ రెడ్డి, రాచకొండ ఎస్బీ ఎస్సై మంద నవీన్, ఉప్పల్ ట్రాఫిక్ ఎస్సై వి. మోహన్‌రావు, సీసీఎస్ సిట్ ఏఎస్ఐ నాగరాజు, సైబరాబాద్ సీటీసీ ఏఎస్ఐ జి. మల్లేశమ్, మహబూబ్‌నగర్ ఏఆర్‌హెచ్‌సీ ఆర్.సుధాకర్ రాజు, కరీంనగర్ పీటీసీ ఎస్సై ఎండీ అమ్జద్ అలీ, డిచ్‌పల్లి టీఎస్ఎస్పీ ఏడో బెటాలియన్ అదనపు కమాండెంట్ పి.సత్యనారాయణ, ఎస్పీఎఫ్‌కు చెందిన డీఐజీ ఆర్. మాధవరావులు ఉన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

- తెలిపిన మంత్రి సురేఖ, దోబ్రియాల్




నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర సచివాలయంలో సోమవారం సీఎం రేవంత్‌రెడ్డికి రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, పీసీసీఎఫ్ ఆర్‌ఎం. దోబ్రియాల్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి కార్యాలయంలో కొండా సురేఖ అటవీ, పర్యావరణ శాఖకు సంబంధించిన 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, అటవీశాఖ ప్రధాన కార్యదర్శి వాణిప్రసాద్, పీసీసీఎఫ్ దోబ్రియాల్, ఆ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరం వేళ..

- జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం
- స్కూటీపై వెళ్తూ డివైడర్‌ను ఢీ కొట్టిన విద్యార్థులు
- ఇద్దరు విద్యార్థుల మృతి, మరో విద్యార్థికి తీవ్ర గాయాలు, ఆస్పత్రికి తరలింపు
- సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ విద్యార్థులుగా గుర్తింపు



నవతెలంగాణ - పటాన్ చెరు

నూతన సంవత్సరం వేడుకలు జరుపుకునేందుకు హాస్టల్ నుంచి బయటికి వచ్చి తిరిగి వెళుతున్న సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు మృతిచెందారు. మరొకరికి తీవ్రగాయాలు కాగా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ జిల్లా పాలకుర్తి మండలం రాఘవపురం గ్రామానికి చెందిన ఆర్.భరత్ చందర్(19), బచ్చన్నపేటకు చెందిన పి.నితిన్(19), ఖమ్మంకు చెందిన ఏ. వంశీ (19) సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూలో బీటెక్ (ఈసీ) సెకండ్ ఇయర్ చదువుతున్నారు. అక్కడే హాస్టల్లో ఉంటున్నారు. నూతన సంవత్సరం వేళ ఆదివారం సాయంత్రం ముగ్గురు విద్యార్థులు ఔట్‌పాస్ తీసుకొని జిల్లా కేంద్రమైన సంగారెడ్డికి వచ్చారు. అక్కడ మరో ఆరుగురు విద్యార్థులు కలవగా అందరూ కలిసి మూడు ద్విచక్ర వాహనాల్లో హైదరాబాద్‌లోని దుర్గం చెరువు చూసేందుకు వెళ్లారు. అర్ధరాత్రి మూడు గంటల సమయంలో అక్కడికి చేరుకోగా.. దుర్గం చెరువు పైకి అనుమతి లేకపోవడంతో తిరుగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో పటాన్‌చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై కొంతసేపు కాలక్షేపం చేశారు. అనంతరం సంగారెడ్డికి వెళుతున్న సమయంలో తెల్లవారుజామున పొగమంచు కారణంగా ఎదురుగా వస్తున్నవి ఏమీ కనిపించక.. వాహనం అదుపుతప్పి పటాన్‌చెరు శివారులోని వాల్యూమ్ మార్ట్ ఎదురుగా జాతీయ రహదారిపై డివైడర్‌ను ఢీకొట్టింది. దాంతో స్కూటీ పైనుంచి ఎగిరి పడ్డారు. ఈ ప్రమాదంలో బైక్‌పై మధ్యలో కూర్చున్న నితిన్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. బైక్ నడుపుతున్న భరత్ చందర్‌తో పాటు వంశీకి తీవ్ర గాయాలు కావడంతో పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. పరిస్థితి విషమించి భరత్ చందర్ మృతి చెందారు. వంశీని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు. విషయం తెలిసి ఆస్పత్రికి చేరుకున్న విద్యార్థుల కుటుంబీకులు బోరున విలపించారు. చేతి అందొచ్చిన కొడుకులు అర్థాంతరంగా మృతి చెందడంతో మాకు దిక్కు ఎవరంటూ వారు విలపించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. మృతుడు నితిన్ అన్నయ్య మోహన్‌బాబు ఫిర్యాదు మేరకు ఎస్ఐ వెంకట్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పూరీ ఆలయంలో డ్రెస్ కోడ్ తప్పనిసరి



పూరీ : ఒడిశాలో ప్రముఖమైన పూరీ జగన్నాథుని ఆలయంలో సోమవారం నుంచి డ్రెస్ కోడ్‌ను తప్పనిసరి చేశారు. ఈ విషయాన్ని శ్రీ జగన్నాథ ఆలయ అడ్మినిస్ట్రేషన్ (ఎస్‌జెటిఏ) ప్రకటనలో తెలిపింది. జనవరి 1 నుంచి సంప్రదాయ దుస్తులను ధరించినవారినే ఆలయంలోకి అనుమతిస్తామని తెలిపింది. మగవారు ధోతి, తువ్వాలు, మహిళలు చీరలు లేదా సల్వార్ కమీజ్‌లు ధరించాలని విజ్ఞప్తి చేసింది. హాఫ్ ప్యాంట్లు, షార్ట్‌లు, చిరిగిన జీన్స్, స్కర్టులు, స్లీవ్‌లెస్ దుస్తులు ధరించిన వారికి అనుమతి ఉండదని తెలిపింది. అలాగే ఆలయంలో ఇప్పటికే గుట్కా, పాన్‌లపై నిషేధం ఉన్న విషయాన్ని మరోసారి గుర్తు చేసింది.

నయాసాల్ జోష్

రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా కొత్త సంవత్సరం వేడుకలు

- గవర్నర్‌కు ముఖ్యమంత్రి, మంత్రులు, స్పీకర్ శుభాకాంక్షలు
- సీఎంను కలిసిన మంత్రులు, అధికారులు, ఇతర ప్రముఖులు
- తెలంగాణ భవన్‌లో ఘనంగా వేడుకలు
- కేటీఆర్‌ను కలిసి బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కొత్త సంవత్సర వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. 2023కు ప్రజలు వీడ్కోలు పలుకుతూ.. 2024కు స్వాగతం పలికారు. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు వేడుకల్లో పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై సౌందర్య రాజన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సీఎంతో పాటు శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు సీతక్క, కొండ సురేఖ గవర్నర్‌ను కలిశారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఇతర ప్రముఖులు గవర్నర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాజ్‌భవన్‌లో జరిగిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి భారీగా జనం తరలి వచ్చారు. గవర్నర్ అందరిని కలిసి వారితో ఫోటోలు దిగారు. ఎంసీహెచ్ఆర్‌డీలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాదేను సీఎంతో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిని పురస్కరించుకుని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పలుపురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఐఏఎస్, ఏపీఎస్ అధికారులు కలిసారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అటవీశాఖ మంత్రి కొండ సురేఖ, పంచాయతి రాజ్ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సీఎంను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. యాదాద్రి ఆలయ అర్చకుల బృందం ముఖ్యమంత్రిని కలిసి ఆశీర్వదించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సీనియర్ ఐఏఎస్ అధికారులు శైలజా రామయ్యర్, క్రిస్టినా జెడ్ చాంగ్, హెూం శాఖ ముఖ్య కార్యదర్శి జితెందర్ తదితరలు సీఎస్ కలిశారు.. తెలంగాణ భవన్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుకు మాజీమంత్రి, తలసాని శ్రీనివాస్ యాదవ్, హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పారిశుద్య కార్మికులతో కలిసి కేటీఆర్ సహ పంక్తి భోజనం చేశారు. గాంధీభవన్‌లో జరిగిన వేడుకల్లో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు.

కార్మికుల హక్కుల కోసం ఐక్యపోరాటాలు

- లేబర్ కోడ్‌లతో ఆధునిక బానిసత్వం
- మతపర భావోద్వేగాలతో ప్రజాసమస్యల విస్మరణ : ఏఐటీయూసీ ఆత్మీయ సమ్మేళనంలో కార్మిక సంఘాల నేతలు
- ఏఐటీయూసీ డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కార్మికుల హక్కుల కోసం ఐక్యపోరాటాలను మరింత ముందుకు తీసుకెళ్తామని కార్మిక సంఘాల నేతలు ప్రతినబూనారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లతో కార్మికులు ఆధునిక బానిసత్వంలోకి నెట్టబడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు, కర్షకులు, ప్రజలంతా ఐక్యమై బీజేపీ హటావో..దేశ్‌కి బచావో నినాదంతో మోడీ సర్కార్‌ను గద్దెదింపాలని పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో గల సత్యనారాయణరెడ్డి భవన్‌లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మిక సంఘాల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎమ్‌డీ యూసుఫ్, బాలరాజ్, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం, టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎంకే బోస్, హెచ్‌ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెబ్బ రామారావు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.నాగేశ్వరరావు, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వీ.రమ, రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు ఎస్ఎల్.పద్మ, ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ్మా, సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు, టీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.బాబు, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి ప్రేమ్ పావని, బి చంద్రయ్య, రాష్ట్ర కార్యదర్శులు ఓరుగంటి యాదయ్య, కే కరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఢిల్లీ రైతాంగ పోరాట స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. దేశంలోని నిరుద్యోగం, ఆకలికేకలు, పేదల సమస్యలు ఎజెండాగా మారకుండా మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొడుతూ మోడీ సర్కారు ముందుకెళ్తున్నదని విమర్శించారు. ఇలాంటి సమయంలో కార్మికవర్గాన్ని చైతన్యపర్చాల్సిన బాధ్యత కార్మిక సంఘాలపై ఉందని నొక్కి చెప్పారు. నియంతృత్వం తీవ్రమైతే ప్రజలే తిరగబడి పాలకులను బండకేసి కొడుతారనీ, బీఆర్ఎస్ ఓటమే దానికి ప్రత్యక్ష ఉదహరణ అని అన్నారు. సమ్మెలు, నిరసనలపై ఉక్కుపాదం మోపి, అణిచివేతలకు పాల్పడినందుకు కార్మికులు, ప్రజలు ఆ పార్టీని చిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెప్పారని అన్నారు.

మైనార్టీ గురుకులంలో విద్యార్థి ఆత్మహత్య

- గురుకులాల్లో చదువులు అస్తవ్యస్తం
- పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తాం : డీఎస్పీ మహేష్ గౌడ్
- విద్యార్థి చావుకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి : ఎస్ఎఫ్ఐ ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మైనారిటీ కళాశాల గురుకులంలో రామ్ రెడ్డి అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మైనారిటీ కళాశాల గురుకులంలో సోమవారం జరిగింది. డీఎస్పీ మహేష్ గౌడ్, సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. మద్దూర్ మండలం భూనేడు గ్రామానికి చెందిన రామ్ రెడ్డి (17) మైనార్టీ గురుకుల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. కాగా, ఆదివారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో హాస్టల్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన తోటి విద్యార్థులు సిబ్బందికి సమాచారం అందివ్వగా.. సిబ్బంది వెంటనే ఆస్పత్రికి తరలించినా ప్రయోజనం లేకుండా పోయింది. విషయం తెలుసుకొని సంఘటనా స్థలానికి చేరుకున్న డీఎస్పీ మహేష్ గౌడ్, సీఐ, పోలీసు సిబ్బంది హాస్టల్‌ను పరిశీలించి కేసు నమోదు చేసుకుని పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారు. కాగా, ఆదే గ్రామానికి చెందిన విద్యార్థి తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆందోళన నిర్వహించారు.

విద్యార్థి ఆత్మహత్యకు ప్రిన్సిపలే కారణం : ఎస్ఎఫ్ఐ నాయకులు

విద్యార్థి ఆత్మహత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ నాయకులు కాలేజీ హాస్టల్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ క్రమంలో హాస్టల్‌లో విద్యార్థులను సందర్శించిన నాయకులు వారితో ముచ్చటించారు. విద్యార్థులు అనేక సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. రాత్రి సమయంలో హౌస్ ఇన్‌చార్జి హాస్టల్‌లో ఉన్న విద్యార్థుల పూర్తి వివరాలు నమోదు చేసుకోరని తెలిపారు. విద్యార్థులు పైన అంతస్తులో పడుకుంటే ఇన్‌చార్జి గ్రౌండ్ ఫ్లోర్‌లో నిద్రపోతారన్నారు. ప్రిన్సిపల్ పని విధానం సరిగ్గా లేదని, భోజనం కూడా సరిగ్గా పెట్టడం లేదని విద్యార్థులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని న్యూ టౌన్ సమీపంలోని మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాలకు వెళ్లిన లో ఇంటర్ 2వ సంవత్సరం చదువుతున్న విద్యార్థి రామ్ రెడ్డి మృతిపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. హౌస్ ఇన్‌చార్జి, ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరత్, నాయకులు నందు, ఈశ్వర్, రాము, భాను తదితరులు పాల్గొన్నారు.

జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండండి : కేజ్రీవాల్



న్యూఢిల్లీ : ప్రజా శ్రేయస్సు కోసం తాము ఎంచుకున్న మార్గంలో జైలుకు వెళ్లేందుకు పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ కార్యకర్తలతో జరిగిన వర్చువల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పదేళ్లలో 1,350 రాజకీయ పార్టీల్లో ఆప్ పార్టీ మూడో స్థానానికి ఎదిగింది. మన పార్టీ నేతలు విజయం సాధించకపోయి వుంటే, మంచి చేయకపోయివుంటే జైలుకు వెళ్లేవారు కాదని, ఈ రోజు అందరూ తమ కుటుంబాలతో సంతోషంగా ఉండేవారని అన్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో జనవరి 3న విచారణకు హాజరుకావాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి)కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ సమన్లపై స్పందిస్తూ.. కేజ్రీవాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. " మనం దాడిని ఎదుర్కొంటున్నామని భావిస్తున్నాను. అయితే మనం బాధపడాల్సిన అవసరం లేదు. ఈ రోజు జైలులో ఉన్న మన ఐదుగురు నేతలు మనకు హీరోలు. వారిని చూస్తే గర్వంగా ఉంది. పిల్లలకు ఉన్నతమైన విద్య, పేదలకు ఉచిత వైద్యం గురించి మాట్లాడినందుకు మనం జైలుకు వెళ్లాల్సిందే. అందుకు మనమంతా సిద్ధంగా ఉండాలి" అని అన్నారు.

'భీమా కోరేగావ్' అమరులకు ఘన నివాళి

పూణే : భీమా కోరేగావ్ యుద్ధం 206వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం ఆ యుద్ధ వీరులకు ఘనంగా నివాళి అర్పించారు. పూణే సమీపంలోని జయ స్తంభ్ వద్ద మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్, ఇతర ప్రముఖులు, లక్షలాది మంది ప్రజలు నివాళి అర్పించారు. నివాళి అర్పించిన వారిలో అంబేద్కర్ మనవడు, వంచిత్ బహుజన్ అఘాడి నాయకులు ప్రకాశ్ అంబేద్కర్, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) ఎంపి అమోల్ కోల్హే కూడా ఉన్నారు. పుణే-అహ్మద్‌నగర్ రోడ్డులోని పెర్నే గ్రామం సమీపంలో ఉన్న జయ స్తంభ్ వద్ద పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. 1818 జనవరి 1న బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ, మరాఠా పీష్వా పాలకులకు మధ్య ఈ భీమా కోరేగావ్ యుద్ధం జరిగింది. ప్రతీ ఏటా జనవరి 1న వార్షికోత్సవం జరుపుతున్నారు. ఈ ఏడాది సుమారు 10 లక్షల మందికి పైగా సందర్శకులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. భీమా కోరేగావ్ యుద్ధం వార్షికోత్సవం సందర్భంగా నివాళి అర్పించేందుకు వచ్చే ప్రజల కోసం పోలీసులు, స్థానిక పరిపాలన శాఖ అన్ని ఏర్పాట్లు చేశాయని, అధికారులకు ప్రజలు సహకరించాలని ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విజ్ఞప్తి చేశారు.

జాతీయ పోటీల్లో ప్రతిభ చాటిన గీతం విద్యార్థి



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో కంప్యూటర్ సైన్స్ అండ్ బిజినెస్ సిస్టమ్స్ (సీఎస్బీఎస్) ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఆదిత్య జాతీయ పోటీల్లో ప్రతిభ చాటి పతకాన్ని గెలుచుకున్నాడు. నవీ ముంబై ఉరాన్‌లో ఇటీవల జరిగిన 44వ ఓపెన్ నేషనల్ డెడ్ లిఫ్ట్ ఛాంపియన్ షిప్‌లో కాంస్య పతకాన్ని సాధించారు. ఆదిత్య అద్భుత ప్రదర్శన, అంకితభావం, కృషికి, నిబద్ధతకు ఈ పతకం నిదర్శనం. జాతీయ పోటీల్లో అద్భుత విజయాన్ని అందుకున్న ఆదిత్యను గీతం ఉన్నతాధికారులు, క్రీడా శిక్షకులు, పలువురు అధ్యాపకులు, తోటి విద్యార్థులు అభినందించారు. ఇలాంటి మరిన్ని విజయాలను ఇతర ప్రతిభావంతులైన విద్యార్థుల నుంచి కూడా చూడాలని వారు అభిలషించారు.

విద్యారంగంపై ప్రత్యేక దృష్టి

- టీఆర్టీఎఫ్ డైరీ ఆవిష్కరణలో సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రజాపాలనలో భాగంగా విద్యారంగంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తామని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి అన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్టీఎఫ్) డైరీని ఆ సంఘం అధ్యక్షులు కటకం రమేష్, ప్రధాన కార్యదర్శి కావలి అశోక్‌కుమార్‌తో కలిసి సీఎం ఆవిష్కరించారు. విద్యారంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిల్పడానికి అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి తాము సహకరిస్తామని కటకం రమేష్, అశోక్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్టీఎఫ్ ప్రతినిధులు లక్కిరెడ్డి సంజీవరెడ్డి, డి విష్ణుమూర్తి, ప్రభాకర్‌రావు, ప్రనీద్, కృష్ణారెడ్డి, రాజు, కిషన్, సలీం, కృష్ణప్రసాద్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ సాధన సంవత్సరం-2024

- సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004 నుంచి 19 ఏండ్లుగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్)తో తెలంగాణలో రెండు లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని టీఎస్‌సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్‌గౌడ్ తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాత పెన్షన్ ఇస్తూ ఉద్యోగుల జీవిత చరిత్రలో వెలుగులు నింపాలని సోమవారం ఒక ప్రకటనలో ఆకాంక్షించారు. అందుకే 2024 పాత పెన్షన్ సాధన సంవత్సరంగా అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసిన దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ తొలి ప్రభుత్వం అవుతుందని తెలిపారు. ఎన్నికలో కాంగ్రెస్ హామీ ఇచ్చినట్టుగా సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని కోరారు.


రూ.30 లక్షలు విలువ చేసే.. 120 కేజీల గంజాయిని పట్టివేత



నవతెలంగాణ-కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 120 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.30 లక్షల ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. డిసెంబర్ 28వ తేదీ ఉదయం 10 గంటల సమయంలో కేఏ-38, ఏ-3677 నంబర్ గల ట్రక్‌లో నిషేధిత గంజాయిని తరలిస్తున్నట్టుగా విశ్వసనీయ సమాచారం మేరకు టేకులపల్లి పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్ఐ రమణారెడ్డి తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు చేస్తున్నట్టు తెలుసుకున్న నిందితుడు నిషేధిత గంజాయి ఉన్న తన వాహనాన్ని స్థానిక పెట్రోల్ బంకు వెనుక వైపు వదిలేసి పారిపోయాడు. అప్పటి నుంచి ఆ వాహనం అక్కడే ఉండటంతో అనుమానాస్పద వాహనం ఉన్నట్టు స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఎస్ఐ రమణారెడ్డి వాహనాన్ని సోదా చేశారు. అందులో ఉన్న 3 ఇనుప బీరువాలను గ్యాస్ కట్టర్ ద్వారా తెరిచి చూడగా, ఒక బీరువా ఖాళీగా ఉండగా, రెండు బీరువాల్లో గంజాయి ప్యాకెట్లను గుర్తించారు. నిషేధిత గంజాయిని దాచిపెట్టిన రెండు బీరువాలు కూడా పైకి చూడటానికి ఖాళీగా, కొత్త బీరువాల్లా కనిపించాయి. బీరువాలో ముందు భాగాన్ని ఖాళీగా ఉంచి బీరువా వెనుక గంజాయిని అమర్చడానికి వీలుగా తయారు చేశారు. సుమారు 120 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. ఈ ఘటనపై విచారించగా.. కర్నాటకలోని బీదర్‌కు చెందిన మహమ్మద్ షకీల్ పాషా పేరు మీద వాహనం రిజిస్టర్ అయి ఉన్నట్టు తేలిందని పోలీసులు తెలిపారు. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు. విలేకర్ల సమావేశంలో ఇల్లందు డీఎస్పీ రమణమూర్తి, టేకులపల్లి సీఐ ఇంద్రాసేనా రెడ్డి, టేకులపల్లి ఎస్ఐ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షర్మిల చేరికతో ఏపీ కాంగ్రెస్ బలోపేతం : వీహెచ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీలోకి వై.ఎస్.షర్మిల చేరికతో అక్కడ పార్టీ బలోపేతం అవుతుందని టీపీసీసీ సీనియర్ నాయకులు వి.హనుమంతరావు అభిప్రాయపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తమపై ఉన్న నమ్మకంతో ప్రజలు గెలిపించారనీ, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెల్పిపరు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన ఒక్క హామీనైనా నెరవేర్చిందా అని ప్రశ్నించారు.

ఏమున్నది గర్వకారణం?

సంపాదకీయం

రెజ్లర్ల ఆందోళనతో ప్రారంభమైన 2023 మాయని గాయంలా ఇప్పటికి వెక్కిరిస్తూనే ఉంది. రావణకాష్టంలా రగులుతున్న మణిపూర్ , అన్నదాతల ఆత్మహత్యలు, గవర్నర్ల వివాదాలు, రాజ్యాంగంలో పీఠిక తొలగింపు... చివరకు పార్లమెంటులో ఆగంతకుల అలజడి. ఇది 2023. ఇవి తప్ప దేశంలో చెప్పుకోవడానికి ఏమున్నది గర్వకారణం. డిసెంబర్ 31న గతేడాదికి వీడ్కోలు పలుకుతూ మన ప్రధాని మన్‌కీ బాత్‌లో '2023లో దేశం ఎన్నో ఘనతలు సాధించింది. దేశ ప్రజల్లో వికసిత్ భారత్ స్ఫూర్తి రగిలింది. దాన్ని కొత్త సంవత్సరంలోనూ కొనసాగించాలి' అని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. భావోద్వేగ భాషకు, ఆవేశం ఉట్టిపడే హావభావాలకు పెట్టింది పేరు మన ప్రధాన మంత్రి... ఆయన వక్తృత్వ పటిమ నిజంగానే గొప్పది. గొంతు చించుకుని మాట్లాడే మోడీ "మన్ కీ బాత్" ప్రసంగాలలో మాత్రం చాలా మంద్రంగా మాట్లాడతారు. ఆ ప్రసంగాలలో సారం కన్నా ప్రసంగించే తీరుకే అధిక ప్రాధాన్యం.

మన ప్రధానమంత్రి మోడీ గారిదంతా 'వన్ వే ట్రాఫికే' తప్ప ఎన్నడూ ప్రజా సమస్యలు తెలుసుకున్న పాపాన పోలేదు. ప్రజల ప్రస్తావనలేని, వారికి జవాబులు దొరకని కార్యక్రమం ఏదైనా ఎంత గొప్పదైనా ప్రజల మన్నన పొందజాలదు. ఇలా చెప్పుకుంటూపోతే వీరి నేతృత్వంలో దేశంలో మతోన్మాదుల దురాగతాలకు అంతే లేదు. హిందూత్వ ఎజెండాతో రక్తపుటేరులు పారిస్తున్న మోడీ, నిత్యం కార్పొరేట్ల సేవలో తరించడమే తప్ప సామాన్యులకు చేసిందేమిటి?

దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న మహిళా రిజర్వేషన్ బిల్లు (నారీశక్తి వందన్) 2023లోనే ఆమోదం పొందిందన్న సంగతిని మాత్రమే గుర్తుచేసిన మోడీ సార్. దాని అమలు గురించి మాటైనా మాట్లాడింది లేదు. బిల్లు ఆమోదం పొందినా అమలుకు నోచుకోనంత వరకు దాని వలన ప్రయోజనం ఏం ఉంటుంది. అయినా, 'నారీశక్తి వందన్' గురించి చెప్పినప్పుడు బిల్కిస్ బానో గురించో, ఉన్నావ్ మైనర్ బాలిక గురించో, ఢిల్లీ వీధుల్లో పోరాడుతున్న రెజర్లల గురించో, మణిపూర్‌లో స్త్రీలను వివస్త్రలను చేసిన వారిపై తీసుకున్న చర్యల గురించో మాట్లాడింది లేదు. తెలివిగా వాటిని ఆయన విస్మరించారు. అయినా, ఆయనదంతా 'వన్ వే ట్రాఫిక్' విన్యాసం కదా!



'ఆత్మనిర్భరత స్ఫూర్తి సర్వత్రా విరాజిల్లుతోంది. ఆహారోత్పత్తిలో స్వయంసమృద్ధి సాధించాం' అంటున్నారు ప్రధాని. కానీ, అన్నమో రామచంద్ర అంటూ అర్థాకలితో గుక్కెడు నీళ్ల తాగి బలవంతాన నిద్రలోకి జారుకునే వారు ఇంకా కోట్లల్లోనే ఉన్నారు. మరి 'ఫిట్ ఇండియా' ఎలా సాధ్యం?. 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' గురించి ప్రస్తావించిన దేశాధినేత ఈ 75 ఏండ్ల కాలంలో జనానికి అందే ఆహార ధాన్యాలలో పెరుగుదల నేలబారుగానే ఉందన్న విషయాన్ని మాత్రం మరిచారు. ఎక్కడో జరిగిన ఏదో చిన్న సంఘటపై మన్ కీ బాత్‌లో లెక్చర్లిచ్చే మోడీ సార్.. పార్లమెంటు దాడి విషయంలో మూగనోము ఎందుకు పట్టారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సున్నితమైన విషయాలెన్నో మన్ కీ బాత్‌లో ప్రస్తావించి ఆయన భావోద్వేగం చెంది, ప్రజలకు పంచే ప్రధాని, 'చార్‌ధామ్ టన్నెల్‌లో' చిక్కుకున్న 40 మంది కార్మికుల గురించి, మత ఘర్షణలు, యూపీలో విచక్షణారహిత ఎన్‌కౌంటర్లు, ఫెడరలిజం, సెక్యులరిజం, ప్రజాస్వామ్యం చివరకు రాజ్యాంగంపై కూడా దాడులు జరుగుతున్నా ఆయన 'మాన్‌కీ బాత్'లో వీటికి చోటు ఉండదు.

అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవం కోసం దేశమంతా ఉత్సుకతతో ఎదురు చూస్తోందని' సెలవిచ్చారు. నిజానికి 108 ఎపిసోడ్లుగా పేదరిక నిర్మూలనో, ఉద్యోగాల ప్రకటనో చెబుతారని ఆశగా దేశం నిరీక్షిస్తోంది. అవేమి పట్టించుకోని ప్రధాని 'గత కొన్ని రోజుల్లో అనేక మంది శ్రీరాముడు, అయోధ్యపై కొత్త గీతాలు, పద్యాలు, భజనలు సృష్టించారని' తెలిపారు. వాటన్నింటినీ 'శ్రీరామ్ భజన్' హ్యాష్‌ట్యాగ్‌తో సామాజిక మాధ్యమాల్లో పంచుకోవాలని కూడా పిలుపునిచ్చారు. వాస్తవానికి ఈ దేశ యువత చేయాల్సింది అది కాదు. 'ఉద్యోగమో రామచంద్రా' అన్న హ్యాష్ ట్యాగ్‌ను ప్రధానికి పంపాలి.

మొన్నటికి మొన్న ఒక ప్రముఖ న్యూస్ ఛానల్‌తో మాట్లాడుతూ ... 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడానికి జ్ఞాన్ (జీవైఏఎన్,.. జీ- పేదలు, వై- యువత, ఏ- అన్నదాతలు, ఎన్-మహిళా శక్తి) అనే విజన్ ఉందని తెలిపారు. ఏ ప్రభుత్వానికైన విజన్ ఉండటం అవసరమే. దానిని కాదని ఏవరూ అనలేరు. కానీ, అదే సందర్భంలో గతంలో ఇదే ప్రభుత్వం ఇచ్చిన హామీల సంగతి కూడా చెప్పాలి. అది ఆయన బాధ్యత.

ప్రజాస్వామ్య దేశంలో పాలకుల మనసులో మాటలు ప్రజలు వినడమే కాదు. ప్రజల మనసులో మాటలు కూడా పాలకులు వినగలగాలి. కానీ, మన ప్రధానమంత్రి మోడీ గారిదంతా 'వన్ వే ట్రాఫికే' తప్ప ఎన్నడూ ప్రజా సమస్యలు తెలుసుకున్న పాపాన పోలేదు. ప్రజల ప్రస్తావనలేని, వారికి జవాబులు దొరకని కార్యక్రమం ఏదైనా ఎంత గొప్పదైనా ప్రజల మన్నన పొందజాలదు. ఇలా చెప్పుకుంటూపోతే వీరి నేతృత్వంలో దేశంలో మతోన్మాదుల దురాగతాలకు అంతే లేదు. హిందూత్వ ఎజెండాతో రక్తపుటేరులు పారిస్తున్న మోడీ, నిత్యం కార్పొరేట్ల సేవలో తరించడమే తప్ప సామాన్యులకు చేసిందేమిటి? 'మాన్‌కీ బాత్'లో విన సొంపైన ప్రసంగాలు, నీతి బోధనలు తప్ప. ఇదంతా 'పులి-బాటసారి' కథ బాపతే. అందుకే ప్రజలారా..! తస్మాత్ జాగ్రత్త..!

నైతిక నిర్దేశాన్ని కోల్పోయిన భారత్

డిసెంబర్ 13న కేరళలోని తిరువనంతపురంలో నిర్వహించబడిన పి.గోవింద పిళ్లై అవార్డు కార్యక్రమంలో అవార్డు గ్రహీత అరుంధతీ రాయ్ సంగ్రహ ప్రసంగ పాఠం.


అరుంధతీ రాయ్

నేనీరోజు అత్యవసరమైన విషయం గురించి మాట్లాడాలని అనుకుంటున్నాను. మన దేశం తన నైతికనిర్దేశాన్ని కోల్పోయింది. అత్యంత హేయమైన నేరాలు, జాతి సంహారం, జాతి ప్రక్షాళనకు పిలుపునిచ్చే భయంకరమైన ప్రకటనలను రాజకీయ ప్రతిఫలాలతో స్వాగతిస్తున్నారు. సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమై ఉంటుండగా,పేదలకు రొట్టె ముక్కలు విసరడం అనేది వారిని పేదలుగా మార్చే శక్తులకు మద్దతు ఇవ్వడమే అవుతుంది.

నేడు మనను తికమక పెట్టే చిక్కు సమస్య ఏమంటే ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు తమను తాము నిర్వీర్యం చేసుకునే విధంగా ఓట్లు వేస్తున్నట్లు కనపడుతున్నారు. వారు అందుకుంటున్న సమాచారం ఆధారంగా వారు ఈ పని చేస్తున్నారు. ఆ సమాచారం ఏమిటి? దానిని నియంత్రించేదెవరు? ఎవరు సాంకేతికతను నియంత్రిస్తారో వారే ప్రపంచాన్ని నియంత్రిస్తారు. కానీ చివరికి, ప్రజల్ని ఎవరూ నియంత్రించలేరనీ, ఒక కొత్తతరం తిరుగుబాటు చేస్తుందని నేను నమ్ముతాను. అక్కడ ఒక విప్లవం వస్తుంది. క్షమించండి, విప్లవాలు వస్తాయి.

ఒక దేశంగా, మనం మన నైతిక నిర్దేశాన్ని కోల్పోయామని నేను అన్నాను. ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలు-యూదులు, ముస్లింలు, క్రైస్తవులు, హిందువులు, కమ్యూనిస్టులు, నాస్తికులు, అజ్ఞేయవాదులు గాజాలో తక్షణమే కాల్పులు విరమించాలనే పిలుపుతో ప్రదర్శనలు చేస్తున్నారు. కానీ ఒకప్పుడు వలస ప్రజలకు, పాలస్తీనాకు నిజమైన స్నేహితుడు,ఒకప్పుడు మిలియన్ల మంది ప్రదర్శనలను చూసిన మన దేశంలోని వీధులు నేడు నిశ్శబ్దంగా ఉన్నాయి. చాలామంది మన రచయితలు, ప్రజా మేధావులు, అందరూ కాదు కానీ కొద్దిమంది కూడా మౌనంగా ఉండిపోయారు. ఎంతటి ఘోరమైన అవమానం!ఎంతటి ముందు చూపు లేనితనం!మన ప్రజాస్వామ్య నిర్మాణాలు క్రమపద్ధతిలో కూల్చివేయబడడం, అపురూపమైన వైవిధ్యంతో కూడిన మన దేశం ఒకే విధమైన జాతీయవాదం అనే సంకుచిత ఆలోచనగా మారడం గమనిస్తుంటే, తమను తాము మేధావులుగా చెప్పుకునే వారు, మన దేశం కూడా ముక్కలవుతుందనే విషయాన్ని తెలుసుకోవాలి.

నేడు ఇజ్రాయిల్, పౌరులపై వేస్తున్న ప్రతి బాంబు, ప్రతి ట్యాంక్, ప్రతి బుల్లెట్ పైన అమెరికా పేరు ఉంటుంది.అమెరికా హృదయపూర్వక మద్దతు లేకుండా ఇంత జరగదు. డిసెంబర్ 8న,ఐక్యరాజ్యసమితి భద్రతామండలి సమావేశంలో 13 సభ్య రాజ్యాలు కాల్పుల విరమణకు అనుకూలంగా ఓటు వేసినప్పుడు ఏమి జరిగిందో మనం చూశాం, అమెరికా దానికి వ్యతిరేకంగా ఓటు వేసింది. నల్ల జాతి అమెరికన్ అయిన అమెరికా డిప్యూటీ అంబాసిడర్ ఆ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ చెయ్యి ఎత్తిన వీడియో చూస్తుంటే మనసు దహించివేస్తుంది. సామాజిక మాధ్యమంలో తీవ్ర విమర్శలు చేసిన కొందరు వ్యాఖ్యాతలు దీనిని నానాజాతి సామ్రాజ్యవాదం (ఇంటర్ సెక్షనల్ ఇంపీరియలిజం) అని అన్నారు.

పాలస్తీనియన్లను, ఇజ్రాయిలీలు నిర్దాక్షిణ్యంగా వధించడం గురించి మనం ఏమీ మాట్లాడకుంటే, మనం కూడా దానిలో భాగస్వాములమైనట్లే. మన నైతికతలో ఏదో ఒక మార్పు శాశ్వతంగా ఉంటుంది. ఇళ్ళు, ఆసుపత్రులు, శరణార్థ శిబిరాలు, పాఠశాలలు, యూనివర్సిటీలు, ప్రభుత్వ రికార్డులపై బాంబులు కురిపిస్తుండగా, మిలియన్ ప్రజలు నిరాశ్రయులైనప్పుడు, శిథిలాల కింద నుంచి ప్రాణాలు కోల్పోయిన పిల్లల్ని బయటకు లాగుతున్నపుడు, మనం సహాయం చేస్తున్నామా? గాజా సరిహద్దులు మూసివేయబడ్డాయి. ప్రజలు ఎక్కడికీ వెళ్ళలేరు. వారికి గూడు, కూడు, నీళ్ళు లేవు. సగం కంటే ఎక్కువ జనాభా ఆకలితో అలమటిస్తున్నారని ఐక్యరాజ్య సమితి చెపుతుంది. అయినా వారిపై నిర్విరామంగా బాంబులతో దాడి చేస్తున్నారు. ప్రజల నిర్మూలనను పట్టించుకోలేని స్థాయికి మొత్తం ప్రజల్ని అమానవీయంగా మార్చడాన్ని మరోసారి చూడబోతున్నామా మనం? పాలస్తీనియన్లను అమానవీయంగా మార్చే ప్రణాళిక బెంజమిన్ నెతన్యాహుతో,అతని సిబ్బందితోనే మొదలు కాలేదు. అది దశాబ్దాల క్రితమే ప్రారంభమైంది.

2002, సెప్టెంబర్ 11న, 2001 మొదటి వార్షికోత్సవంలో నేను అమెరికాలో 'రా సెప్టెంబర్' (కం సెప్టెంబర్) అనే ప్రసంగం చేశాను. దానిలో నేను ఇతర సెప్టెంబర్ 11 వార్షికోత్సవాల గురించి మాట్లాడాను. ఆ తేదీన 1973లో చిలీలో అధ్యక్షుడైన సాల్వడార్ అలెండీకి వ్యతిరేకంగా సీఐఏ అండతో చేసిన తిరుగుబాటు గురించి, అదేవిధంగా సెప్టెంబర్ 11,1990లో అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జి డబ్ల్యూ బుష్, సీనియర్, ఇరాన్‌కు వ్యతిరేకంగా యుద్ధం చేయాలన్న తన ప్రభుత్వ నిర్ణయ ప్రకటనపై మాట్లాడాను. ఆ తరువాత నేను పాలస్తీనా గురించి మాట్లాడాను. ఆ భాగాన్ని చదువుతాను. అది నేను 21 సంవత్సరాల క్రితం రాసిన విషయం అని నేను మీకు చెప్పకుంటే,అది ఈ రోజు గురించే అని మీరు అనుకుంటారు.

"సెప్టెంబర్ 11 మధ్య ప్రాచ్యంలో కూడా విషాదమైన ప్రతిధ్వనిని కలిగి ఉంది.సెప్టెంబర్ 11,1922న అరబ్బుల ఆగ్రహాన్ని పట్టించుకోకుండా బ్రిటీష్ ప్రభుత్వం పాలస్తీనాలో ఒక ఆజ్ఞను జారీ చేసింది. సర్వోన్నతాధికారం గల బ్రిటన్ జారీ చేసిన 1917 బాల్ఫోర్ ప్రకటనను అనుసరించి,దాని సైన్యాన్ని గాజా గేట్ల బయట కేంద్రీకరించింది. బాల్ఫోర్ ప్రకటన, యూదు ప్రజల కోసం ఒక జాతీయ నివాసాన్ని ఇస్తామని యూరోపియన్ జియోనిస్టులకు హామీ ఇచ్చింది. ఆ సమయంలో అందరినీ బెదిరించి గోళీలు పంచి పెట్టే పాఠశాల పిల్లవాడివలె, రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యానికి జాతీయ మాతృభూములను లాక్కొని, స్వాధీనం చేసుకునే స్వేచ్ఛ ఉండేది. సర్వోన్నత అధికారం, ప్రాచీన నాగరికతలను ఎంతో నిర్లక్ష్యంగా బలిచేసింది. పాలస్తీనా, కాశ్మీర్‌లు సర్వోన్నత బ్రిటన్ ఆధునిక ప్రపంచానికి ఇచ్చిన రక్తంతో తడిసిన బహుమతులు. నేడు రగులుతున్న అంతర్జాతీయ సంఘర్షణలలో ఆ రెండూ భ్రంశ రేఖలు (ఫాల్ట్ లైన్స్).

1937లో విన్‌స్టన్ చర్చిల్ పాలస్తీనియన్ల గురించి ఇలా అన్నాడు:

"తాను అనుభవించలేని వాటిని ఇతరులకు కాకుండా చేసే వ్యక్తి తనకే ఆ హక్కు ఉంటుందనే విషయాన్ని నేను అంగీకరించను. ఉదాహరణకు అమెరికాలో రెడ్ ఇండియన్స్‌కు, ఆస్ట్రేలియాలో నల్లజాతి వారికి పెద్ద తప్పు జరిగిందంటే నేను ఒప్పుకోను. ఒక బలమైన జాతి, ఉన్నత శ్రేణిలోని జాతి, ప్రాపంచిక జ్ఞానం గల జాతి ఆ రకంగా వచ్చి, వారి స్థానాన్ని ఆక్రమించడం ద్వారా ఈ ప్రజలకు తప్పు జరిగిందనే విషయాన్ని నేనొప్పుకోను." అదే, పాలస్తీనియన్ల పట్ల ఇజ్రాయిల్ రాజ్యం వైఖరిని ఏర్పరిచింది. ఇజ్రాయిల్ ప్రధానమంత్రి గోల్డా మెయిర్, "పాలస్తీనియన్లు ఉనికిలో లేరు" అని 1969లో అన్నారు. ఆమె వారసుడు, ప్రధానమంత్రి లెవీ ఎష్కోల్, "పాలస్తీనియన్లు ఏమిటి? నేను పాలస్తీనా వచ్చినప్పుడు, 2 లక్షల 50 వేల మంది యూదేతరులు, ప్రధానంగా అరబ్బులు, బెడొయిన్లు ఉండేవారు." అని అన్నాడు. "పాలస్తీనియన్లు రెండు కాళ్ల జంతువులు" అని ఒకడు, పాలస్తీనియన్లు అణగదొక్కాల్సిన "గొల్లభామలు" మరొక ప్రధాని అన్నారు. ఇది రాజ్యాధినేతల భాష, ఇవి సామాన్యుల మాటలు కాదు.

భూమి లేని ప్రజల కోసం ప్రజలు లేని భూమి గురించిన భయంకరమైన కథనం అలా మొదలైంది.

1947లో ఐక్యరాజ్యసమితి పాలస్తీనాను విభజించి, పాలస్తీనా భూమిలో 55శాతం జియోనిస్టులకు కేటాయించింది. సంవత్సరం లోపే వారు 76శాతం భూమిని స్వాధీనం చేసుకున్నారు. మే 14,1948న ఇజ్రాయిల్ రాజ్యాన్ని ప్రకటించారు. ఈ ప్రకటన కొద్ది నిమిషాల తరువాత అమెరికా



ఇజ్రాయిల్‌ను గుర్తించింది.వెస్ట్ బ్యాంక్ ను జోర్డాన్ లో కలిపారు. గాజా స్ట్రిప్, ఈజిప్ట్ మిలిటరీ నియంత్రణలోకి వచ్చింది. పాలస్తీనా, శరణార్థులుగా మారిన వందలాది, వేలాది మంది పాలస్తీనా ప్రజల మనసుల్లో, హృదయాల్లో తప్ప ఉనికిలో మాత్రం లేకుండా పోయింది.1967లో ఇజ్రాయిల్ వెస్ట్ బ్యాంక్, గాజా స్ట్రిప్‌లను ఆక్రమించింది. దశాబ్దాలుగా తిరుగుబాట్లు, యుద్ధాలు కొనసాగుతున్నాయి. వేల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. సంధులు, ఒప్పందాల పై సంతకాలు చేశారు. కాల్పుల విరమణ జరగాలని ప్రకటించారు, వాటిని ఉల్లంఘించారు. కానీ రక్తపాతం మాత్రం అంతం కాదు. పాలస్తీనా ఇప్పటికీ అక్రమమైన ఆక్రమిత ప్రాంతంగానే మిగిలింది.దాని ప్రజానీకం అమానవీయమైన పరిస్థితుల్లో బతుకుతున్నారు. వారు అక్కడ సామూహిక శిక్షలకు గురవుతూ, 24 గంటల కర్ఫ్యూలో మగ్గుతున్నారు. ప్రతీ రోజు వారిని క్రూరంగా అవమానిస్తున్నారు. వారి ఇళ్ళు ఎప్పుడు కూల్చివేయబడతాయో,వారి పిల్లలపై ఎప్పుడు కాల్పులు జరుగుతాయో, వారి విలువైన చెట్లను ఎప్పుడు నరికివేస్తారో, వారి రోడ్లు ఎప్పుడు మూసివేస్తారో, ఆహార పదార్థాలు, మందులు కొనేందుకు మార్కెట్లకు వెళ్ళేందుకు ఎప్పుడు అనుమతిస్తారో వారికి అస్సలు తెలియదు. వారెలాంటి గౌరవం లేకుండా,కనుచూపు మేరలో ఆశ కనిపించని స్థితిలో బతుకుతున్నారు. వారికి వారి భూములపై, వారి భద్రతపై, వారి కదలికలపై, వారి సమాచారంపై, వారి నీటి సరఫరా పై నియంత్రణ లేదు. తమ ఆగ్రహాన్ని అదుపు చేసుకోలేని

పాలస్తీనియన్లను, ఇజ్రాయిలీలు నిర్దాక్షిణ్యంగా వధించడం గురించి మనం ఏమీ మాట్లాడకుంటే, మనం కూడా దానిలో భాగస్వాములమైనట్లే. మన నైతికతలో ఏదో ఒక మార్పు శాశ్వతంగా ఉంటుంది. ఇళ్ళు, ఆసుపత్రులు, శరణార్థ శిబిరాలు,పాఠశాలలు, యూనివర్సిటీలు, ప్రభుత్వ రికార్డులపై బాంబులు కురిపిస్తుండగా, మిలియన్ ప్రజలు నిరాశ్రయులైనప్పుడు, శిథిలాల కింద నుంచి ప్రాణాలు కోల్పోయిన పిల్లల్ని బయటకు లాగుతున్నపుడు, మనం సహాయం చేస్తున్నామా? గాజా సరిహద్దులు మూసివేయబడ్డాయి. ప్రజలు ఎక్కడికీ వెళ్ళలేరు. వారికి గూడు, కూడు, నీళ్ళు లేవు. సగం కంటే ఎక్కువ జనాభా ఆకలితో అలమటిస్తున్నారని ఐక్య రాజ్యసమితి చెపుతుంది. అయినా వారిపై నిర్విరామంగా బాంబులతో దాడి చేస్తున్నారు. ప్రజల నిర్మూలనను పట్టించుకోలేని స్థాయికి మొత్తం ప్రజల్ని అమానవీయంగా మార్చడాన్ని మరోసారి చూడబోతున్నామా మనం?

పాలస్తీనా యువకులు తమను తాము మానవ బాంబులుగా మార్చుకొని, ఇజ్రాయిల్ వీధుల్లో, బహిరంగ ప్రదేశాల్లో సంచరిస్తూ వారిని వారు ఆత్మాహుతి చేసుకుంటూ, సాధారణ ప్రజల్ని చంపుతూ, రోజువారీ జీవితంలో భయాన్ని నింపుతూ చివరికి రెండు సమాజాల అనుమానాలను, పరస్పర ద్వేషాన్ని కఠినతరం చేస్తున్నారు. ప్రతీ బాంబు దాడి పాలస్తీనా ప్రజలపై కనికరం లేని ప్రతీకారాన్ని, కష్టాల్ని ఆహ్వానిస్తోంది. అయితే ఆత్మాహుతి దాడి అనేది వ్యక్తిగత నిరాశకు చెందిన చర్య అవుతుంది, అది విప్లవ వ్యూహం కాదు.

ఈ వైరుధ్యానికి శాంతియుతమైన, నిష్పాక్షిక పరిష్కారాన్ని కోరుతూ ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానాన్ని ఇజ్రాయిల్‌తో పాటు అమెరికా ప్రభుత్వం నిరోధించింది. ఇజ్రాయిల్ చేసిన ప్రతి యుద్ధానికి అమెరికా మద్దతు పలికింది. పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడి చేసినప్పుడు, పాలస్తీనియన్ల ఇళ్ళను ధ్వంసం చేసేది అమెరికా క్షిపణులే. ప్రతీ సంవత్సరం అమెరికా పన్ను చెల్లింపుదారుల డబ్బును కొన్ని బిలియన్ డాలర్లను ఇజ్రాయిల్ పొందుతుంది.

నేడు ఇజ్రాయిల్, పౌరులపై వేస్తున్న ప్రతి బాంబు, ప్రతి ట్యాంక్, ప్రతి బుల్లెట్ పైన అమెరికా పేరు ఉంటుంది. అమెరికా హృదయపూర్వక మద్దతు లేకుండా ఇంత జరగదు. డిసెంబర్ 8న, ఐక్యరాజ్యసమితి భద్రతామండలి సమావేశంలో 13 సభ్య రాజ్యాలు కాల్పుల విరమణకు అనుకూలంగా ఓటు వేసినప్పుడు ఏమి జరిగిందో మనం చూశాం, అమెరికా దానికి వ్యతిరేకంగా ఓటు వేసింది. నల్ల జాతి అమెరికన్ అయిన అమెరికా డిప్యూటీ అంబాసిడర్ ఆ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ చెయ్యి ఎత్తిన వీడియో చూస్తుంటే మనసు దహించివేస్తుంది. సామాజిక మాధ్యమంలో తీవ్ర విమర్శలు చేసిన కొందరు వ్యాఖ్యాతలు దీనిని నానాజాతి సామ్రాజ్యవాదం (ఇంటర్ సెక్షనల్ ఇంపీరియలిజం) అని అన్నారు.

(ఇంకా వుంది)

("ఫ్రంట్ లైన్" సౌజన్యంతో)

అనువాదం : బోడపట్ల రవీందర్
9848412451

'డెత్ ట్రయాంగల్'

ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశంగా మన భారత్ విరాజిల్లుతోంది. వివిధ రంగాల్లో అభివృద్ధి మన యువత మీదనే ఆధారపడి ఉంటుంది అనేది వాస్తవం. నూతన పరిశోధనలకు, ఆవిష్కరణలకు నేటి యువత కృషి చేయవలసి ఉంటుంది. ఆ విధంగా యువత పురోగతి సాధించాలంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందరికీ విద్య వైద్యం అందించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి. భారత రాజ్యాంగం ప్రకారం దేశంలో ప్రతీ ఒక్కరూ సమాన అవకాశాలు అందిపుచ్చుకుని ముందుకు సాగాలి. ఇటువంటి మహా సంకల్పం సాధించడానికి ప్రభుత్వాలు తమ ప్రణాళికలు రూపొందించి అమలు చేయడంతో పాటు, కుటుంబ సభ్యులు ముఖ్యంగా తల్లిదండ్రులు పాత్ర కీలకమని గ్రహించాలి. "మొక్కై వంగనిది, మానై వంగునా...." అని పెద్దలు చెబుతారు. అనగా చిన్ననాటి నుంచి పిల్లలకు చదువు, సంస్కారం, మంచి అలవాట్లు, ప్రవర్తన నేర్పాలి. అప్పుడు



మాత్రమే కుటుంబాలకు, దేశానికి మంచి తరాలను అందించగలం. అయితే, ఇటీవల కాలంలో దేశంలో యువతలో చాలా మంది అనేక చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారు. అటు కుటుంబానికి, ఇటు దేశానికి అభివృద్ధి నిరోధకులుగా పరిణమిస్తూ వివిధ సమస్యలకు కేరాఫ్ అడ్రస్ గా మారు తుండటం పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.


హత్యలు, లైంగికదాడులు, ప్రేమించాలని వేధింపులు కాదంటే యాసిడ్ దాడులు, మత్తులకు బానిసలు, సామాజిక మాధ్యమాల్లో విహరించడం, వివాహేతర సంబంధాలు, సైబర్ నేరాలు ఇలా అనేక విధాలుగా మునిగి తేలుతున్నారు. దీనికి ప్రధాన కారణం మద్యం, డ్రగ్స్.మన దేశంలోకి డ్రగ్స్ ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాలు నుంచి ఎక్కువ మోతాదులో చేరుతున్నాయి. పాక్, మయన్మార్ సరిహద్దు ప్రాంతాలు నుంచి ఈ డ్రగ్స్ కుప్పలు తెప్పలుగా దేశం నలుమూలల వచ్చి చేరుతూ యువతను అన్ని విధాలా నాశనం చేస్తున్నాయి. మయన్మార్‌లోని పర్వత ప్రాంతాల్లో పండిస్తున్న గంజాయి ముఖ్యంగా నల్లమందు (ఓపియం) అసోం, నాగాలాండ్, మణిపూర్, మిజోరం మీదుగా దేశంలో ప్రవేశిస్తూ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి. 2018లో జరిపిన ఒక సర్వేలో దేశంలో 23.2కోట్ల మంది డ్రగ్స్‌కు బానిస అయ్యారని, వీరిలో 10నుంచి 17 ఏండ్ల వయస్సు గలవారు సుమారు 1.5 కోట్ల మంది ఉన్నారు అని తెలిపింది. ఐక్యరాజ్యసమితి యు. ఎస్. ఓ.డి.సి. కూడా భారత్ యువత లోని మత్తులకు బానిసలు అవటం పట్ల తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేసింది.

2022 ఫిబ్రవరిలో నాటికి ఒక్క అసోం రాష్ట్రంలోనే 2,878 కేసులు నమోదు చేసి, 4,691 మందిని అరెస్టు చేశారంటే ఎంత దారుణంగా ఈ దందా కొనసాగుతుందో అర్థం చేసుకోవచ్చు. ఈ ఏడాది ఒక్క ఫిబ్రవరిలోనే రూ.1273.65 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రగ్స్ విషయంలో మరింత కఠినంగా వ్యవహరించాలి. డ్రగ్ పెడ్లర్స్‌పై ఉక్కుపాదం మోపాలి. సరిహద్దుల్లో నిఘా పెంచాలి. అనుమానిత విదేశీయులుపై డేగకన్నుతో పరిశీలించాలి. పబ్స్, బార్, వివిధ పార్టీల ప్రదేశాలపై నిఘా పెంచాలి. ఇటీవల కాలంలో సెల్, రకరకాల వెబ్ సైట్లు యాప్‌లు అందుబాటులోకి రావడంతో అన్ని ప్రదేశాలకు, అందరికీ ఈ డ్రగ్స్ రక రకాల మార్గాల ద్వారా సులభంగా చేరిపోతున్నాయి. అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలి. పారదర్శకంగా పని చేయాలి. లేదంటే "గోల్డెన్ ట్రయాంగల్"గా పేరు పొందిన ఈ సరిహద్దు ప్రాంతాలు దేశ యువతకు "డెత్ ట్రయాంగల్"గా మారే ప్రమాదముంది!

- రావుశ్రీ

ఐరోపాలో మతవాదం పెరుగుతోందా?

నెదర్లాండ్స్ ఎన్నికల్లో సంప్రదాయ-ఉదారవాద గీర్ట్ విల్డర్స్ విజయం ఐరోపా మత పార్టీల ఊపును నిర్ధారిస్తోందని గార్డియన్ పత్రిక ఐరోపా విలేకరి జోన్ హెన్లీ రాశారు. యూరోపియన్ యూనియన్ (ఇయు), ముస్లింల, వలసల వ్యతిరేకి విల్డర్స్ 'పార్టీ ఆఫ్ ఫ్రీడం' ఈ ఏడాది ఎన్నికల్లో 37 సీట్లు గెలిచింది. ఇది 2021లోని స్థానాల కంటే రెట్టింపు.150 సీట్ల పార్లమెంటులో 37 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పర్చలేరు. పలు పార్టీలతో రాజీపడి, రాయితీలిచ్చి ఆ పని చేయచ్చు. కాని ఖురాన్ నిషేధం, ఇయు నుండి నిష్క్రమణ (నెక్సిట్)వగైరా తన ప్రణాళి కలు ప్రభుత్వ విధానాలు కాలేవు. ఐతే 'డచ్ డోనాల్డ్ ట్రంప్' విల్డర్స్ విజయం ఐరోపాలో మతవాదానికి స్థానం కల్పిస్తుంది. ప్రజాకర్షక భావాలను పెంచుతుంది. మతవాద రాజకీయాలు బలపడతాయి. హంగరి మతవాద ప్రధాని విక్టర్ ఓర్బన్ ఐరోపా మేల్కొంటోందని విల్డర్స్‌ను అభినందించాడు. ఓర్బన్ ఇయులో ఉక్రెయిన్ ప్రవేశాన్ని వ్యతిరేకించాడు. యూరోపియన్లు ఇతర జాతులతో కలవరాదన్నాడు. వలసవాదుల దాడి, లింగ సమానత, ఉక్రెయిన్ యుద్ధం, దాని ఇయు ప్రవేశం మొదలగు బెల్జియం అధికారుల వెర్రి ఆలోచనలను ప్రతిఘటిస్తామని తన పార్టీ సభ్యులకు ఉద్బోధించారు.


సంగిరెడ్డి హనుమంత రెడ్డి
9490204545


రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత మొదటిసారి నియో ఫాసిస్టు మూలాల బ్రదర్స్ ఆఫ్ ఇటలీ పార్టీ అధినేత్రి జార్జియా మెలోని ఇటలీలో 22 అక్టోబర్ 22న తీవ్ర మతవాద ప్రభుత్వ ప్రధాని అయ్యారు. వలసల పట్ల తన తీరును మార్చుకున్నారు. 10 లక్షల వలసదారుల దేశ ప్రవేశానికి చట్టం చేశారు. తన మధ్య లింగ వ్యతిరేక విధానాలను బలపర్చుకున్నారు. జన్మ ధృవీకరణ పత్రాల్లో జీవసంబంధ తల్లిదండ్రుల పేర్లను మాత్రమే నమోదు చేయమని అధికారులను ఆదేశించారు. స్వలింగ దంపతులను అయోమయంలో ముంచారు. గ్రీస్‌లో జూన్ 2023 ఎన్నికల్లో 3 మతవాద పార్టీలు 12శాతం సీట్లు గెలిచాయి. ఈ పార్టీల్లో ఒకటయిన 2017లో స్థాపించబడ్డ మతవాద పార్టీ స్పార్టన్స్‌ను నియోనాజీ పార్టీ గోల్డన్ డాన్ పూర్వ నాయకుడు, జైల్లో ఉన్న, ఇలియాస్ కసిడియారి సమర్థించాడు. గోల్డన్ డాన్నేర సంస్థగా పరిగణించబడింది.

ఏప్రిల్ 2022 ఫ్రాన్స్ ఎన్నికల్లో ఆధికృత రాని మధ్యేవాద ఉదార పార్టీ రెనైజాన్స్ నాయకుడు పూర్వ అధ్యక్షుడు ఎమాన్యుయెల్ మాక్రాన్ అనుసరణ ఎన్నికల్లో మతవాద నేషన్ ర్యాలి పార్టీ నాయకురాలు మారిన్ లే పెన్పై నెగ్గి తిరిగి అధ్యక్షుడయ్యారు. రాబోయే ఎన్నికల్లో మతవాద పెన్ 55 శాతం ఓట్లు సాధిస్తారని అంచనా. 2027లో ఆమె నాలుగోసారి అధ్యక్షురాలయితే యూదుల రక్షణకు పనిచేస్తానని ఆమె వలస వ్యతిరేక పార్టీ వాగ్దానం చేస్తోంది. ముస్లింలకు ఇది అపాయకరం కాగలదు. బ్రిటన్ ఇప్పుడు ప్రజాకర్షక మతవాద తీవ్ర ప్రభావానికి గురయింది. జాతీయవాద బ్రెక్సిట్ (ఇయు నుండి నిష్క్రమణ), టోరీల బ్రెక్సిట్ అనుకూల మేల్కొలుపు యుద్ధం నినాదాల జోరు ఊపందుకుంది. భారతీయున్నని చెప్పుకుంటున్న పాకిస్తాన్ మూలాల సంఘ్ స్వభావి బ్రిటన్ ప్రధాని రుషి సునాక్ వలసదారులను ర్వాండా పంపడానికి చట్ట వ్యతిరేక ప్రణాళికలు రచిస్తున్నాడు. స్లోవేకియ సంకీర్ణ ప్రభుత్వంలోని మతవాద స్లోవాక్ నేషనల్ పార్టీ, ప్రజాకర్షక ప్రచారకర్త రాబర్ట్ ఫికొను సమర్థిస్తోంది. ఫికొ విప్లవ పార్టీ నుండి వచ్చినవాడయినా వలసల, మధ్యలింగుల హక్కుల వ్యతిరేకి. అందువల్ల స్లోవేకియ లోనూ మతవాదం పెరుగుతోంది.

పోర్చుగల్‌లో మూడవ పెద్ద పార్టీ 'చేగా' మతవాదినికాదని వాదిస్తుంది. కాని జాతివాద, వలస వ్యతిరేక భావాలతో ఊరేగుతోంది. ప్రజాకర్షక అంశాలకు ప్రాధాన్యతనిస్తోంది.ఆస్ట్రియాలో మతవాద ఫ్రీడం పార్టీ ఆఫ్ ఆస్ట్రియా వచ్చే ఏటి ఎన్నికల్లో గెలుస్తుందని అనేక ఎన్నికల అంచనాలు తెలిపాయి. సెప్టెంబర్‌లో రెండు నిముషాల ప్రచార వీడియో విష ప్రచారం పొందింది. అందులో పారిస్‌లో నోట్రెడేంలోని మంటలను చూపిస్తూ తెల్ల జాతి యూరోపియన్లను వలసదారులు అధిగమిస్తున్నారని, తెల్ల జాతి ఉనికిని కోల్పోతోందని, ఇది తీవ్రవాదుల కుట్ర అని ఫ్రీడం పార్టీ యువ విభాగం ప్రచారం చేసింది. ఈ వీడియోలో పార్టీ యువ విభాగ సభ్యులు కాగడా ఊరేగింపుల్లో పాల్గొన్నట్లు, వియన్నా బాల్కని కింద నుంచున్నట్లు చిత్రీకరించారు. 1938లో ఆస్ట్రియాను జర్మనీలో కలుపుకున్న సందర్భంలో తన జన్మభూమి ఆస్ట్రియాకు తిరిగివచ్చినప్పుడు అడాల్ఫ్ హిట్లర్ ఇక్కడ నుంచే అసాధారణ ఉపన్యాసం ఇచ్చాడు.

జర్మనీలో మతవాద పార్టీ ఆల్టర్నేటివ్ ఫార్ డ్యూట్స్ లాండ్ (ఎ.ఎఫ్.డి.) ఎన్నికల దృక్కోణంలో దేశంలో రెండవ స్థానంలో ఉంది. సంకీర్ణ ప్రభుత్వంలోని మూడు పార్టీల్లో ఈ పార్టీకే ఎక్కువ ఓటర్లున్నట్లు అంచనాలున్నాయి. పాలస్తీనాపై ఇజ్రాయిల్ ఇటీవలి దాడులను నిరసిస్తూ పాలస్తీనియన్లకు మద్దతుగా జర్మనీలో ప్రశాంత ఆందోళనలు జరిగాయి. వందలాది నిరసనకారులను అధికారులు అరెస్టు చేశారు. వారిపై హింసకు పాల్పడ్డారు. బెల్జియంలో 20 24 జూన్ ఎన్నికల్లో మతవాద ఫ్లెమిష్ జాతీయవాదులు అధికంగా లాభపడే అవకాశాలున్నాయి. వీరు నివసించే ఫ్లాండర్స్‌ను స్వతంత్ర దేశంగా విడగొట్టాలని ప్రయత్నిస్తున్న మరొక మతవాద వ్లామ్స్ బెలాంగ్ పార్టి దేశంలో అతి పెద్ద రాజకీయ శక్తిగా ఎదిగింది. ఉత్తర ప్రాంతంలో డచ్ మాట్లాడే ఫ్లాండర్స్, దక్షిణ ప్రాంతంలో ఫ్రెంచ్ మాట్లాడే వలోనియల మధ్య గొడవలు ఇప్పుడు భయంకర సమస్య. "బెల్జియం బలవంతపు పెళ్ళి. వారు విడాకులు కోరితే పెద్ద మనుషుల్లా మాట్లాడతాం. వారు చర్చలకు రాకపోతే ఏకపక్షంగా వ్యవహరిస్తాం" అని వ్లామ్స్ బెలాంగ్ పార్టీ అధ్యక్షుడు టాంవాన్ గ్రీకెన్ అన్నారు. ఐరోపా మతవాదం నార్డిక్ దేశాలకూ చేరింది. ఫిన్లాండ్, స్వీడన్‌లలో మతవాద పార్టీల సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి.

అయితే పోలండ్, స్పెయిన్, ఐర్లాండ్ మొదలగు ఐరోపా దేశాల్లో మతవాదం రాజకీయంగా కొంత వెనుకంజ వేసింది. కాని ఆ దేశాల ప్రజల్లోమతవాదంపెరిగింది. స్పెయిన్ ప్రధానిగా సోషలిస్టు పెడ్రో సాంచెజ్ తిరిగి ఎన్నికయ్యారు. మాడ్రిడ్‌లో



ఐర్లాండ్‌లోని డబ్లిన్‌లో ముగ్గురు పిల్లలు కత్తిపోట్లకు గురయి ఆసుపత్రిలో చేరారు. ఒక చట్టవిరుద్ధ వలసదారుడు ఈ కత్తిపోట్లకు పాల్పడ్డాడని సామాజిక మాధ్యమాల్లో రుజువులులేని నివేదికలతో విషప్రచారం జరిగింది. ఈ పుకార్ల ఆధారంగా డబ్లిన్ నగర కేంద్రంలో 500 మంది గుంపు విధ్వంసం సృష్టించింది. సామాజిక మాధ్యమాల్లో ప్రసారమైన ఈ తప్పుడు సమాచారం, వలసదారుల వ్యతిరేక భావజాలం మామూలయిందని సామాజిక కార్యకర్తలన్నారు. దీంతో గంటలకొద్ది అల్లర్లు జరిగాయి. అల్లరి మూకలు వాహనాలను కాల్చారు. అంగళ్లను ధ్వంసం చేశారు. పోలీసులపై దాడిచేశారు. దశాబ్దాల నుండి లేని హింస డబ్లిన్‌లో జరిగింది.

స్పెయిన్ సోషలిస్టు పార్టీ కేంద్ర కార్యాలయం బయట నాలుగు వేలమంది సాంచెజ్‌కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ నిరసనకు మతవాద పార్టి వోక్స్ మద్దతు ఇచ్చింది. చెత్త కుండీలను కాల్చారు. పోలీసులతో గొడవలు జరిగాయి. ఏడుగురిని అరెస్టు చేశారు. ఆందోళనకారుల్లో ఒకరు నాజీ జెండాను ఊపారు. నిరసనకారులు 'కారా అల్ సోల్' పాట పాడారు. ఇది స్పెయిన్ ఫాసిస్టు ఫలాంగిస్టు పార్టీ గీతం. ఫ్రాన్సిస్కో ఫ్రాంకొ నియంతృత్వంలో ఇది స్పెయిన్ జాతీయ గీతం అయింది. ఐర్లాండ్‌లోని డబ్లిన్‌లో ముగ్గురు పిల్లలు కత్తిపోట్లకు గురయి ఆసుపత్రిలో చేరారు. ఒక చట్టవిరుద్ధ వలసదారుడు ఈ కత్తిపోట్లకు పాల్పడ్డాడని సామాజిక మాధ్యమాల్లో రుజువులులేని నివేదికలతో విషప్రచారం జరిగింది. ఈ పుకార్ల ఆధారంగా డబ్లిన్ నగర కేంద్రంలో 500 మంది గుంపు విధ్వంసం సృష్టించింది. సామాజిక మాధ్యమాల్లో ప్రసారమైన ఈ తప్పుడు సమాచారం, వలసదారుల వ్యతిరేక భావజాలం మామూలయిందని సామాజిక కార్యకర్తలన్నారు. దీంతో గంటలకొద్ది అల్లర్లు జరిగాయి. అల్లరిమూకలు వాహనాలను కాల్చారు. అంగళ్లను ధ్వంసం చేశారు. పోలీసులపై దాడి చేశారు. దశాబ్దాల నుండి లేని హింస డబ్లిన్‌లో జరిగింది. ఈ ఏడాది మే లో వలసదార్ల వ్యతిరేక ఆందోళనకారులు డబ్లిన్‌లో వలసదారుల శరణార్థి శిబిరాలను కాల్చారు. ఐర్లాండ్‌ను అల్లరిమూకలు అవమానించాయని ఐర్లాండ్ ప్రధాని లియో వారడ్కార్ వాపోయారు. ఐర్లాండ్ మునుపెన్నడూ లేని శరణార్థుల సమస్యను ఎదుర్కొంటోందన్నారు.

"వలసదారులు, ప్రత్యేకించి ముస్లింల పట్ల తీవ్ర శత్రుత్వం, గతంలో ఆచరణయోగ్యం కానివి. చట్ట వ్యతిరేకమైనవిగా భావించిన దుశ్చర్యలకు పాల్పడటం, యూరో సంశయవాదం ఐరోపా మతవాద ప్రభుత్వాల ఉమ్మడి లక్షణాలు. ఇయు బహిష్కరణ కంటే లోపలనుండే దాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇయు మానవహక్కుల చట్టాలను, ఐక్యరాజ్యసమితి శరణార్థుల రక్షణ సూత్రాలను వ్యతిరేకిస్తున్నాయి. ఈ మానవత్వ రహిత చర్యల్లో అవి విజయం సాధిస్తే రాబోయే కొద్ది సంవత్సరాల్లో ఐరోపా ఒక విచిత్ర జంతువుగా మారుతుంది." అని ఫైనాన్సియల్ టైమ్స్ విదేశీ వ్యవహారాల అధికారి గిడియన్ రాచ్మన్ రాశారు.

నవతెలంగాణ
కరీంనగర్
మంగళవారం | జనవరి 02, 2024 | www.navatelangana.com

సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



నవతెలంగాణ - సిరిసిల్ల


సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో అధ్యక్షుడు ఆకుల జయంత్ ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నూతన సంవత్సరం 2024 స్వాగతం పలికారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో సీనియర్ జర్నలిస్టులు టివి నారాయణ, శ్యామ్, కాశీనాథ్, ప్రసాద్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, అతికం రఘు, కాయతి మహేందర్, పరకాల ప్రవీణ్, శంకర్, రాము, వెంకటేశం, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నార్మల్.. సిటీలో ఫుల్ కిక్కు..

పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త ఏడాదికి స్వాగతం పలికి కరీంనగర్ జిల్లా ప్రజలు కేకులు, మద్యం, బీరు, బిర్యానీల కొనుగోళ్లతో అదరగొట్టారు. గతేడాదితో పోల్చితే కరీం'నగర' ప్రజలు రెండింతల మద్యం తాగేస్తే.. రూరల్‌ప్రాంతాల్లో మాత్రం తక్కువే తాగారు. ఇక కేకులు, బిర్యానీల ఆర్డర్లూ నగరంలో టాప్ ఉండగా..రూరల్ ప్రాంతాల్లో తక్కువనే చెప్పవచ్చు. ఏదేమైనా అర్ధరాత్రి వరకూ బార్లు తెరిచినా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు ప్రచారం మద్యం అమ్మకాలపై కొంత ప్రభావమే చూపింది. డిసెంబర్ నెల మొత్తాన్ని పరిశీలిస్తే మాత్రం గతేడాది ఇదే నెలకంటే రూ.33కోట్ల అమ్మకాలు పెరగడం గమనార్హం. కరీంనగర్ జిల్లాలో ఆదివారం అర్ధరాత్రివరకూ నిర్వహించిన డ్రంక్ అండ్‌డ్రైవ్‌లో 85మందిపైకేసులు నమోదయ్యాయి.

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / కరీంనగర్ క్రైం

- డిసెంబర్ థర్టీ ఫస్ట్ వేడుకలకు రూ.5కోట్ల మద్యం తాగేశారు...
- గతేడాది వేడుకల కంటే కరీం'నగరం'లోనే రెండింతల విక్రయాలు
- రూరల్ ప్రాంతాల్లో మాత్రం సగానికిపైగా పడిపోయిన అమ్మకాలు
- డ్రంక్ అండ్‌డ్రైవ్ ప్రచారంతో లిక్కర్ సేల్స్‌పై ప్రభావం
- నెల మొత్తం పోల్చితే లాస్ట్ ఇయర్ కంటే పెరిగిన రూ.33కోట్ల లిక్కర్‌సేల్స్



కరీంనగర్ జిల్లాలో మద్యం అమ్మకాల జోరు కొనసాగింది. 2023లో విక్రయాలు తారాస్థాయిలో జరిగాయి. ఉమ్మడి జిల్లాలో 290 మద్యం దుకాణాలు, 50 బార్లు ఉన్నాయి. జిల్లాలవారీగా చూస్తే కరీంనగర్‌లో 94, పెద్దపల్లిలో 77, రాజన్నసిరిసిల్లలో 48, జగిత్యాలలో 71 మద్యం దుకాణాలు ఉన్నాయి. వీటన్నింటికీ కరీంనగర్‌లోని మద్యం డిపో నుంచి సరకును విక్రయిస్తుంటారు. ఈదుకాణాల ద్వారా డిసెంబర్ నెల మొత్తం సుమారు రూ.500కోట్ల మద్యం అమ్మాకాలు సాగినట్టు సమాచారం. ఇందులో కరీంనగర్ జిల్లా వరకే పరిశీలిస్తే రూ.135కోట్ల మద్యం విక్రయాలు సాగితే డిసెంబర్ 31న ఒక్క రోజే రూ.5కోట్ల విలువజేసే మద్యం, బీరు అమ్ముడుపోయాయి. గతేడాది డిసెంబర్ నెల మొత్తం రూ.101మద్యం అమ్మకాలు జరిగితే ఈ డిసెంబర్‌లో రూ.133కోట్ల వరకు సేల్స్ పెరిగాయి. ఈ జిల్లాలోని ఐదు ఎక్సైజ్ డివిజన్ల పరిధిలోనూ గతేడాది పోల్చితే మద్యంవిక్రయాలు పెరిగినా డిసెంబర్ 31న మాత్రం కేవలం నగరంలోనే రెండింతల మద్యం అమ్ముడుపోగా రూరల్‌ప్రాంతాల్లో తగ్గింది.

గ్రామాలతో పోల్చితే నగరంలోనే టాప్...

కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్ అర్బన్, కరీంనగర్‌రూరల్, తిమ్మాపూర్, హుజూరాబాద్, జమ్మికుంట ఎక్సైజ్ డివిజన్ల వారీగా పరిశీలిస్తే కరీం'నగరం'లో గతేడాది కంటే రెండింతల మద్యం తాగేశారు. గతేడాది ఇదే డిసెంబర్ 31కి 739 కేసుల మద్యం తాగితే ఈసారి వేడుకలకు 2459 కేసుల మద్యం తాగారు. ఇక రూరల్ ప్రాంతాల్లోని డివిజన్లను పరిశీలిస్తే కరీంనగర్ రూరల్‌లో గతేడాది 2018కేసుల మద్యం తాగితే ఈసారి 755కేసుల మద్యమే తాగారు. హుజూరాబాద్, జమ్మికుంటలో గతేడాది 2036, 2263 కేసుల మద్యం తాగితే ఈసారి 474, 397 కేసుల మద్యమే తాగారు. ఇక మిగిలిన తిమ్మాపూర్ డివిజన్‌లోనూ గతేడాది 1820 కేసుల మద్యం అమ్మాకాలు సాగితే ఈసారి కేవలం 187 కేసుల మద్యమే అమ్ముడుపోవడం గమనార్హం. దీనంతటికీ డ్రంక్ అండ్‌డ్రైవ్ కేసుల ప్రచారమే ప్రభావం చూపిందని చెప్పవచ్చు. ఒకవేళ మద్యం సేవించి వాహనాలు నడుపుతూ దొరికితే రూ.10వేల ఫైన్, ఆర్నెళ్ల జైలు అని ప్రకటించడంతో మద్యం ప్రియులు కొంత వెనుకపట్టేపట్టారు.దీనితోపాటు సామాజిక మాధ్యమాల్లో కొత్త సంవత్సరం వేడుకలకు విరుద్ధంగా పోస్టింగులు రావడం, కొత్త సంవత్సరం వేళ హెూటళ్లలో నాణ్యమైన ఆహారం ఉండదని భావించడం, మన సంస్కృతి సంప్రదాయం కాదని ప్రచారం జరగడమూ కొంత లిక్కర్ అమ్మకాలపై ప్రభావం చూపిందని వ్యాపారులు చెబుతున్నారు. నగరంలో మాత్రం రెండింతల మద్యం సేవించడం గమనార్హం.

నాటుకోళ్లకు భలే గిరాకీ

పాత సంవత్సరానికి వీడుకోలు చెబుతూ కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించేందుకు స్నేహితులు, శ్రేయోభిలాషులతో కలిసి సంబరాలు చేసుకునేవారంతా చక్కటి మందు, విందు ఏర్పాటు చేసుకోవటం పరిపాటి. ఆదివారం సాయంత్రం పాత సంవత్సరానికి వీడుకోలు పలికే క్రమంలో విందుభోజనాల్లోకి నాటుకోళ్లను వెతుకుతుండటంతో వాటికి డిమాండ్ బాగా పెరిగిపోయింది. చికెన్ సెంటర్లలో దొరికే బ్రాయిలర్ చికెన్ తినటానికి విముఖత చూపేవారంతా నాటుకోళ్ల కోసం పరుగులు తీశారు. గ్రామాల్లో రూ.300 నుంచి రూ.350 అమ్మేవారు కూడా రూ.50 పెంచి అమ్మారు. ఇక చికెన్ సెంటర్లలో కూడా నాటుకోళ్లు అమ్మేవారు రూ.450 నుంచి రూ.500 వరకు పెంచి విక్రయించారు. చికెన్ సెంటర్లలో దొరికే బ్రాయిలర్ చికెన్ కంటే నాటుకోళ్లే ఆరోగ్యానికి మంచివని, అందులోనూ ఏడాది చివరి రోజు ఆదివారం కావడంతో ఎంత ధరైనా పెట్టి కొనడానికి సిద్ధమయ్యారు.

ప్రత్యేక ఆఫర్ల నడుమ కేకులు.. బిర్యానీలతో ఆహ్వానం

కొత్త సంవత్సరాన్ని కేకులు, బిర్యానీలతో యువత ఆహ్వానించింది. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం పగలు కేకులు, బిర్యానీల అమ్మకాలు చాలా తగ్గినట్లు వ్యాపారులు చెబుతున్నారు. సాయంత్రం 6.30 తర్వాత ఆన్‌లైన్‌లో కొంత వరకు ఆర్డర్లు వచ్చాయి. కరీంనగర్ నగర వ్యాప్తంగా మాంసాహారానికి 1500 ఆర్డర్లు వచ్చినట్లు యజమానులు చెబుతున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఇది 20 శాతం తక్కువ అని చెప్పారు. ఒక్కో డెలివరీ బాయ్ ప్రతి రోజు 15 నుంచి 20 డెలివరీలు ఇచ్చేవారు.. ఆదివారం ఒక్కొక్కరు 25 నుంచి 30 వరకు డెలివరీలు ఇచ్చినట్లు చెబుతున్నారు. ఇదే క్రమంలో ప్రత్యేక ఆఫర్లు పెట్టినా పెద్దగా అమ్మకాలు పెరగలేదని చెప్పవచ్చు.

మానవత్వం చాటుకున్న డాక్టర్ ఎండి మోయిన్ పాషా



బాధితులను హాస్పిటల్ కు పంపిస్తున్న డాక్టర్ మోయిన్ పాషా

నవతెలంగాణ - రామగిరి

రామగిరి మండలంలోని లొంక కేసారం సర్పంచ్ ఎండి మంజూర్ తనయుడు డాక్టర్ ఎండీ మోయిన్ పాషా, కల్వచర్ల నుండి హైదరాబాద్ వెళ్తుండగా మంథని, పెద్దపల్లి ప్రధాన రహదారి వెంబడి మార్గమధ్యంలో రాఘవపూర్ ప్రధాన రహదారి వద్ద యాక్సిడెంట్ జరిగి రోడ్డు ప్రక్కన తీవ్ర గాయాలతో పడి ఉన్న వ్యక్తులను గమనించి వారి వద్దకు వెళ్లి వాళ్లకు మంచినీళ్లు తాగించి జరిగిన సంఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకుని అంబులెన్స్ కు ఫోన్ చేసి వారిని హాస్పిటల్ కు పంపించి మానవత్వం చాటుకున్నాడు. విషయం తెలుసుకున్న స్థానికులు డాక్టర్ ఎండి మోయిన్ పాషా పట్ల హర్షం వ్యక్తం చేశారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ



నవతెలంగాణ - కోనరావుపేట

రాజన్న సిరిసిల్లా జిల్లా కోన రావుపేట మండలం నిమ్మపల్లిలో జెడ్పీ నిధులతో చేపట్టిన బాత్ రూమ్ గది నిర్మాణానికి జెడ్పీచైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు భూమి పూజ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ రూ.6లక్షల జెడ్పీ నిధులతో చర్చి సమాధుల స్థలంలో ఈ నిర్మాణాలు చేపట్టినట్టు మాజీ ఉపసర్పంచు పుడూరి ప్రవీణ్ కుమార్ తెలిపారు. నిధులు కేటాయించిన జెడ్పీ చైర్సన్ అరుణకు పుడూరి ప్రవీణ్ కుమార్, చర్చి పాస్టర్ బాడీగా సోమయ్య,జయ లక్ష్మిలు కృతజ్ఞతలు తెలిపారు.

కెకె మహేందర్ రెడ్డిని విమర్శించడం సమంజసం కాదు



నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్

కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కెకె మహేందర్ రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు వ్యక్తిగతంగా విమర్శించడం సమాంజసం కాదని కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ, జిల్లా చేనేత సెల్ అధ్యక్షుడు గోన ఎల్లప్ప అన్నారు. సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను కేకే మహేందర్ రెడ్డి లేవనెత్తితే బీఆర్ఎస్ నాయకులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ ఆయనని వ్యక్తిగతంగా విమర్శించడం సరికాదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నెలరోజులు కూడా పూర్తి కాలేదన్నారు. 100రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయంతో ప్రజల అభిప్రాయాన్ని తీసుకోకుండా ఏడుగ్రామాలను మున్సిపల్‌లో కలపడంతో, ఆయా ప్రజలు ఉపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పుడు ఆ పార్టీ నాయకులే గ్రామపంచాయతీలుగా మారుస్తామని తీర్మానం చేయడం ఏంటని ప్రశ్నించారు. సిరిసిల్లలో బతుకమ్మ చీరలతో కొంతమందికే లబ్ది చేకూరిందన్నారు. బీఆర్ఎస్ నాయకులు వ్యక్తిగత విమర్శలను మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కన్న వెంకటస్వామి,మార్గం లక్ష్మణ్,గురిజాల లక్ష్మీపతి కారంపూడి రవి,సామల శ్రీనివాస్,గాజుల విద్యాసాగర్ ఆకు బత్తిని లక్ష్మణ్, మార్గం లక్ష్మణ్,దొంత రవి, కొక్కుల రాజు,అన్నల్దాస్ భాను,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ - బోయినిపల్లి

మండల వ్యాప్తంగా ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. సోమవారం నిలోజిపల్లి గ్రామంలో కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కుస రవీందర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.

క్రైస్తవుల సంక్షేమం కోసం కృషి చేస్తా

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



చర్చిలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ఆది శ్రీనివాస్..

నవతెలంగాణ - రుద్రంగి

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని క్రైస్తవులతో కలిసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఈ సందర్భంగా చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం క్రైస్తవులతో కలిసి కేక్ కాట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.తన గెలుపు కోసం చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఫాస్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. క్రైస్తవులకు ఎటువంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకవస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అన్ని వర్గాల ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆ యేసు ప్రభువు దీవెనలు ప్రజాలందరిపై ఉండాలని కోరుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మండల అధ్యక్షుడు జోసెఫ్ ఫస్టార్, అహరోన్ ఫస్టార్, సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఇప్ప మహేష్,వర్డ్ మెంబర్లు,మడిశెట్టి అభిలాష్,గంధం మనోజ్,గుగ్గిళ్ల వెంకటేష్, తర్రె లింగం,నాయకులు కట్కూరి దాసు, దేశావేణి భూమేష్, దయ్యాల శ్రీనివాస్, ఎర్రం అరవింద్, పుదారి మహిపాల్, పల్లికొండ వినయ్, వోద్యరపు ఆనంద్ పాల్గొన్నారు.



చర్చిలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ప్రజల చెంతకే పాలన

నవతెలంగాణ - కొనరావుపేట

కొత్త సంవత్సరం-కొత్త ప్రభుత్వం సుద్దాల గ్రామ ప్రజలతోపాటు రాష్ట్ర ప్రజలందరికీ శుభపరిణామం అని,ప్రజల సంక్షేమ, అభివృద్ధి పనుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకు ప్రజా పాలనకు శ్రీకారం చుట్టిందని, ఈ కొత్త సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని పాస్టర్ స్వామిదాసు ప్రార్థన మందిరంలో కొత్త సంవత్సర వేడుకల్లో మాజీ ఎంపీపీ కచకాయల ఎల్లయ్య,మాజీ సర్పంచ్ బాల్ రెడ్డిలతో కలసి వేడుకల్లో పాల్గొన్నారు. చర్చ్‌లో కేక్ కట్ చేసి అందరికి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాస్టర్ స్వామిదాసు,సంఘ పెద్దలు ఆది శ్రీనివాస్ కు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం కొనరావుపేట ఎస్ఐ ఆంజనేయులు, ఆది శ్రీనివాస్‌కు కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు కచ్చకాయల ఎల్లయ్య మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజు జిల్లా కాంగ్రెస్ నాయకులు చేపూరి గంగాధర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, నీరటి సురేష్, దొబ్బల మహేష్, విజయ్, నాగరాజు, బైరగొని నందు గౌడ్, సాసర్ల రాజు, సంజీవ్, సుధాకర్, స్వామి పాల్గొన్నారు.

అర్హత ఉన్నా.. అందని సక్షేమం

ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపికలో అర్హులకు అన్యాయం జరుగుతోంది. ఏ నిబంధనల ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారో వారికి అర్థం కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అర్హత నిబంధనలను అధికారులను అడిగినా వారు సరైన సమాధానం ఇవ్వడం లేదు. అన్ని సంక్షేమ పథకాల్లో ఇదే విధానం కొనసాగుతోంది. దీంతో దరఖాస్తులు కోరినప్పడల్లా అర్హులు అర్జీలు పెడుతూనే ఉన్నారు. ఫలితంగా వారు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బంది పడుతున్నారు.

- నవతెలంగాణ, రామగుండం

అర్హులకు అందని ఫథకాలు

- రెండు సార్లు ఎంపికైనా అందని డబుల్ ఇళ్లు
- 360డిగ్రీ పేరుమీద పలు దరఖాస్తుల తిరస్కరణ
- గతంలో ఎంపికకు సమగ్ర సర్వేనే ఆధారం
- ప్రస్తుత ఆర్థిక స్థితులను పరిశీలించాలని అర్హుల విజ్ఞప్తి



నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లు

రామగుండం నియోజకవర్గంలో 2017 నుంచి డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీ కోసం ప్రభుత్వం దరఖాస్తుల ప్రక్రియ చేపట్టడం అది అర్ధంతరంగా నిలిచిపోవడం కొనసాగుతోంది. దీంతో స్థానికులు పదుల సార్లు దరఖాస్తు చేసుకోవడం అధికారులు, కార్యాలయాల చుట్టు తిరగడం పరిపాటిగా మారింది. 2017లో ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ డబుల్ ఇళ్ల అర్హులను గుర్తించి డ్రా పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేశారు. 2018 ఎన్నికల్లో సోమారపు సత్యనారయణ ఓడిపోగా ఇళ్ల పంపిణీ నిలిచిపోయింది. ఆ ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యే కోరుకుంటి చందర్ ఇండ్ల పంపిణీ కోసం 2023 మే నెలలో తిరిగి దరఖాస్తుల ప్రక్రియ చేపట్టారు. 2017 లబ్ధిదారుల జాబితాలో ఉన్న వాళ్లంతా తిరిగి దరఖాస్తు చేసుకున్నారు. 2023లో ఎంపిక జాబితాలో పాత లబ్ధిదారుల పేర్ల గల్లంతయ్యాయి. దీంతో గతంలో ఎంపికైన లబ్ధిదారులు ఆందోళనకు దిగారు. తమ పేర్లు ఎందుకు తొలగించారని అధికారులను ప్రశ్నించినా లాభం లేకపోంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ పార్టీ ఇచ్చిన హామీల మేరకు తిరిగి దరఖాస్తుల సేకరణ ప్రక్రియ చేపట్టింది. దీంతో గత 2 సార్లు ఎంపికైన లబ్ధిదారుల పేర్ల ఉంటాయో లేదో నన్న సందేహం వారిలో నెలకొంది. దీనిపై సంబంధిత అధికారులను సంప్రదించినా వారు ఎలాంటి స్పష్టత ఇవ్వడం లేదు.

తిరస్కరణకు కారణం..!

గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ చేసేందుకు దరఖాస్తు ప్రక్రియ చేపట్టగా వేలల్లో అర్జీలు వచ్చాయి. రామగుండం మండలంలో 630 ఇళ్లకు గాను 6 వేల పైగా అర్హులను అధికారులు గుర్తించారు. మిగితా వాటిలో చాలా వరకు 360ళీ డిగ్రీ పద్ధతిన తిరస్కరించారు. దీనిపై రెవెన్యూ అధికారులను సంప్రదించగా పున్ణ పరిశీలన చేస్తామని చెప్పినా ఫలితం లేదు. చివరకు లబ్ధిదారుత ఎంపిక పారదర్శకంగా జరిగిందని అధికారులు చేతులు దులుపుకున్నారు. దీంతో అర్హులకు నిరాశే ఎదురైంది. దరఖాస్తుదారులు 360డిగ్రీ కోణంలో ఉండడమే వారి అనర్హతకు కారణమని అధికారులు రికార్డుల్లో పేర్కొన్నారు.

360డిగ్రీ అంటే..

తెలంగాణ రాష్ట్ర అవతరణ జరిగిన తర్వాత అప్పటి ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే పేరుతో జనగణనన, ఆస్తులు, వాహన, భూములు, ఉపాధి స్థితిగతులు ఇతర వివరాలను సేకరించింది. ఆ వివరాలన్నంటినీ ఆధార్ కార్డుకు అనుసంధాన చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేసింది. ఈ ప్రక్రియలో ప్రభుత్వ అనుబంధ సంస్థల్లో ఉద్యోగాలు చేసిన వారిని, వారి కుటుంబ సభ్యులను 360ళీ కోణం అనే నిబంధన కాలంలో అధికారులు నమోదు చేశారు. ఈ 360ళీ కోణంలో ఉన్న వారు ప్రభుత్వ పథకాలకు అనర్హులని అప్పటి ప్రభుత్వం అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది.

అర్హులకు అన్యాయం..

2014 నుంచి సంక్షేమ పథకాల ఎంపికకు అధికారులు సమగ్ర సర్వే వివరాలనే ఆధారంగా చేసుకుంటున్నారు. కానీ 2014 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో అనేక మార్పులు జరిగాయి. ఈ పదేళ్ల కాలంలో ఉద్యోగాలుగా ఉన్న చాలా మంది విరమణ పొందారు. వారి పిల్లలు కొంతమంది వివిధ ఉద్యోగాల్లో స్థిరపడినా చాలా మంది నిరుద్యోగులుగా మిగిలిపోయారు. మరి కొందరు చిన్నాచితక పనులు చేసుకుంటున్నారు. వీరు ప్రస్తుతం ప్రభుత్వ పథకాలకు అర్హులైనా, ఇప్పటికీ వారి పేర్లు సమగ్ర సర్వే రికార్డుల మేరకు 360ళీ కోణంలో ఉండడతో పథకాలకు అనర్హులుగా మిగిలిపోతున్నారు. సమగ్ర సర్వే ఆధారంగా కాకుండా మారిన ప్రస్తుత ఆర్థిక స్థితిగతులపై లబ్ధిదారుల ఎంపిక జరగాలని వారు కోరుతున్నారు.

గత ఆస్తులు ఇప్పుడు లేకున్నా అనర్హత..

రామగుండం కార్పొరేషన్ పరిధిలో డబుల్ బెడ్ రూం ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్న ఒకరి అర్జీని అధికారులు తిరస్కరించారు. ఆ వ్యక్తి దీనిపై కారణాలను కోరగా తను ఒక లారీకి ఓనర్‌గా ఉండడంతో ఆ దరఖాస్తును తిరస్కరించినట్లు అధికారులు వెల్లడించారు. 2014 సమగ్ర సర్వే సమయంలో తనకు లారీ ఉండేదని ప్రస్తుతం నష్టాల పాలై అప్పుల కారణంగా లారీని అమ్మేసి కూలి పనులు చేసుకుంటానని అధికారులు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. 360డిగ్రీ అనే కోణంలోనే ఆ దరఖాస్తును తరిస్కరించినట్లు అధికారులు రికార్డుల్లో నమోదు చేశారు. సమగ్ర సర్వే ఆధారంగా కాకుండా ప్రస్తుత స్థితిగతుల ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక జరగాలని ఆ బాధితుడు వేడుకుంటున్నాడు.

ఉద్యోగం లేకపోయినా..

2014లో సింగరేణి కార్మికుడి కొడుకుగా ఉన్న వ్యక్తి ఇప్పుడు పెళ్లి చేసుకొని సొంత కుటుంబాన్ని ఏర్పరచుకున్నాడు. ప్రైవేటు ఉద్యోగంతో ఉపాధి పొందుతున్నాడు. తండ్రి కూడా 8 ఏళ్ల క్రితమే ఉద్యోగ విరమణ పొందాడు. ప్రైవేటు ఉద్యోగిగా డబుల్ బెడ్‌రూం ఇంటి కోసం దరఖాస్తు చేసుకోగా ఆ దరఖాస్తు 360ళీ అనే కోణంలో తిరస్కరణకు గురైంది. సమగ్ర సర్వే, ఆధార్ వివరాల మేరకు లబ్ధిదారులను ఎంపిక చేస్తున్న అధికారులు ఆ వివరాలను ఆధునికీకరించాలని పలువురు బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు. భవిష్యత్‌లో పథకాల ఎంపికకు చేపట్టే విధివిధానాలపై రామగుండం తహసీల్దార్ వివరణ కోరేందుకు పలుసార్లు ఫోన్ చేసినా ఆయన స్పందించ లేదు.

కేజీబీవీలో నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్

సిరిసిల్ల మున్సిపల్ పరిధి పెద్దూరులోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం నూతన సంవత్సర 2024 వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడుతూ కష్టపడి చదివి ఉన్నత స్థానానికి ఎదగాలని అన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రధానోపాధ్యాయురాలు , ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



అనారోగ్యంతో జవాను మృతి

నవతెలంగాణ - బోయినిపల్లి



బోయినిపల్లి మండలంలోని జగ్గారావు పల్లికి గ్రామానికి చెందిన జవాను చాడ శివ కృష్ణ రెడ్డి మతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం 2020లో ఆర్మీ ఉద్యోగంలో చేరాడు. రాజస్థాన్ సరిహద్దుల్లో ఉద్యోగం చేస్తున్నాడు. ఇటీవల ప్రమాదవశాత్తు బాత్రూమ్‌లో కాలు జారీ పడడంతో తలకు తీవ్ర గాయమైంది. ఆర్మీ అధికారులు రాజస్థాన్ హాస్పిటల్‌లో చికిత్స చేపించారు. పరిస్థితి విషమించడంతో సోమవారం మృతి చెందినట్టు తెలిపారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు రాజస్థాన్‌కు తరలి వెళ్లారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో నూతన సంవత్సర వేడుకలు

- నూతన లక్ష్యాలను నిర్దేశించుకుని పనిచేయాలి
- రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి



కేక్ కట్ చేస్తున్న రామగుండం సీపీ

నవతెలంగాణ - గోదావరిఖని క్రైం

నూతన సంవత్సరం 2024 సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అధికారులతో కలిసి నూతన సంవత్సర వేడుకలను రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరీ సోమవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, సీపీ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గడిచిన సంవత్సరం పోలీసు శాఖలో ఎన్నో నూతన ఒడవడికలను, ఆధునాతన సాంకేతికతను అందించడమే కాకుండా సిబ్బంది యొక్క పూర్తి స్థాయి విధి నిర్వహణకు ఎంతో దోహద పడిందన్నారు. లా అండ్ ఆర్డర్ పోలీస్ అధికారులు నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలు చట్టపరిధిలో పరిష్కారం చేస్తూ ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉండే అవకాశం ఉంటుందని, బేసిక్ పోలీసింగ్ విధానాన్ని అవలంబిస్తూ ప్రజలకు మరింత చేరువ అవ్వాలని సూచించారు. ఈ నూతన సంవత్సరంలో కూడా అదేశైలిలో అధికారులు, సిబ్బంది వ్యక్తిగత, వృత్తిపరంగా నూతన లక్ష్యాలను నిర్దేశించుకుని పని చేయాలన్నారు. తరచూ ఒత్తిడితో కూడిన పరిస్థితుల్లో చేసే పనితో పాటు ఆరోగ్యం విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గత సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛ, ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికలు నిర్వహిండంలో కృషి చేసిన అధికారులను ప్రత్యేకంగా అభినందించి, క్యాష్ రివార్డ్‌లు అందించడం జరిగింది. అదేవిధంగా రాబోవు ఎలక్షన్లకు కూడా అధికారులు, సిబ్బంది సన్నద్ధంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి సుధీర్ కేకన్, ఏఆర్ అడిషనల్ డీసీపీ రియాజ్ హుల్ హక్, ఏసీపీలు తులా శ్రీనివాసరావు, ఎడ్ల మహేష్, తిరుపతిరెడ్డి, సదయ్య, మోహన్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, వెంకటేశ్వర్లు, ఏఆర్ ఏసిపిలు మల్లికార్జున్ సుందర్రావులు, పెద్దపెల్లి మంచిర్యాల జోన్ పరిధిలోని సీఐలు, ఎస్సైలు, సిసి మనోజ్ కుమార్, రామగుండం పోలీస్ కమిషనర్ రేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచ లింగం, సిబ్బంది పాల్గొన్నారు.

చర్చిలో నూతన సంవత్సర వేడుకలు



నవతెలంగాణ - చందుర్తి :

నూతన సంవత్సర సందర్భంగా మూడపల్లి చర్చి లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రార్థనలు చేసి చిన్నారులతో నత్యాలు జరిపించారు.ఒకరికి ఒకరు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ విప్‌కు మహిళల శుభాకాంక్షలు

నవతెలంగాణ - సిరిసిల్ల



ప్రభుత్వ ఆది శ్రీనివాస్‌ను కలిసిన మహిళా నేతలు

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను సోమవారం మహిళా నేతలు కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఆది శ్రీనివాస్ ఆయురారోగ్యాలతో ఉండాలని రాజరాజేశ్వర స్వామిని వేడుకుంటున్నామని, మహిళా నేతలు పేర్కొన్నారు. పూల మొక్కను ఆది శ్రీనివాస్‌కు అందజేశారు. జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కల్లూరి చందన అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎదురుగట్ల మమత జ్యోతి తడుక గంగాభవాని పాల్గొన్నారు.

రాజలక్ష్మికాలనీ ప్రారంభోత్సవం



ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ - గోదావరిఖని:

రామగుండం కార్పొరేషన్ పరిధిలో నూతన రాజలక్ష్మి కాలనీ ప్రారంభోత్సవం జరిగింది. మాజీ కౌన్సిలర్, సీనియర్ ప్రజా నాయకుడు గాజుల రాజమల్లు ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సరం వేళ సింగరేణి మెడికల్ కాలేజీ పక్కన నూతనంగా రాజ్యలక్ష్మి కాలనీ ఆవిష్కతమైంది. సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్పొరేషన్ పార్టీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ మహంకాళి స్వామి, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు సమక్షంలో రాజమల్లు దంపతులు, కాలనీవాసులు వేద మంత్రోచ్చరణలతో నూతన కాలనీ ప్రారంభోత్సవం సోమవారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ, కాలనీ అభివద్ధికి అన్ని విధాల సహకరిస్తామని మరింత అభివృద్ధికి కషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కలచర్ల కృష్ణవేణి, కాల్వ స్వరూప శ్రీనివాస్, సాగంటి శంకర్, దాతు శ్రీనివాస్, పులేందర్, ధూబాసి లలిత మల్లేష్, నాయకులు కాలనీవాసులు కచ్చకాయల సదానందం, గాజుల హరీష్, దబ్బేట శంకర్, ఉరవకొండ రమేష్, కె.పి రాజ్ కుమార్, శంకర్, రమేష్, సమ్మయ్య, రాజేందర్, బేబీ శ్రీనివాస్‌తో పాటు అధిక సంఖ్యలో కాలనీవాసులు మహిళలు పాల్గొన్నారు.

దళితుల ఆత్మగౌరవ పోరాటమే భీమ్ కోరేగావ్

- కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి
- ఘనంగా భీమ్ కోరేగావ్ విజయ దివాస్



కేక్ కట్ చేసి పంచుకుంటున్న నాయకులు

నవతెలంగాణ - గోదావరిఖని:

దశాబ్దాల తరబడి దళితులు సామాజికపరంగా ఎదుర్కొంటున్న వెలివేతకు వ్యతిరేకంగా చేసిన పోరాట ఫలితమే భీమ్ కోరేగావ్ విజయమని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం గోదావరిఖనిలోని రామగుండం మున్సిపల్ ఆఫీస్ ఎదుట గల డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు ఏర్పాటుచేసిన భీమ్ కోరేగాం విజయోత్సవ దినాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన మహంకాళి స్వామి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. 204 సంవత్సరాల క్రితం, మహారాష్ట్రలోని పూణేకు సమీపాన భీమా నది ఒడ్డున అగ్రవర్ణ అహంకార పూరితులైన 28 వేల పిష్వ బ్రాహ్మణులకు, 500 మంది మహర్ వీరుల ఆత్మ గౌరవం కోసం చేసిన పోరాటం దళితుల ఆత్మగౌరవానికి పెద్ద విజయమన్నారు. 28,000 వేల మంది పీశ్వ సైనికులను 500 మంది మహర్ సైనికులు ఓడించి విజయం సాధించారన్నారు. మహర్ సైనికులు చేసిన పోరాటంలో 22 మంది అమరులయ్యారని చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జీవించినంత కాలం ప్రతి జనవరి ఒకటో తేదీన భీమ్ కోరెగావ్‌లో విజయోత్సవ సభలు నిర్వహించే వారు, అమరులైన వారికి ఘన నివాళులర్పించేవారని తెలిపారు. ఆత్మగౌరవం కోసం దళితులు మహర్ కోరేగావ్ వీరులను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్లు కల్వల శిరీష సంజీవ్, దొంత శ్రీనివాస్, టిబిజికెఎస్ కేంద్ర కమిటీ సభ్యులు వడ్డపల్లి శంకర్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్టు బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైన రాజేష్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు అడుకపురం చంద్రమౌళి, జిల్లా కో కన్వీనర్ దుబాసి బొందయ్య, పోగుల రంగయ్య, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగరం రామస్వామి తదితరులున్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



నవతెలంగాణ - కొనరావుపేట

ప్రజా సంక్షేమమే తమ ధ్యేయమని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గం నాయకులు చెల్మెడి లక్ష్మీనరసింహారావు అన్నారు సోమవారం మండలంలోని నిమ్మపల్లి గ్రామంలో గుడ్ న్యూస్ బాప్టిస్ట్ చర్చ్, పాస్టర్ బి సోమయ్య జయలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర వేడుకలకు జిల్లా పరిషత్ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డితో కలిసి హాజరయ్యారు. జిల్లా పరిషత్ చైర్మన్ అరుణ మాట్లాడుతూ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు. కొనరావుపేట మండల మరింత అభివృద్ధికి తన వంతు పాత్ర పోషిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, కొనరావుపేట సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య సర్పంచులు కదిరే శ్రీనివాస్ మంతెన సంతోష్,ఉప సర్పంచ్ దొంతరవేణి శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు గోగు ప్రతాప్ రెడ్డి, పూడూరి ప్రవీణ్,పోకల సంతోష్, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో ప్రయాణించింది

- కాంగ్రెస్ పార్టీ హామీలన్ని నెరవేర్చాలి
- బీఆర్ఎస్‌కోసం శ్రమిస్తున్న వారికి సముచిత స్థానం
- రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్



నవతెలంగాణ - గోదావరిఖని: మాజీ సీఎం కేసీఆర్ 10ఏళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించిదని, ప్రతి ఇంటికి సంక్షేమం.. ప్రతి ముఖంలో ఆనందం నింపారని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ నిర్వహించారు. కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనోద్యమంలో రామగుండం ప్రాంత ప్రజలు సాగించిన పోరాటం చారిత్రాత్మకం అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధిలో దేశంలోని అగ్రభాగాన నిలిపారన్నారు.బీఆర్ఎస్ అభివద్ధి కోసం అహర్నిషలు కృషి చేస్తున్న పార్టీ శ్రేణులకు సముచిత స్థానం వస్తుందన్నారు. రాబోవు సర్పంచ్ ఎంపిటిసి, జడ్పీటీసీ కార్పొరేషన్ ఎన్నికల్లో అవకాశం వస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలన్నారు. ప్రజల పక్షాన ఉండి ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తామన్నారు. తాము ఎమ్మెల్యే రామగుండం నియోజకవర్గంలో మెడికల్ కళశాల, సబ్ రిజిస్టర్ కార్యాలయం, ఇండస్ట్రీయల్ పార్క్, సీనియర్ సివిల్ కోర్టు జడ్జి భవనం సాధించినట్టు వివరించారు. రామగుండం నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్మికులకు, కర్షకులకు, సకలజనుల అందరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్ ఇంజపురి పులిందర్, దొంత శ్రీనివాస్, దాతు శ్రీనివాస్, సాగంటి శంకర్, కల్వచర్ల కృష్ణ వేణి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోప్ప ఐలయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్ రావు, మాదాసు రామమూర్తి, తోడేటి శంకర్ గౌడ్, పర్లపల్లి రవి, చల్లగురుగుల మొగిళి, దాసరి ఎల్లయ్య, ముప్పిడి సత్యప్రసాద్, అచ్చె వేణు, నారాయణదాసు మారుతి, నూతి తిరుపతి, పిల్లి రమేష్, దొమ్మేటి వాసు, మేతుకు దేవరాజు, గుంపుల ఓదేలు యాదవ్, జక్కుల తిరుపతి, తోకల రమేష్, ఆడ్లూరి రాములు, గడ్డం నారాయణ, అమరేందర్, బెంద్రే నాగభూషణం గౌడ్, బండ రాజు, అల్లం అయులయ్య, ముద్దసాని సంధ్యా రెడ్డి, మేకల సరోజన, మల్లికాంబా, గుర్రం రమాదేవి, కొమురమ్మ తదితరులున్నారు.

సింగరేణి ఆర్జీ-1లో 95శాతం బొగ్గు ఉత్పత్తి

వివరాలను వెల్లడించిన జిఎం చింతల శ్రీనివాస్

నవతెలంగాణ - గోదావరిఖని:

సింగరేణి ఆర్జీ 1 నుంచి డిసెంబర్ నెలలో 4,04,500 టన్నులకు గాను 3,85,467 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి, 95శాతం బొగ్గు ఉత్పత్తి తీసినట్లు జిఎం చింతల శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన బొగ్గుఉత్పత్తి వివరాలను వెల్లడించారు. జిడికె 1, 3వ గని నుంచి 13,973 టన్నులు, జిడికె 2, 2ఎ గని నుంచి 19,418 టన్నులు, జిడికె 11వ గని నుంచి 57,690 టన్నులు జిడికె ఓసిపి 5 నుంచి 2,94,386 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసినట్లు వివరించారు. వార్షికంగా డిసెంబర్ ముగింపు వరకు 32,44,900 టన్నులకు గాను 30,38,313 టన్నులతో 94శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్లు చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్ఓటు జిఎం ఎం.రామ్ మోహన్, ఏరియా రామ్ మూర్తి, 11 గ్రూప్ ఏజెంట్ చిలక శ్రీనివాస్, 1 గ్రూప్ ఏజెంట్ బానోతు సైదులు, పర్సనల్ మేనేజర్ కిరణ్ కుమార్, ఓసీ 5 ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.చంద్ర శేఖర్, డీజీఎం ఫైనాన్స్ ధనలక్ష్మి బాయి, డీజీఎం సివిల్ నాగేశ్వర్ రావు, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, డీజీఎం ఏరియా వర్క్ షాప్ మదన్ మోహన్, ఆడిట్ అధికారి రాజం, ఏజీఎం ఐఈడి ఆంజనేయులు, సర్వే అధికారి పి.ప్రభాకర్, ఎస్టేట్ మేనేజర్ బాల సుబ్రమణ్యం, డివైసిఎంఓ కిరణ్ రాజ్ కుమార్, పర్చేస్ అధికారి శ్రీనివాస్, ఫారెస్ట్ అధికారి అభిలాష్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరా రెడ్డి, సీనియర్ పిఓలు బంగారు సారంగ పాణి, శ్రావణ్, హనుమంత్ రావు తదితరులున్నారు.

సింగరేణి ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



నవతెలంగాణ - గోదావరిఖని:

నూతన సంవత్సరం 2024ను పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 1 జీఎం కార్యాలయంలో సోమవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్జీ 1 జీఎం చింతల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా ఆర్జీ 1 ఏరియాలోని అధికారులు, జీఎం ఆఫీస్ సిబ్బంది, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, కంపెనీ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని జీఎం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జీఎం సేఫ్టీ ఆర్జీ రీజియన్ సాంబయ్య, జీఎం క్వాలిటీ ఆర్జీ రీజియన్ కె వి రావు, ఎస్ఓటు జీఎం రామ్ మోహన్, ఫైనాన్స్ డిజియం ధనలక్ష్మి బాయి, ఏరియా ఇంజనీర్ రామ్ మూర్తి, 11వ గ్రూప్ ఏజెంట్ చిలక శ్రీనివాస్, 1వ గ్రూప్ ఏజెంట్ బానోతు సైదులు, ఓసీ 5 ప్రాజెక్టు ఆఫీసర్ కె.చంద్ర శేఖర్, డీజీఎం సివిల్ నాగేశ్వర్ రావు, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ కిరణ్ కుమార్ బాబు, డీజీఎం ఏరియా వర్క్ షాప్ మధన్ మోహన్, ఆడిట్ అధికారి రాజం, ఏజీఎం ఐఈడి ఆంజనేయులు, సర్వే అధికారి పి.ప్రభాకర్, ఎస్టేట్ మేనేజర్ బాల సుబ్రమణ్యం, డివైసిఎంఓ కిరణ్ రాజ్ కుమార్, పర్చేస్ అధికారి శ్రీనివాస్, ఫారెస్ట్ అధికారి అభిలాష్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరా రెడ్డి, సీనియర్ పిఓలు బంగారు సారంగ పాణి, శ్రావణ్ కుమార్, ఇతర అధికారులున్నారు.

ఆర్జి-3 ఏరియా ఉత్పత్తి 95 శాతం

అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఉత్పత్తి 102 శాతం



నవతెలంగాణ - రామగిరి : సోమవారం సెంటినరీ కాలనీలోని రామగిరి అతిథి గృహంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో డిసెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను ఆర్జి-3 ఏరియా జిఎం ఎస్ సుధాకరరావు, ఏపీఏ జీఎం కె వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్జి-3 ఏరియా జిఎం ఎస్ సుధాకరరావు మాట్లాడుతూ డిసెంబర్ నెలలో ఆర్జి-3 ఏరియాకు నిర్దేశించిన 5.60 లక్షల టన్నులకు గాను 5.32 లక్షల టన్నులు అనగా 95 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు 85 శాతం మట్టి తీయడం అలగే 8.01 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. ఓసిపి-2 ఉపరితల గని భవిష్యత్తు కోసం చేపట్టినటువంటి భూ సేకరణ ప్రక్రియలో భాగంగా సంబంధిత గ్రామాల ప్రజలు సహకరించాలన్నారు. వారికి చట్ట ప్రకారం రావాల్సిన ఆర్ అండ్ ఆర్ ఇవ్వడంకోసం సంస్థ యాజమాన్యం కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జిఎం కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, డిసెంబర్ నెలలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాకు నిర్దేశించిన 1.50 లక్షల టన్నులకుగాను 1.53 లక్షల టన్నులు అనగా 102 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు 1.50 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో నిర్దేశించిన లక్ష్యాలకనుగుణంగా పని చేయడానికి కృషి చేస్తామన్నారు. 2023లో అందరము కలసి కట్టుగా భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించు కుందామని, అదేవిధంగా ఈ నూతన సంత్సరములో కూడా భద్రతతో నిర్దేశించిన లక్ష్యాలను సాధించు కోవాలని అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు జీఎంలు తెలిపారు. ఈ కార్యక్రమములో ఏరియా ఇంజినీర్ పి ఎలీషా, ఎస్వోటు జీఎం జి రఘుపతి, ఏజీఎం(ఫైనాన్స్) పి శ్రీనివాసులు, ప్రాజెక్ట్ అధికారులు ఎస్ రాధ కృష్ణ, కె.రాజేందర్, ఎన్ రమేశ్,డిజిఎం(ఐఈ) కె చంద్రశేఖర్, సివిల్ డిజిఎం పద్మ రాజు, పర్సనల్ మేనేజర్ ఎం రవీందర్ రెడ్డి,డీవైపిఎం గుర్రం శ్రీహరి లతో పాటు ఇతర, అధికారులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జిఎంలు ఆర్జీ-3, ఏపిఏ

నవతెలంగాణ - రామగిరి :



నూతన సంవత్సరం సందర్భంగా ఆర్జీ 3 ఏరియాలోని అడ్రియాల లాంగ్ వాల్ గని ఆవరణతో పాటు ఏరియా జిఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమాలలో జిఎంలు ఎం సుధాకర్ రావు కె వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ అధికారి కె. నాగేశ్వరరావు లు కేకులను కట్ చేసి అధికారులకు, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.సందర్భంగా సింగరేణి దినోత్సవ వేడుకల్లో ఉత్తమ అధికారిగా ఎంపికై నటువంటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి మహేష్ తోపాటు, ఏఎల్ పి గనిలో గత 13 సంవత్సరాలుగా వివిధ హెూదాల్లో విధులు నిర్వహిస్తూ ఎఎస్ఎన్ న్యూమెరికల్ మోడలింగ్ టెక్నాలజీ తో పాటు ఫీల్డ్ మానిటరింగ్ కన్వర్జెన్సీ డేటాను ఉపయోగించి గేట్ రోడ్డు స్పెషాలిటీ విశ్లేషణ మీద పీ హెచ్ డి పట్టాను అందుకున్న అడిషనల్ మేనేజర్ కె శ్రీకాంత్ లను శాలువాతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఇంజనీర్ టి రఘురాం, ఎస్ఓఎంలు కె జనార్ధన్, కె తిరుపతి, సేఫ్టీ ఆఫీసర్ ఎం. రమేష్, ఫిట్ ఇంజనీర్ కెపి జె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజా పాలన వార్డు సభలు

నవతెలంగాణ - గోదావరిఖని:



ప్రజా పాలన వార్డు సభలు మంగళ వారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 25, 26 ,27,28 డివిజన్లలో , మధ్యాహ్నం 2 గంటల నుండి 6 గంటల వరకు 30, 31, 32 డివిజన్లలో నిర్వహించడం జరుగుతుందని రామగుండం నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కమిషనర్ సిహెచ్ నాగేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 3వ తేదీన 38వ డివిజన్‌లో నిర్వహించవలసిన ప్రజా పాలన వార్డు సభను పరిపాలనా కారణాల రీత్యా 5వ తేదీ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాబట్టి ప్రజలు గమనించి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

యాదవ పాత్రికేయులకు ఘన సన్మానం



నవతెలంగాణ - గోదావరిఖని:

యాదవ జర్నలిస్టులను యాదవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుంపుల ఓదెల యాదవ్, ఎన్టిపిసి అధ్యక్షులు గుర్రాల మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులు శీలం కొమురయ్య యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం గోదావరిఖనిలో ఘనంగా సన్మానించారు. నూతనంగా ప్రెస్ క్లబ్ కార్యవర్గ కమిటీలో చోటు దక్కించుకున్న యాదవ జర్నలిస్టులు మామిడి సత్యనారాయణ, ఆవుల కష్ణ, పెగడ కుమార్, మిక్కిలి నేని శ్రీనివాస్, చాటబోయిన శ్రీనివాస్‌లకు శాలువాలు కప్పి, పూలబొకే అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో ఆవుల రాజేష్, తమ్మనైన సత్యనారాయణ, బండారి రమేష్, అరవింద్, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కొండగట్టులో ప్రభుత్వ విప్‌ల పూజలు

నవతెలంగాణ - మల్యాల




మండలంలోని కొండగట్టు అంజనేయ స్వామి దేవస్థానంలో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, అడ్లూరి లక్ష్మణ్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికగా, స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సునీల్, అర్చకులు పాల్గొన్నారు.

లోక బాపురెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - కథలాపూర్

కథలాపూర్ మండల కేంద్రంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి పుట్టినరోజు వేడుకలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్ధినేని నాగేశ్వర్‌రావు, నాయకులు కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కథలాపూర్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గుండారపు సౌజన్యగంగాధర్, పాక్స్ వైస్‌చైర్మన్ మిట్టపెల్లి లక్ష్మి గంగారెడ్డి, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు మిట్టపెల్లి గంగారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సోమా దేవేందర్, సర్పంచ్ గజ్జెల స్వామి, ఎంపీటీసీ కొండా ఆంజనేయులు, ఎంపీటీసీ మల్యాల రమేష్, కో ఆప్షన్ సభ్యులు ఎండీ.రఫీ, చీటి విద్యసాగర్‌రావు, కల్లెడ శంకర్, పుండ్ర జనార్దన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు పలువురి శుభాకాంక్షలు



నవతెలంగాణ - సారంగాపూర్

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను సోమవారం ఎస్‌కెఎస్‌ఆర్ వాకర్ ఆసోసియేషన్ అధ్యక్షుడు ఎర్ర నర్సయ్య ఆధ్వర్యంలో సభ్యులంతా క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో గౌరవాధ్యక్షుడు అత్తినేని శంకర్, కుర్ర కృష్ణ, ప్రధాన కార్యదర్శి పరంధాములు, కోశాధికారి ఎంబారి శ్రీనివాస్, సభ్యులు ఉన్నారు.

విద్యార్థి చదువుకు ఆర్థిక సాయం



నవతెలంగాణ - ధర్మపురి

ధర్మపురి మండల పరిధిలోని దోనూర్ గ్రామానికి చెందిన పేద విద్యార్థిని మంత్రి అంజలికి శాతవాహన విశ్వవిద్యాలయంలో ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీలో సీట్ వచ్చింది. ప్రతి సంవత్సరం 40వేల రూపాయలు ఫీజు కట్టవలసి ఉండగా ఆర్థిక ఇబ్బందులు ఉన్న విషయం తెలుసుకున్న ధర్మపురికి చెందిన వైటీం సభ్యులు ఇతర దాతల సహకారంతో 40వేల రూపాయలు మంత్రి అంజలికి అందజేశారు. కార్యక్రమంలో వై టీమ్ కన్వీనర్ డాక్టర్ గొల్లపెల్లి గణేశ్, సభ్యులు పెండ్యాల సంజీవ్, జన్మంచి వంశీకృష్ణ, దోనూర్ పాఠశాల ఉపాధ్యాయురాలు ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

నాయకులకు శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థులు



నవతెలంగాణ - జగిత్యాల టౌన్

జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీకి చెందిన విద్యార్థులు నూతన సంవత్సరం పురస్కరించుకుని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతను కలిసి వారు తయారు చేసిన గ్రీటింగ్ కార్డ్స్ ను అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. వారు స్వీట్స్ పంచి బాగా చదువుకోవాలని విద్యార్థులకి సలహాలు ఇచ్చి ఆశీర్వదించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు..



నవతెలంగాణ - కథలాపూర్

మహిళా కాంగ్రెస్ కథలాపూర్ మండల అధ్యక్షురాలు, పోతారం ఎంపీటీసీ పులి శిరీష సోమవారం వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మండలంలోని పలు సమస్యలను తెలుపగా సానుకూలంగా స్పందించారని తెలిపారు. కాంగ్రెస్ జిల్లా నాయకుడు పులి హరిప్రసాద్, మండల వైస్ ప్రెసిడెంట్ రవి తదితరులు ఎమ్మెల్యేను కలిసారు.

కళ్యాణి ఇ టెక్నో స్కూల్ ప్రారంభించిన విప్

నవతెలంగాణ - బుగ్గారం



బుగ్గారం మండల కేంద్రంలోని కళ్యాణి ఇ టెక్నో స్కూల్ ఐఐటి బ్రాంచ్‌ను ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దూడ జీవన్, కరస్పాండెంట్ అబ్దుల్ రహమాన్, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దనవేని శంకర్, నగునూరి నర్సగౌడ్, సిగిరీ అంజిత్ కుమార్, కోడిమ్యాల రాజన్న, తాడేపు లింగన్న, నక్క శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ పునరుద్ధరణకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

నవతెలంగాణ - జగిత్యాల టౌన్



ఉద్యోగ విరమణ అనంతరం వృద్ధాప్యంలో భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని అందులో పాత పెన్షన్ విధానం పునరుద్ధరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఇందిరా భవన్‌లో తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అవిష్కరించి మాట్లాడారు. సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్, జిల్లా కోశాధికారి గొల్లపల్లి మహేష్‌గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వీరబత్తిని శ్రీనివాస్, సందుపట్ల రమేష్, బండారి సతీష్, కొణతం నగేష్, కేశెట్టి నవీన్, అనుమాండ్ల నరేందర్, నాంపల్లి హరికష్ణ, కొత్త వంశీ, గుండా శ్రావణ్,భక్తుల రమేష్, సిర్ర శ్రీనివాస్, ఏగ్యారపు వెంకటేష్ పాల్గొన్నారు.

సీనియర్ సిటీజన్స్ సమాజ మార్గదర్శకులు

జగిత్యాల కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

నవతెలంగాణ - జగిత్యాల టౌన్



సీనియర్ సిటీజన్స్ సమాజ మార్గదర్శకులని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్, పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖల ప్రతినిధులు అ సంఘాల రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సరం సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజన్స్, పెన్షనర్స్ అసోసియేషన్ 2024 క్యాలెండర్‌లను కలెక్టర్ ఆవిష్కరించారు. ట్రెసా జిల్లా అధ్యక్షుడు ఎండి.వకీల్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్, పెన్షనర్స్ జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్, కరుణ, తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ - బుగ్గారం

బుగ్గారం మండల కేంద్రానికి చెందిన కప్పల సంతోష్ తండ్రి కప్పల పోశన్న కొన్ని సంవత్సరాలుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మంచానికే పరిమితమయ్యాడు. కుటుంబానికి చేదోడువాదోడుగా ఉండాలనే సంకల్పంతో సంతోష్ పదో తరగతి మిత్రులంతా కలిసి 33వేల రూపాయలను, సామాజిక సేవకుడు భారతపు గంగాధర్ 2500 రూపాయలను నూతన సంవత్సరం సందర్భంగా అందజేసారు. కార్యక్రమంలో పోలంపల్లి తిరుపతి, కేతి రాజేందర్, కాండ్లే అనిల్, చల్ల నరేష్, విలాసాగరపు సాయిరాం, కొడిమ్యాల రాకేష్ పాల్గొన్నారు.

ఆహారం వృథా చేయొద్దు..



ఆహారం పంపిణీ చేస్తున్న ఆదర్శ సోల్జర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్

నవతెలంగాణ - కోరుట్ల

ఆహారాన్ని వృథా చేయొద్దని ఆదర్శ సోల్జర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు నావనంది రమేష్ అన్నారు. మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన నవీన్ కుమారు ఫంక్షన్‌లో మిగిలిన ఆహారాన్ని ఆదర్శ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నావనంది రమేష్ పట్టణంలోని పేద వారికి పంచిపెట్టారు. ఆకలితో ఉన్న వారికి కడుపు నింపడం ఎంతో సంతృప్తి నిస్తుందని నవీన్‌కు కృతజ్ఞతలు తెలిపాడు. కార్యక్రమంలో కోరుట్ల తైక్వాండో క్లబ్ స్టూడెంట్‌లు పాల్గొన్నారు.

ఆర్టీసీ అధికారుల నూతన సంవత్సర వేడుకలు



నవతెలంగాణ - కరీంనగర్ రూరల్

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బస్టాండ్ ఆవరణలోని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్స్ ఎస్.భూపతిరెడ్డి (ఆపరేషన్), కేక్ కట్ చేశారు. ఈ వేడుకల్లో అధికారులు ఎం.సత్యనారాయణ, ఎం.చంద్రయ్య, సీహెచ్.వెంకటేశ్వర్లు, రజినికృష్ణ, కరీంనగర్ 1, 2 డిపో మేనేజర్లు మల్లేశం, మల్లయ్య, సదాశివ, బస్‌స్టాండ్ అసిస్టెంట్ మేనేజర్ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నూతన సంవత్సరం వేడుకలు

జగిత్యాల జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్



నవతెలంగాణ - జగిత్యాల టౌన్

జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సరం వేడుకలు ప్రశాంతంగా జరిగాయని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసినట్టు చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, త్రిబుల్ రైడింగ్, అతివేగం, అజాగ్రత్తగా వాహనాలు నడిపిన పలు వాహనాలను గుర్తించామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆదివారం రాత్రి నిర్వహించిన డ్రంక్‌అండ్‌డ్రైవ్‌లో 60మందిని పట్టుకున్నట్టు చెప్పారు. అనంతరం వారికి కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుంటామన్నారు.

వీవీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ప్రశాంత్

నవతెలంగాణ - రామడుగు



బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువనాయకుడు, రామడుగు సింగిల్విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావును చొప్పదండి నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్, రామడుగు మండల యూత్ అధ్యక్షుడు ఆరెపల్లి ప్రశాంత్ సోమవారం కలిసారు. పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశాడు. ఆయన వెంట నాయకులు లంక శ్రీనివాస్, సీపల్లి శ్రావణ్ కుమార్ ఉన్నారు.

కాపు సంఘం అధ్యక్షుడిగా కోల ప్రభాకర్



నవతెలంగాణ - గంగాధర : గంగాధర మండలం మల్లాపూర్ గ్రామ కాపు సంఘం అధ్యక్షుడిగా కోల ప్రభాకర్ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఉపాధ్యక్షుడిగా కోల మైపాల్, ప్రధాన కార్యదర్శిగా పడిదపెల్లి మల్లేశం, కార్యదర్శిగా హరీష్, కోశాధికారిగా అజయ్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ కాపుల సమస్యల సాధనకు కృషి చేస్తానని అన్నారు.

5లక్షల ప్రమాద బీమా హర్షణీయం

జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మల్యాల సుజిత్ కుమార్



నవతెలంగాణ-కరీంనగర్ : ఆటో డ్రైవర్స్, హెూమ్ గార్డ్స్, వర్కింగ్ జర్నలిస్ట్స్, గిగ్, ప్లాట్ ఫారం కార్మికులకు రూ.5లక్షల ప్రమాద బీమా కల్పించడం హర్షణీయమని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మల్యాల సుజిత్ కుమార్ అన్నారు. సామాజిక భద్రతా పథకం కోసం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పథకం అమలుకు కృషి చేసిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి కృతజ్ఞతలు తెలుపుతూ కరీంనగర్ బస్టాండ్ చౌరస్తా వద్ద ఆటో డ్రైవర్లు, హెూమ్ గార్డ్స్, ప్లాటుఫారం వర్కర్స్‌కు సుజిత్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు మిఠాయిలు పంచుతూ సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, నాయకులు పులి అంజనేయులు, కంకణాల అనిల్, మెతుకు కాంతయ్య, శ్యామ్ సుందర్, ధన్నా సింగ్, పొన్నం మధు, పోరండ్ల రమేష్, విద్యాసాగర్, జ్యోతి రెడ్డి, ప్రసాద్, జీవన్, గంగుల దిలీప్, జేరిపోతుల వాసు, భరత్, అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవకు హోదా ఒక మార్గం

పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



నవతెలంగాణ - సారంగాపూర్

సమాజ సేవకు హోదా ఒక మార్గమని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. ఎస్‌కెఎస్‌ఆర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్ర నర్సయ్య ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులంతా సోమవారం ఇందిరా భవన్‌లో జీవన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందుకున్న జీవన్ రెడ్డి సైతం సభ్యులందరికీ పేరుపేరునా శుభాకాంక్షలు తెలిపారు. గౌరవ అధ్యక్షుడు అత్తినేని శంకర్, కుర్ర కృష్ణ, ప్రధాన కార్యదర్శి పరంధాములు, కోశాధికారి ఎంబరి శ్రీనివాస్ అసోసియేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

ఉప విద్యాధికారి కార్యాలయంలో రికార్డులు మాయంపై కలెక్టర్ ఆరా..

వారం రోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీస్

రికార్డులు మాయం చేసేంత విలువైన సమాచారం ఏముందని ఉత్కంఠ

నవతెలంగాణ - జగిత్యాల టౌన్

ఉమ్మడి జిల్లాలో జగిత్యాల ఉప విద్యాధికారి కార్యాలయం ఎన్నో ఏండ్లుగా ఉన్నది. నూతన జిల్లా ఏర్పడిన అనంతరం ఉప విద్యాధికారి పోస్ట్ నియామకం కాలేదు. ప్రస్తుతం ఉన్న జిల్లా అధికారే గతంలో ఉప విద్యాధికారిగా సుమారు పది సంవత్సరాల కాలం పనిచేశారు. చురుకైన అధికారి అనే పేరున్న ఈయన నూతన ప్రభుత్వం ఏర్పడక ముందే ఊహించి అక్కడ ఉన్న పాత రికార్డులను గత ఆగస్టులో అజ్ఞాతానికి తరలించారని.. అందులో జిల్లాలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి చాలా విలువైన సమాచారం ఉండి ఉంటుందని ఇలా రికార్డులు నాశనం చేయడానికి కనీసం రీజినల్ జాయింట్ డైరెక్టర్ లేదా జిల్లా కలెక్టర్ అనుమతి అవసరం. కానీ ఉన్నతాధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఎలా విలువైన రికార్డులు నాశనం చేశారని జిల్లా కలెక్టర్‌కు కొన్ని రోజుల క్రితం పిర్యాదు అందినట్లు విశ్వసనీయ సమాచారం. ఎన్నికలకు ముందు వచ్చిన ఫిర్యాదుకు సంబంధించి వారం రోజుల్లో వివరణ ఇవ్వాలని కొన్ని రోజుల క్రితం ఆ అధికారికి ఆదేశాలు జారీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. కలెక్టర్ నుండి ఆదేశాలు అందినప్పటి నుండి సదరు జిల్లా అధికారి గాబరా పడుతున్నట్లు తెలిసింది. ఇంతకి ఆ ఫిర్యాదులో అంత విలువైన, గోప్యమైన విషయం ఏమై ఉంటుందని ఆ శాఖలో ఉత్కంఠ నెలకొన్నది. జిల్లా కలెక్టర్ నుంచి వచ్చిన నోటీసుపై జిల్లా విద్యాశాఖ అధికారి అయిన జగన్మోహన్‌రెడ్డి స్పందిస్తారా లేదా గతంలో లాగానే మమా అనిపించి ఈ సమస్యకు ముగింపు పలుకుతారా వేచి చూడాల్సిందే.

ఆలయ పునఃనిర్మాణానికి విరాళం



నవతెలంగాణ - మల్లాపూర్

మండలంలోని వేంపల్లి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన పురాతన శివాలయా పునఃనిర్మాణానికి గ్రామానికి చెందిన లెజెండ్ యూత్ సభ్యులు ఒక లక్షా 16వేల రూపాయల విరాళాన్ని సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు లెజెండ్ యూత్ సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లెజెండ్ యూత్ సభ్యులు కల్లెడ గంగాధర్, వేముల రాజశేఖర్, పెంబి మహేష్, గుగ్లావత్ రాజశేఖర్, వేముల చైతన్య, శివాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు



నవతెలంగాణ - మల్లాపూర్

మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం పూట ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కేక్ కటింగ్ చేసుకొని మిఠాయిలను పంచుకొని ఒకరికొకరు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఘనంగా సామూహిక అయ్యప్ప పడిపూజ

నవతెలంగాణ - మల్లాపూర్



మండల కేంద్రంలో కనకదుర్గ దేవి ఆలయంలో వినోద్ గురుస్వామి ఆధ్వర్యంలో సామూహిక అయ్యప్ప పడిపూజ సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. నేరేడిగొండ శ్రీకాంత్, స్వాములు భజన కీర్తనలు అలరించాయి. గ్రామ గురుస్వాములు సింహరాజు మునిష్ నరేష్, పుపలల మహేష్, సిరిపురం రాజేష్, రాంప్రసాద్, రాచకొండ నరసయ్య దేవల్ల గోపి, లక్ష్మారెడ్డి, బిక్షపతి సుధాకర్ సతీష్, భూమేష్ పాల్గొన్నారు.

కనక సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ - మల్లాపూర్



మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన కనక సోమేశ్వర కొండపైన సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖనాపూర్ మెజిస్ట్రేట్ జితిన్ కుమార్, మెట్‌పల్లి రిజిస్ట్రేషన్ అరుణ్ కుమార్ గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొండ కింద భక్తులు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా దేవాలయాల కమిటీ చైర్మన్ సంఘ రాజన్న మెజిస్ట్రేట్లను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సై నవీన్ కుమార్, గ్రామస్తులు ఉన్నారు.

రైతు సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక




నవతెలంగాణ - రాయికల్ : మండలంలోని మైతాపూర్ గ్రామ ఉత్తరవాడ ఆదర్శ రైతు సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బేతి సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడిగా కొల్ల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొల్ల నారాయణ, కోశాధికారిగా నాగిరెడ్డి రఘుపతి, సహాయ కార్యదర్శిగా కొయ్యడి మహిపాల్, కార్యవర్గ సభ్యులుగా నేమిళ్ళ తిరుపతి, రాగుల రాజన్న, కొయ్యడి జల్పతి, బేతి తిరుపతి, పాలడుగు లింగారెడ్డి, కొయ్యడి స్వామి, బోడుగం స్వామి, దొంగ జితేంధర్‌రెడ్డి, పడిగెల పెద్దరెడ్డి, బేతి లింగారెడ్డి తదితరులను ఎన్నుకున్నారు.

మంత్రి, ఎమ్మెల్యే చేతుల మీదుగా నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - గన్నేరువరం

నవతెలంగాణ గన్నేరవరం మండల 2024 సంవత్సర క్యాలెండర్‌ను బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం రాత్రి జిల్లా కేంద్రంలోని ప్రెస్‌భవన్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు తాడూరి కరుణాకర్, గన్నేరువరం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గుడాల శ్రీనివాస్, మండల రిపోర్టర్ ఓరుగంటి సంపత్, వొడ్నాల తిరుపతి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సేంద్రీయ వ్యవసాయంపై అగ్రికల్చర్ విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ - జమ్మికుంట

రైతులు సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయం పద్ధతులు అవలంబించినట్లయితే నేల, మానవుని ఆరోగ్యాన్ని ఏకకాలంలో బాగుపరచవచ్చునని కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి డాక్టర్ ప్రొఫెసర్ వి.గోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక కెవికెలో కెవికే వ్యవస్థాపకుడు కీర్తిశేషులు పరిపాటి జనార్దన్‌రెడ్డి జయంతి సందర్భంగా సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయంపై రైతులకు, ఎస్సార్ యూనివర్సిటీ వరంగల్ నుండి వచ్చిన అగ్రికల్చర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాకతీయ విశ్వవిద్యాలయ ఆచార్యులు ప్రొఫెసర్ డాక్టర్ రామ్‌రెడ్డి, జీఎస్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి పిపి విజయ్ గోపాల్‌రెడ్డి, జీఎస్ఎస్ఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి ఎం.సత్యనారాయణరెడ్డి, ఎస్సార్ యూనివర్సిటీ విద్యార్థులు ఏబూసి శ్రీనిజ, పలకల ప్రణవి, దీక్షిత, శ్రీహర్షిత, సాయి శ్రీజ, లిఖిత, దీప్తి నిహారిక, సాయిసుధా, పూజిత, కెవికె శాస్త్రవేత్తలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో ఎంతో ప్రగతి సాధించాం
మాజీ ఎంపీ వినోద్‌కుమార్



నవతెలంగాణ - భగత్‌నగర్

పద్నాలుగేండ్ల పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేండ్ల కేసీఆర్ పాలనలో అభివృద్ధిలో దేశంలోనే అగ్రగామిగా నిలిపామని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు జక్కుల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యలో అసంపూర్తిగా నిలిపేసిన ప్రాజెక్టులను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటైన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేసిందని, ప్రతి ఎకరాకు గోదావరి జలాలను ఇచ్చినట్లు తెలిపారు. 2014 కంటే ముందు తెలంగాణలో 7వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఉండేవని, కానీ ఇప్పుడు 25 వేల మెగావాట్లకు పెంచామన్నారు. ఐటీ పరిశ్రమతోపాటు, పారిశ్రామిక రంగాలను అభివృద్ధి చేశామన్నారు. కేసీఆర్ పాలనలో అన్ని అంశాల్లో ముందంజలో నిలిపామని చెప్పారు. కొత్త ఏడాదిలో సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతారని ఆశిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మేయర్ యాదగిరి సునీల్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, నాయకులు ఏనుగు రవీందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, స్వర్ణలత, రాజనర్సింగరావు, కొండయ్య, గజ్జెల దేవరాజు, మల్లెంకి శ్రీనివాస్, సాయికృష్ణ, గందె కల్పన, వైజయంతి పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కరీంనగర్‌లోని పద్మనాయక కల్యాణ మండపంలో వెలమ సంక్షేమ సంఘం 2024 క్యాలెండర్‌ను మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ జిల్లా కమిటీ సభ్యులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ప్రధాన కార్యదర్శి చీటి ప్రకాశ్‌రావు, నాయకులు చల్మెడ లక్ష్మీనరసింహారావు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్‌బాబుకు శుభాకాంక్షలు తెలిపిన ప్రణవ్

నవతెలంగాణ - జమ్మికుంట



రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును సోమవారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ బాబు కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

భీమ్ కోరే గామ్ విజయోత్సవ వేడుకలు..

నవతెలంగాణ-కరీంనగర్

కరీంనగర్‌లో భీమ్ కోరేగామ్ జనవరి 1, 2024 విజయోత్సవ వేడుకలను ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..1818 జనవరి 1 తెల్లవారుజామున మహార్ బెటాలియన్ పూనా పేస్వా రాజు సైన్యం మీద సాధించిన విజయం సందర్భంగా అంబేద్కర్ ప్రతి సంవత్సరం జనవరి 1న పూణేలోని భీమ కోరేగాంలో మహర్ అమరవీరుల స్థూపం దగ్గర విజయ దివాస్‌ను ఆయన జరిపేవారు అని అన్నారు. ఆ స్ఫూర్తితో ఇప్పటికి మహారాష్ట్రలోని బీమా కోరేగాంకు లక్షలాది మంది తరలివెళ్లి మహర్ అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటించి, మహర్ సైన్యం వీరుల విజయోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారని అన్నారు. ఈ సంవత్సరం నాగపూర్ నుంచి కాగడ పరుగుతో వేల మంది పాల్గొని 760 కిలోమీటర్లు దూరం నుంచి పూణే దగ్గరలో ఉన్న బీమా కోరేగాంకు చేరుకున్నారని తెలిపారు. అలాగే ఈ నూతన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి కొరివి వేణుగోపాల్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రభుత్వ హయాంలో పీడిత, తాడిత, ప్రజలకు మంచి జరుగుతుందని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మొగురం రమేష్, బోయినపల్లి చంద్రయ్య, సిగిరీ శ్రీధర్, దొంత కనకయ్య, తరల్లా నరసయ్య, కర్ర జనని కుమార్, కొంపల్లి రమన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భగవతి-అర్విన్‌ట్రీ విద్యార్థుల విజ్ఞాన విహార యాత్ర

నవతెలంగాణ-కరీంనగర్ : భగత్ నగర్‌లోని భగవతి-అర్విన్‌ట్రీ పాఠశాలల నుంచి 56 మంది విద్యార్థులు, ఏడుగురు ఉపాధ్యాయుల బృందం ఉత్తరభారత దేశ యాత్రను విజయవంతంగా పూర్తి చేశారు. విద్యార్థులు అనేక ముఖ్యమైన ప్రాంతాలను వాటి విశిష్టతలను తెలుసుకొని అపారా జ్ఞానాన్ని సముపార్జించారని పాఠశాలల చైర్మెన్ బి.రమణరావు తెలిపారు. ఈ యాత్రలో ఢిల్లీలోని అక్షర ధామ్, కుతుబ్‌మినార్, రెడ్‌ఫోర్ట్, ఇందిరాగాంధీ మ్యూజియం, ఆగ్రాలోని తాజ్‌మహల్, మధుర, చండీఘర్, అమృత్‌సర్ గోల్డెన్ టెంపుల్, వాఘా సరిహద్దు తదితర అందమైన ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ప్రదేశాలను సందర్శించామని తెలిపారు. విద్యార్థులు యాత్ర వల్ల దేశానికి సంబంధించిన ఎన్నో ముఖ్య విషయాలను నేర్చుకున్నారని పాఠశాల డైరెక్టర్ బి.విజయలక్ష్మి తెలిపారు.

అన్నదాన కార్యక్రమం



నవతెలంగాణ-కరీంనగర్ : కరీంనగర్‌లో మేముసైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 150 మందికి అన్నదాన కార్యక్రమం చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా పేద మహిళలకి గేమ్స్ పెట్టి బహుమతులు ఇవ్వడం, కేక్ కటింగ్ చేయడం, స్వీట్స్ పంపిణీ చేశారు. ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్, పద్మిని రమేష్ సరిత, కిషన్, శ్రావ్యా తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరం సందర్భంగా మూడింటిపై ప్రతిన పూనుదాం

- ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం.. కరెంటును ఆదా చేద్దాం.. ఆహారాన్ని వృథా కాకుండా చూద్దాం
- పరిశుభ్రంగా అందమైన జిల్లాగా తీర్చిదిద్దుతాం
- కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి



నవతెలంగాణ - భగత్‌నగర్

నూతన సంవత్సరం సందర్భంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తామని, కరెంటును ఆదా చేస్తామని, ఆహారం వృథా కాకుండా చూద్దామని మూడింటిపై ప్రతిన పూనుదామని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు, జిల్లా ప్రజలకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో 2024 నూతన సంవత్సరం సందర్భంగా ఆడిటోరియం, సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, రెవెన్యూ సంఘాలు, టీఎన్జీవోస్ ఉద్యోగ సంఘాలు, జిల్లా పాలన అధికారులకు, జిల్లా ప్రజలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో మనం మూడింటిపై ప్రతిన పూనుదామని అన్నారు. జిల్లాలో ప్లాస్టిక్ వినియోగం నిషేధించడంతోపాటు, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని ఇండ్లలో, కార్యాలయాల్లో, మార్కెట్లో తగ్గించాలని, అలాగే కరెంటును ఆదా చేద్దామని, ఇండ్లలలో, కార్యాలయాలలో, ఫ్యాన్స్, లైట్లు, ఏసీలు అవసరమైపోయిన తర్వాత మనమే వాటిని ఆఫ్ చేద్దామన్నారు. మనం తినే ఆహారాన్ని పడేయడానికి ఒక్క నిమిషం చాలు, కాని ఆ ఆహారం మరొకరి కడుపు నింపుతుందని, పంట పండించడంలో నెలలు, సంవత్సరాల కష్టం దాగుందని గుర్తించి మనం తినగలిగినంత ఆహారాన్ని మాత్రమే ప్లేట్‌లో తీసుకోవాలని అన్నారు. జిల్లాను మన ఇంటిలా శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత వహించాలని అన్నారు. అదే విధంగా ప్రస్తుతం ఉన్న కలెక్టర్ కార్యాలయాలతో పాటు, ఆఫీస్ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. నిత్యజీవితంలో మనిషికి పొదుపు ప్రధానంగా ఉండాలని, కార్యాలయాల్లో మనం లేని సమయంలో అనవసరంగా విద్యుత్ ను వాడకుండా చూసుకోవాలని తెలిపారు. జిల్లా అధికారులు ఎవరు కూడా ప్లాస్టిక్‌ను వినియోగించకూడదని, ప్లాస్టిక్‌కు దూరంగా ఉండేలా ప్రతి ఒక్కరు ప్రతినబూనాలని పిలుపునిచ్చారు.

అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా అన్ని శాఖల అధికారులు కేక్‌లు, పూల బొకేలు కాకుండా చదువుకునే పిల్లల కొరకు పుస్తకాలు, పెన్నులు, పరీక్ష ప్యాడ్‌లు, చద్దర్‌లను జిల్లా కలెక్టర్‌కు అందజేయగా వీటిని ఓ కమిటీ ఏర్పాటు చేసి పాఠశాల పిల్లలకు అందజేయవలసిందిగా కలెక్టర్ అధికారులను సూచించారు.

కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్‌ఓ పవన్ కుమార్, కరీంనగర్ ఆర్‌డీఓ కె.మహేశ్వర్, జిల్లా ఆబ్కారి శాఖ అధికారి శ్రీనివాస్, ఎల్‌డీఎం ఆంజనేయులు, సిపిఓ కొమరయ్య, డిపిఓ శ్రీధర్, డిపిఆర్‌ఓ అబ్దుల్ కలీమ్, డీఈ కొండయ్య, జిల్లా వైద్యాధికారి లలితాదేవి, డిఆర్డిఓ శ్రీలత, మార్కెటింగ్ అధికారి పద్మావతి, డిడబ్ల్యుఓ సరస్వతి, డివైఎస్ఓ రాజువీర్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు, ఉద్యోగ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ చైర్మన్ అవిశ్వాస తీర్మానంపై నేడు జిల్లా కలెక్టర్‌ను కలవనున్న కౌన్సిలర్లు

నవతెలంగాణ - జమ్మికుంట

నాలుగు రోజుల క్రితం జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావుపై అవిశ్వాస తీర్మానం పత్రంపై 20 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసి జిల్లా రెవెన్యూ అధికారిని కలిసి 23వ వార్డు కౌన్సిలర్ పొన్నగంటి మల్లయ్య ఆధ్వర్యంలో అందజేశారు. కరీంనగర్ నుండి ఒక ప్రైవేటు బస్సులో హైదరాబాద్‌కు వెళ్లి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కౌన్సిలర్లు కలిశారు. తర్వాత క్యాంపులోకి వెళ్లారు. అందులో నుండి ముగ్గురు కౌన్సిలర్లు బయటకు వచ్చి రాజేశ్వరరావుకు మద్దతు పలికారు. పొన్నగంటి మల్లయ్య దగ్గర క్యాంపులో ప్రస్తుతం 17 మంది కౌన్సిలర్లు ఉన్నట్లు సమాచారం. హైదరాబాద్ నుండి కరీంనగర్‌కు మంగళవారం 17 మంది కౌన్సిలర్లు వచ్చి జిల్లా కలెక్టర్ ను కలిసి మునిసిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావుపై అవిశ్వాసం పెట్టేందుకు తేదీని ప్రకటించాలని కోరుతారని సమాచారం. అవిశ్వాసం నెగ్గేందుకు మొత్తం 30 మందిలో 16 మంది ఉంటే సరిపోతుందని, కాబట్టి అవిశ్వాసం నెగ్గుతుందని క్యాంపులో ఉన్న కౌన్సిలర్లు దీమాతో ఉన్నారు. చైర్మన్ రాజేశ్వరరావు మాత్రం అవిశ్వాసం కచ్చితంగా వీగిపోతుందని ఆత్మవిశ్వాసంతో ఉన్నట్లు సమాచారం. ఈ అవిశ్వాసంపై జమ్మికుంట ప్రజలు ఏం జరుగుతుందోనని సర్వత్ర ఆసక్తితో చర్చించుకుంటున్నారు.

జమ్మికుంటలో సర్వత్ర ఆసక్తి

రోజురోజుకు మలుపులు తిరుగుతున్న రాజకీయ పరిణామాలు

హుజురాబాద్ బీఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అవిశ్వాస తీర్మానం పెట్టవద్దని కౌన్సిలర్లను కోరారు. కౌశిక్ రెడ్డి చెప్పినా కూడా కౌన్సిలర్లు వినని పరిస్థితి. అటువైపు కాంగ్రెస్ నాయకులకు కూడా ఎక్కడ తగ్గకుండా మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావుపై అవిశ్వాస తీర్మానం నెగ్గేందుకు వారి ప్రయత్నాలు వారు చేస్తున్నట్లు సమాచారం. అయితే ఉన్నటువంటి 30 మంది కౌన్సిలర్లు రెండు వేర్వేరు శిబిరాలలో క్యాంపులో ఉన్నారు. చివరి సమయంలో ఈ గట్టున ఉన్న కౌన్సిలర్లు ఆ గట్టుకు, ఆ గట్టున ఉన్న కౌన్సిలర్లు ఈ గట్టుకు చేరుతారా? లేక ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటారా? అనేది ఆయా రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. రోజురోజుకు రాజకీయ పరిణామాలు మారుతున్న దృష్ట్యా ఈ అవిశ్వాస తీర్మానం నెగ్గుతుందా లేక వీగిపోతుందా అనేది వేచి చూడాలి.

ఘనంగా తుమ్మనపల్లి జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ వినోద్ కుమార్

నవతెలంగాణ - తిమ్మాపూర్



బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, నుస్తులాపూర్ మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాస్‌రావు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. నుస్తులాపూర్‌లోని తన నివాసంలో అభిమానులతో, తుమ్మనపల్లి యువసేన సభ్యులతో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. అనంతరం కరీంనగర్‌లోని నియో కేర్ హెల్పింగ్ హాండ్స్‌లో అనాథ పిల్లలకు పండ్లు, నిత్యావసర సరుకులను అందజేశారు. కరీంనగర్‌లో మాజీ ఎంపీ వినోద్ కుమార్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, సర్దార్ రవీందర్ సింగ్, చల్లా హరిశంకర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్ శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలిపారు. తుమ్మనపల్లి శ్రీనివాస్‌రావు యువసేన ఆధ్వర్యంలో మండలంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. భవిష్యత్తులో కూడా అలాగే కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి అజయ్, దొంత రమేష్, గుంటి మధుకర్, తమ్మనవేని రాజు, నిస్సార్, సాగర్‌రావు, రొడ్డ అనిల్, రోడ్డ మల్లేష్, ఓర్సు కుమార్, గంగిపల్లి సదానందం, గూడ సందీప్, ఆసోద సురేష్, పొట్ట శ్రీనివాస్ యాదవ్, పార్నంది నాగరాజు, గణేష్ ఉన్నారు.



నూతన సంవత్సర వేడుకలు



కేక్ కట్ చేస్తున్న తుమ్మేటి సమ్మిరెడ్డి

నవతెలంగాణ - జమ్మికుంట

నూతన సంవత్సరం సందర్భంగా పట్టణ, మండల ప్రజలకు జమ్మికుంట పట్టణ సీఐ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఉదయం పట్టణ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అలాగే వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తుమ్మేటి సమిరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో పోల్సాని సమ్మారావు, బచ్చు భాస్కర్, వీరు తిరుపతి, తిరుపతి, సత్యం, పున్నం శ్రీనివాస్, ఎండి.సలీం ఉన్నారు.

చేపలవేటకు వెళ్లి యువకుడు మృతి

నవతెలంగాణ - గన్నేరువరం



శ్రావణ్ (ఫైల్)

లోయర్ మానేరు డ్యామ్‌లో చేపల వేటకు వెళ్లి యువకుడు మృతిచెందిన ఘటన గన్నేరువరం మండలంలో జరిగింది. ఎస్సై చందా నరసింహారావు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని హనుమాజిపల్లి గ్రామానికి చెందిన దాసరి శ్రావణ్ (22) సోమవారం ఉదయం లోయర్ మానేరు డ్యాంలో చేపల వేటకు వెళ్లి నీటిలో ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందాడు. రోజు లాగే శ్రావణ్ ఉదయం 6 గంటలకు బైక్ పై చేపల వేటకు డ్యామ్‌కు వెళ్లి మధ్యాహ్నం అయినా ఇంటికి తిరిగి రాలేదు. దీంతో తండ్రి వెంకటయ్య మరికొంతమందితో కలిసి డ్యాం పరిసర ప్రాంతాల్లో ఎతికారు. అతని బైక్, దుస్తులు డ్యామ్ నీటి సమీపంలో కనిపించాయి. యువకుడు గల్లంతయినట్టు అనుమానంతో గ్రామ జాలర్లతో కలిసి తెప్పలపై మానేరు నీటిలో వెతికారు. సాయంకాలం యువకుడి మృతదేహం లభ్యమైనట్టు ఎస్సై తెలిపారు. తండ్రి వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఒక్కగానొక్క కొడుకు మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

వీణవంక తహసీల్ కార్యాలయంలో దొంగతనం

- కిందిస్థాయి ఉద్యోగుల చేతివాటంతో ఒకరి డిజిటల్ సైన్ మరొకరి వినియోగం
- ఉన్నతాధికారులకు, పోలీసులకు తహసీల్దార్ ఫిర్యాదు

నవతెలంగాణ - వీణవంక



ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న యువరైతు (ఫైల్)

ఆయనో మండల మెజిస్ట్రేట్.. మండలం మొత్తం ఆయన చేతుల్లోనే ఉంటుంది. ఏ చిన్న విషయం నుండి మొదలు మండలం మొత్తం భూమి, సర్టిఫికెట్లు ఇతరత్రా పనులు ఆయనే చేయాల్సి ఉంటుంది. ఆయనకు వచ్చే ప్రతీ దరఖాస్తు స్వయంగా పరిశీలించిన తర్వాతే ఆయన డిజిటల్ సైన్ చేసి సర్టిఫికెట్లు జారీ చేయాల్సి ఉంటుంది. కానీ ఆయన ప్రమేయం లేకుండా మండల తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో డిజిటల్ సైన్ వేరే ఉద్యోగులు వేసి సర్టిఫికెట్ జారీ చేసినట్లు తెలిసింది. దీంతో తహసీల్దార్ స్థానిక పోలీసు స్టేషన్‌తో పాటు కలెక్టర్, ఆర్డీవోకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఒక్క డిజిటల్ సైన్ దొంగిలించి సర్టిఫికెట్ జారీ చేశారా.. లేక మరెన్ని అర్హత లేని సర్టిఫికెట్లు జారీ అయ్యాయో తెలియని పరిస్థితి నెలకొంది.

డిజిటల్ సంతకం దోపిడీ

వీణవంక తహసీల్దార్ కార్యాలయంలో నిత్యం అవినీతి జరుగుతుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఏకంగా ధరణిలో అధికారుల చేతివాటం అంటూ రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన ఓ యువ రైతు అప్పని హరీష్ వర్మ ఏకంగా అడిషనల్ కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అయినా అధికారుల్లో ఎలాంటి మార్పు రాలేదు. అప్పుడు అధికారులు తూతూ మంత్రంగా విచారణ జరిపి ఉన్నతాధికారులను సైతం తప్పుదోవ పట్టించి దాన్ని అంతటితోనే ఆపేశారు. అప్పుడు కేవలం డబ్బులు చేతిమార్పిడే అని అనుకున్నారు. కానీ నేడు డిజిటల్ సంతకాన్నే ఏకంగా దోపిడి చేసి చీటింగి పాల్పడే స్థాయికి అధికారులు దిగజారినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని బేతిగల్ గ్రామానికి చెందిన ఓ కుటుంబ పెద్ద చనిపోగా ఆ కుటుంబంలోని వ్యక్తులు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం నవంబర్ నెలలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. అయితే స్థానిక తహసీల్దార్ తిరుమల్‌రావు విచారణ జరిపి ఆ దరఖాస్తును పెండింగ్లో ఉంచారు. అయితే మరికొన్ని రోజులకు ఆ కుటుంబం తహసీల్దార్ కార్యాలయానికి తిరిగితిరిగి కార్యాలయంలోని కిందిస్థాయి ఉద్యోగులను కలిసి ఎంతో కొంత నగదు ముట్టజెప్పేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిసింది. దీంతో సదరు ఉద్యోగులు తహసీల్దార్ లేని సమయంలో తహసీల్దార్ డిజిటల్ సంతకాన్ని దొంగతనం చేసి పెద్దసార్ గుర్తు పట్టడేమోనని భావించి ఏకంగా కుదుర్చుకున్న మొత్తాన్ని తీసుకుని సర్టిఫికెట్‌ను జారీ చేశారు. దీంతో కొద్ది రోజులకు ఆ విషయాన్ని తహసీల్దార్ తిరుమల్‌రావు గుర్తించి కింది స్థాయిలో విచారణ జరిపారు. అయితే ధరణి ఆపరేటర్ అరుణ్, నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి ఈ కుట్రలో పాలు పంచుకుని తనను చీటింగ్ చేశారని భావించి స్థానిక పోలీస్ స్టేషన్, ఆర్డీవో రాజు, కలెక్టర్ ప్రమేల సత్పతికి ఫిర్యాదు చేశారు. ఈ ఇద్దరిపై విచారణ జరిపి చర్యలు చేపట్టాలని తహసీల్దార్ కోరుతున్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో ఏం జరుగుతోంది..

తహసీల్దార్ కార్యాలయంలో ప్రతీ ఫైల్ ముందుకు కదలాలంటే అమ్యామ్యాలు ముట్టందే ఫైల్ ముందుకు కదలదనే ఆరోపణలు ఉన్నాయి. కుల, నివాస, ఆదాయ ధృవీకరణ పత్రాలతో పాటు రెవెన్యూ కార్యాలయం ద్వారా ఇచ్చే ప్రతీ సర్టిఫికెట్‌కు డబ్బులు ఇవ్వందే వచ్చేది లేదనే ఆరోపణలు ఉన్నాయి. అంతేకాక రైతులకు భూమిని ట్రాన్స్‌ఫర్ చేసేందుకు గత ప్రభుత్వం ధరణి అనే ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసి దానిని పర్యవేక్షించేందుకు తహసీల్దార్‌తో పాటు అతడికి సహకరించేందుకు ఓ ప్రత్యేక ఆపరేటర్‌ను సైతం ఏర్పాటు చేసింది. అయితే దీంతో ఆ ఆపరేటర్‌ను అధికారులు నమ్ముతూ అతడి వద్దే డిజిటల్ కీని ఉంచి పనులను పూర్తి చేస్తున్నారు. దీంతో ఆ ఆపరేటర్లు ఆడిందే ఆట, పాడిందే పాటగా వ్యవహరిస్తూ దొంగ సర్టిఫికెట్ల జారీ వరకూ అమ్యామ్యాలు ముట్టందే ఫైలు ముందుకు కదలడం లేదనే ఆరోపణలు సైతం ఉన్నాయి. ఆ ఆపరేటర్లు చేసిన సంఘటనలే అధికారుల్లో పంపకాలల్లో తేడా ఉండడంతో వారి మధ్య గ్యాప్ పెంచుతున్నాయనే ఆరోపణలు సైతం వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు విచారణ జరిపి రెవెన్యూ వ్యవస్థను గాడిలో పెట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-కరీంనగర్



ప్రతి ఒక్కరు సమాజంలో ఆనందోత్సాహాల మధ్య, సుఖ సంతోషాలతో ఉండాలని, తద్వారా ప్రతి ఒక్కరు వారి కార్యకలాపాలను ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగింపచేస్తారని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. వారి క్యాంపు కార్యాలయంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి నూతన సంవత్సర అభినందనలు తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి విద్యాభివృద్ధికై, సమాజంలో సర్వతోముఖాభివృద్ధికై చేస్తున్న కృషి చాలా ప్రశంసనీయమైందన్నారు.



బీఆర్ఎస్ కార్యాలయంలో..

స్థానిక నగర బీఆర్ఎస్ కార్యాలయంలో నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, కరీంనగర్ నియోజకవర్గ టీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

నగరంలోని స్థానిక ఇందిరా చౌక్ వద్ద నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కేక్ కట్ చేశారు. వైద్యుల అంజన్ కుమార్, ఎండీ తాజ్, కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, అఖిల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎక్సైజ్ భవన్‌లో కరీంనగర్ డీపీఈఓ శ్రీనివాస రావును ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్, కవి, రచయిత, సామాజిక సేవకులు, ఇండియన్ ఐకాన్ అవార్డు గ్రహీత, కాకతీయ మహానంది పురస్కార గ్రహీత పసుల రవికుమార్ తిమ్మాపూర్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇంద్ర ప్రసాద్, ఐఎంఎల్ డిపో సబ్ ఇన్‌స్పెక్టర్ చిరంజీవి తదితరులు సమక్షంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎక్సైజ్ శాఖలో విధులు నిర్వహిస్తూ సామాజిక సేవకులుగా రవికుమార్ చేస్తున్న సేవలు ఎక్సైజ్ శాఖకు గర్వకారణమని అన్నారు.

9
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
మంగళవారం | జనవరి 02, 2024 | www.navatelangana.com

నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-జన్నారం



మండలం దేవునిగూడ గ్రామ ట్రాక్టర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ గ్రామకమిటీని నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షుడిగా కందుల వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా చాట్ల నరేష్, ప్రధాన కార్యదర్శిగా గొర్రె నరేష్, కోశాధికారిగా గడ్డి జగన్, ప్రచార కార్యదర్శిగా భీమరాజు, సలహాదారులుగా బానేష్ నాగరాజు, శాంతి రాకేష్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ట్రాక్టర్స్ ఓనర్స్ డ్రైవర్స్, కార్మికులకు అందుబాటులో ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్నారు. కమిటీకి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

వెంకటాపూర్‌లో వాలీబాల్ పోటీలు

నవతెలంగాణ-కాసిపేట



మండలంలోని వెంకటాపూర్ గ్రామ పంచాయతీలో సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వెంకటాపూర్ సర్పంచ్ ఆడె సౌందర్య శంకర్ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ముందుగా సర్పంచ్ పోటీలను ప్రారంభించగా వాలీబాల్ టోర్నమెంట్‌లో మొత్తం ఏడు జట్లు పాల్గొనగా వెంకటాపూర్ జట్టు మొదటి స్థానంలో నిలిచింది. లక్ష్మీపూర్ జట్టు రెండో స్థానంలో నిలిచింది. గెలుపొందిన జట్లకు సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. యువకులు క్రీడల్లో రాణించాలని, వారికి క్రీడల్లో ప్రోత్సహించడంలో భాగంగా వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంరం భీంరావు, మెస్రం శ్రీనివాస్, ఆడె కృష్ణ, సోయం మెగారావు, జంగు పాల్గొన్నారు.

పేదలకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



నవతెలంగాణ-జన్నారం

పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన, గుండా భూమయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చులు రూ.లక్షల్లో అవడంతో ఆ విషయాన్ని వారి కుటుంబ సభ్యులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.2.50 లక్షలు మంజూరు చేయించి, బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేని పేదలకు వైద్యం చేయించడానికి ప్రభుత్వం ముందుంటుందని, ఎవరు అధైర్య పడొద్దన్నారు. 10లక్షల వరకు ఆరోగ్యశ్రీ పథకం కింద అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు. ఈ సందర్భంగా భూమయ్య కుటుంబ సభ్యులు ఖానాపూర్ ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని తిమ్మాపూర్ గ్రామ పంచాయితీలో భారత్ వికసిత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వంచే అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్, గరీబ్ కళ్యాణ్, అన్నయోజన, దీన్ దయాళ్, అంత్యోదయ యోజన, ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, జీవన జ్యోతి భీమా ఇతర పథకాలపై సంభందిత శాఖల అధికారులు ప్రజలకు వివరించారు. అనంతరం అందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జన్నారం మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ జాడి గంగాధర్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు తపాలాపూర్ శాఖ ఫీల్డ్ అధికారి సతీష్, గ్రామస్తులు యుగంధర్, సత్యం, ఆనందం, ప్రదీప్, రజిత, నరసయ్య, హెల్త్ అసిస్టెంట్ కమలాకర్ పాల్గొన్నారు.

ఉత్సాహంతో పని చేసి సంస్థ ప్రగతికి దోహదపడాలి

నవతెలంగాణ-మందమర్రి

ఉద్యోగులందరూ కొత్త ఉత్సాహంతో పని చేసి సంస్థ ప్రగతికి దోహద పడాలని ఏరియా జీఎం మనోహర్ ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని మందమర్రి ఏరియా జీఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఉన్నతాధికారులకు సిబ్బందికి ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో ఉద్యోగులందరూ కొత్త ఉత్సాహంతో మరింత ఎక్కువ కృషిచేసి సంస్థ ప్రగతికి దోహద పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం రాజేశ్వర్ రెడ్డి, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డీజీఎం ఐడి రాజన్న, ఫారెస్ట్ మేనేజర్ రమణారెడ్డి, ఏరియా సర్వే ఆఫీసర్ బందోపాధ్యాయ, ఎస్టేట్ ఆఫీసర్ కుమారస్వామి పాల్గొన్నారు.

'భీమా కోరేగాం విజయం ఎంతో ఉన్నతమైనది'

నవతెలంగాణ-ఆసిఫాబాద్

భీమా కోరేగావ్ విజయం ఎంతో ఉన్నతమైనదని జై బీమ్‌సేన కమిటీ అధ్యక్షుడు జాడి వినోద్ అన్నారు జిల్లా కేంద్రాల్లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట జై భీమ్‌సేన కమిటీ ఆధ్వర్యంలో భీమా కోరేగావ్ శౌర్య దివస్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాష్ట్రలో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి మహారాష్ట్ర పీష్వా వర్గానికి జరిగిన గొప్ప యుద్ధం భీమ కోరేగావ్ అని అన్నారు. భారత సేనల బలం ఈస్ట్ ఇండియా కంపెనీకి తెలిసిందని అన్నారు. ఆ విజయం నేటికీ భారత బలాన్ని చాటుతుందన్నారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి సుధాకర్, గౌరవ అధ్యక్షులు జాడి అశోక్, చరణ్ మసాడే, కోశాధికారి అనీల్ దుర్గే, కృష్ణజీ జాడే, దీక్ష భూమి అధ్యక్షులు మనోహర్ ముంజం, శ్రీకాంత్ జాడి, రవి జాడే, సాంబయ్య ముంజం, ప్రశాంత్ చునార్కర్, ఆకాష్ దుర్గం, నవీన్ దుర్గం, వెంకటేష్ దుర్గం, పెంటయ్య చంద్రి, గౌతమ్ కట్కార్, వసంత్ జాడి, వినేష్ ఉప్రే టీచర్, శ్యాంరావు దుర్గే, భీంరావ్ కట్కార్, భరత్ జాడి, యస్వంత్ రావు దుర్గే పుల్లయ్య కాంబ్లె పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా వ్యాప్తంగా 2024 నూతన సంవత్సరాన్ని ఉత్సాహంగా స్వాగతించారు. అర్ధరాత్రి 12 గంటలకు ప్రజలంతా పరస్పరం నూనత సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువకులు టపాసులు పేలుస్తూ 2024కు స్వాగతం తెలుపుతూ కేరింతలు కొట్టారు. సోమవారం కేంద్రంలోని కలెక్టర్ బోర్కడ హేమంత్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, జెడ్పీటీసీ నాగేశ్వరరావుతో పాటు ప్రముఖుల ఇండ్లకు నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు చేరుకొని శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ దాసరి వేణు, కలెక్టరేట్ ఏఓ రఫత్ హుస్సేన్, తహసీల్దార్ బౌమిక్, అధికారులు కలెక్టర్ హేమంత్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కోలాహలంగా ఎమ్మెల్యే నివాసం..

నూతన సంవత్సర సందర్భంగా నియోజకవర్గంలోని ఆయా మండలాల నాయకులు ప్రజలు ఎమ్మెల్యే కోవ లక్ష్మీను కలవడానికి రావడంతో ఉదయం నుండి ఎమ్మెల్యే నివాసం కోలాహలంగా మారింది. ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతూ ఎమ్మెల్యే వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆమెను పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్, వైస్ ఎంపీపీ సుంకరి మంగా పెంటయ్య, సర్పంచ్ భీమేష్, నాయకులు అబ్దుల్లా, బాలేష్ గౌడ్, వెంకన్న, ఎత్తేశాం పాల్గొన్నారు.

పర్యాటకం.. ప్రగతికి సోపానం

- మంచిర్యాల నియోజకవర్గంలో వనరులు పుష్కలం
- గత పాలకుల నిర్లక్ష్యం
- విశాలమైన గోదావరి తీరం
- దృష్టి సారిస్తే ఉపాధి, భారీగా ఆదాయం

దక్షిణాన మంచిర్యాల నియోజకవర్గం పొడవునా గోదావరి నది తీరాం.. గుడిపేట్ వద్ద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నిర్మాణం.. విశాల అటవీ ప్రాంతం ఉన్న నియోజకవర్గాన్ని పర్యాటకంగా అభివద్ధి చేయడానికి పుష్కలంగా అవకాశాలు ఉన్నాయి. జాతీయ రహదారులు, ప్రాచీన ఆలయాలు, చారిత్రాత్మకమైన ప్రాంతాలు, రిజర్వాయర్లు, ఎత్తైన గుట్టలు అభివృద్ధికి ఎదురుచూస్తున్నాయి. పర్యాటకంగా అభివృద్ధికి అవకాశాలు ఉన్నా.. గత పాలకులు ఆ దిశగా ఆలోచన చేయలేదు. కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే, అధికారులు దృష్టి సారిస్తే నియోజకవర్గం పర్యాటకంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయి.





నవతెలంగాణ-హాజీపూర్

మంచిర్యాల నియోజకవర్గంలో పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు పుష్కల వనరులు వున్నాయి. ఇందులో ప్రధానంగా హాజీపూర్ మండలం గుడిపేట్‌లో గోదావరి నది వద్ద నిర్మించిన ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌లో బోటింగ్ ఏర్పాటు హామీని గత పాలకులు విస్మరించారు. ఇక్కడ బోటింగ్ ఏర్పాటు చేసి 20 కిలోమీటర్ల పొడవు దండేపల్లి మండలం గూడెం వరకు బోటింగ్ ఏర్పాటు చేసే వనరులు వున్నాయి. బోటింగ్ ఏర్పాటు ద్వారా పర్యాటకంగా అభివృద్ధి చెందడంతో పాటు కొందరికి ఉపాధి కూడా లభించే అవకాశాలు ఉన్నాయి. ప్రాజెక్ట్ కింద గతంలో 5 ఎకరాల్లో పార్క్ ఏర్పాటు చేశారు. నిర్వహణ లేకపోవడంతో ప్రస్తుతం తుమ్మలు మొలిచి పార్క్ ఆనవాళ్లు కోల్పోయింది. ప్రాజెక్ట్ కోసం భూసేకరణ చేసిన సందర్భంలో 25 ఎకరాల వరకు మిగులు స్థలం ఉంది. అందులో గత కలెక్టర్ గోదాములు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు స్థలాలు సేకరించేందుకు సర్వే నిర్వహించారు. అది అక్కడికి ఆగిపోయింది. ప్రస్తుతం ప్రాజెక్టుకు రోడ్డు సౌకర్యం సరిగ్గా లేదు. కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణం మధ్యలో ఆపేశారు. ప్రాజెక్ట్ కట్టపై విద్యుత్ లైట్ల ఏర్పాటు అలంకార ప్రయంగానే మిగిలింది. ఎన్నడూ లైట్లు ఎలిగింది లేదు. ప్రస్తుత ఎమ్మెల్యే గత పాలకుల లాగా కాకుండా ఒక విజన్‌తో పనిచేస్తారని పేరుంది. జిల్లా కేంద్రానికి కేవలం 8 కిలోమీటర్ల దూరంలో వుండడంతో సెలవు రోజుల్లో పర్యాటకుల తాకిడి బాగానేఉంటుంది. అభివృద్ధి చేస్తే ఇంకా పర్యాటకులు పెరిగే అవకాశం వుంది. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు ఎల్లంపల్లిపై ప్రత్యేక ప్రణాళికతో ముందుకు పోతారని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

చారిత్రాత్మక ప్రాంతాలు, పార్కులు

నియోజకవర్గంలో పలు చారిత్రక ప్రాంతాలు ఉన్నాయి. దండేపల్లి మండలం పెద్దయ్య గుట్ట, పాండవులగుట్ట, కవ్వాల్ అభయారణ్యం, గూడెం గుట్ట, లక్షెట్టిపేట్ మండలంలోని చిన్నయ్య దేవుడు, హాజీపుర్ మండలంలో బుగ్గగట్టు, దానిని ఆనుకొని వున్న చిత్తరయ్యా గుడి, ఘడ్పూర్ గ్రామం పరిధిలోని ఎంసీసీ క్వారీలు ఉన్నాయి. ఇందులో ప్రధానంగా జిల్లా కేంద్రానికి దగ్గరలో వున్న క్వారీ పార్క్ గతంలో పర్యాటకులతో కిక్కిరిసి పోయేది. ఎంసీసీ యాజమాన్యం సిమెంట్ కంపెనీ మూసివేయడంతో గత ఎమ్మెల్యే పట్టించుకోక పోవడంతో పార్క్ నిర్వహణ లోపించి పర్యాటకుల తాకిడి తగ్గింది. సరైన సదుపాయాలు కలిపిస్తే పర్యాటకులు పెరిగే అవకాశం ఉంది. ఇక్కడ కొలువై వున్న దుర్గామాత ఆలయంలో భక్తులు వాహన పూజలు చేయడం ఆనవాయితీ. ప్రతి అషాడమాసంలో పెద్ద ఎత్తున ఇక్కడ జాతర ఏర్పాటు చేస్తారు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షల్లో భక్తులు వస్తారు. ఘడ్పూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతరకు నిధులు సరిపోక సదుపాయాలు కల్పించలేకపోతున్నారు. క్వారీ పార్క్‌లో అర కిలోమీటర్ వరకు నీటి కొలను ఉంది. ఇక్కడ బోటింగ్ ఏర్పాటు చేసి, పార్క్‌ను అభివృద్ధి చేస్తే నిత్యం వేలల్లో పర్యాటకులు వస్తారు.



భీమా కోరేగాం అమరవీరుల విజయ దివస్

నవతెలంగాణ-కాసిపేట

మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం భీమా కోరేగావ్ విజయ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం మండల కన్వీనర్ జాడి పోశం సంఘ నాయకులు బీమా కోరేగాం అమరవీరుల స్మారక స్థూప చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా బీమా కోరేగాం అమరవీరుల జీవిత చరిత్ర గురించి తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంట సత్యం మాట్లాడుతూ మహార్ వీరుల పోరాట చరిత్రను బహుజన వర్గాలమంత తెలుసు కోవాలన్నారు. వారి పోరాట స్ఫూర్తితో బహుజన వర్గాలు తమ హక్కుల కోసం పోరాడాలన్నారు. సామాజిక చైతన్య వేదిక అధ్యక్షుడు పల్లె మల్లయ్య మాట్లాడుతూ మహార్ పోరాట వీరుల చరిత్ర 1921లో బాబాసాహెబ్ అంబేద్కర్ బాహ్య ప్రపంచానికి తెలియజేశాడన్నారు. బీమా కోరేగావ్ విజయ స్తూపాన్ని సందర్శించి ఈ దేశ బహుజన వర్గం అంతా ప్రతి ఏట విజయ దివాస్ జరుపుకోవాలని పిలుపునిచ్చారన్నారు. సామాజిక చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు మాట్లాడుతూ అంటరాని కులాలకు చెందిన మహావీరులు 500 మంది వేలాది బ్రాహ్మణ పీస్వ సైన్యాన్ని ఓడించడం ఎంతో గర్వకారణం అన్నారు. అంబేద్కర్ సంఘం మండల నాయకుడు దాసరి రాజన్న మాట్లాడుతూ భీమా కోరేగాం అమరవీరుల విజయ దివాసి జరుపుకోకుండ బహుజన వర్గాలు నూతన సంవత్సర సందర్భంగా మందు విందులతో జల్సాలు చేయడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోనెల శ్రీనివాస్, సీపీఐ మండల నాయకుడు పులి శంకర్, అంబేద్కర్ సంఘం మండల నాయకులు లంక లక్ష్మణ్, దాసరి రామచందర్, భవన కార్మిక సంఘం మండల నాయకులు ఉప్పులేటి మధునయ్య, కురుమ నరసయ్య పాల్గొన్నారు.



నస్పూర్‌లో నివాళ్లు అర్పిస్తున్న నాయకులు



అమరవీరుల స్మారక స్థూప చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

నస్పూర్ : మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శౌర్య దివాస్‌ను సోమవారం సీసీసీ నస్పూర్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు దాసరి వెంకటరమణ, దిలీప్, యుగంధర్ సాయి, మల్లేష్, కిష్టయ్య, దుర్గం రఘునాథ్ పాల్గొని మాట్లాడారు. జనవరి 1వ తేదీ 1818లో కోరేగావ్ గ్రామంలో (పూణాకు 30 కి.మి) భీమా నది ఒడ్డున, 28,000 మంది పీష్వా సైన్యనికి, 500 మంది మహర్ సైనికులకు జరిగిన యుద్ధంలో విజయం సాధించిన సందర్భంగా జనవరి ఒకటిని శౌర్య దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ యుద్ధంలో మరణించినటువంటి మహర్ యుద్ధ వీరులకు నివాళులర్పించడం కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 1927 న తన పిలుపుమేరకు జనవరి 1 తేదీన పూణేలోని భీమా కోరేగావ్ అమరవీరుల స్థూపం దగ్గర నివాళ్లు అర్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. అప్పటినుండి జనవరి 01ని శౌర్య దివస్‌గా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీసీసీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుఅర్పించారు. ఈ కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోశిక మనోజ్ కుమార్, ముఖ్య సలహాదారులు పెసర కొండ రాజయ్య, ధోనిపెళ్లి లింగయ్య, కొండ పవన్, ధోనిపెళ్లి శరన్, సూరిమల్ల రామచంద్ర, అర్ల రమేష్, వెంకటేష్, మాల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మందమర్రి ఏరియాలో 89 శాతం బొగ్గు ఉత్పత్తి



నవతెలంగాణ-మందమర్రి

మందమర్రి ఏరియాలో 89 శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్టు ఏరియా జీఎం మనోహర్ వెల్లడించారు. మందమర్రి జీఎం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జీఎం మనోహర్ మాట్లాడుతూ డిసెంబర్ మాసంలో సాధించిన ఉత్పత్తి ఉత్పాధకత వివరాలు వెల్లడించారు. ఉపరితల గనుల్లో ఆర్కే ఓసి 118 శాతం, కెకె-5 111 శాతం ఉత్పత్తి సాధించడం అభినందనీయమని, ముందంజలో నిలిపిన కార్మికులు ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కెకె ఓసి 93 శాతం, కాసిపేట 41 శాతం, కాసిపేట-2 34 శాతం, శాంతిఖని 20 శాతంతో ఏరియా మొత్తంగా 89 శాతం బొగ్గుని ఉత్పత్తి చేసినట్లు జీఎం తెలిపారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఎలాంటి అవరోధాలు లేకుండా 100 శాతం ఉత్పత్తి సాధించే విధంగా ముందుకు తీసుకు వెళ్లాలని కార్మికులను కోరారు. నిర్దేశించిన లక్ష్యాలను త్వరలోనే చేరుకుంటామని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం రాజేశ్వర్‌రెడ్డి, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డీజీఎం ఐడి రాజన్న, ఆర్కే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, కేకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, డీవైపీఎం ఎండీ ఆసిఫ్ పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగికి డిస్పెన్సరీ ఉద్యోగుల ఆర్థిక సాయం

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలోని డిస్పెన్సరీలో పని చేస్తున్న అశోక్ భార్యకు క్యాన్సర్ ఉండడంతో డిస్పెన్సరీలో పని చేస్తున్న ఉద్యోగులు అందరు కలిసి రూ.21,100 ఆర్థిక సాయాన్ని సోమవారం జీఎం సంజీవరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ తమ తోటి ఉద్యోగులకు ఆపద కాలంలో ఆదుకోవడం చాలా సంతోషకరమైన విషయమని ఇటువంటి సహాయ సహకారాలు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం రఘు కుమార్, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, డీజీఎం పర్సనల్ పి అరవింద రావు, డీజీఎం సివిల్ ఆనంద్ కుమార్, క్వాలిటీ మేనేజర్ వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్లు వేదవ్యాస్, లోకనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆరుగురిపై కేసు నమోదు

నవతెలంగాణ-జన్నారం

మండలంలోన తపాలపూర్ గ్రామంలో జెల్లా భీమయ్య అనే వ్యక్తి ఇంటి గేటును ఆ కారణంగా పగలగొట్టిన ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై బిక్కులాల్ తెలిపారు. గేటును పగులగొట్టి కుటుంభ సభ్యులను దూషించిన నల్ల విజయ్ కుమార్, నల్ల వినయ్ కుమార్, నల్ల కవిత, సింగరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డి సరళ, సురేఖ అనే ఆరు గురు వ్యక్తులపై బాదితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలి

కాగజ్‌నగర్ రూరల్ : పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన పథకంలో భాగంగా నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు. సోమవారం నవోదయలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 30 మంది విద్యార్థినులకు మూడు నెలలపాటు డేటా ఎంట్రీ ఆపరేషన్‌లో శిక్షణ ఇస్తారని తెలిపారు. పరీక్ష నిర్వహించి వారి నైపుణ్యాభివృద్ధి పరీక్షించి వాళ్లకు గుర్తింపు పత్రం అందజేస్తారన్నారు. సర్టిఫికెట్ ఆధారంగా వివిధ కంపెనీల్లో ఉపాధి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థినులు అవకాశాన్ని వినియోగించుకుని తగిన శిక్షణ పొంది ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ చక్రపాణి, కోర్స్ కోఆర్డినేటర్ ఎస్.అనిల్, సీనియర్ ఉపాధ్యాయులు డా. రామయ్య పాల్గొన్నారు.

సింగేణి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపిన జీఎం

నవతెలంగాణ-నస్పూర్



శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులకు, యూనియన్ నాయకులకు, వారి కుటుంబ సభ్యులకు ఏరియా జీఎం సంజీవరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జీఎం కార్యాలయం, శ్రీరాంపూర్ ఉపరితల గని, ఆర్కే-8 డిస్పెన్సరీలలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థలు శ్రీరాంపూర్ ఏరియా అత్యంత కీలకమైనదని శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ రక్షణతో పని చేయాలని సాధించవలసిన ఉత్పత్తి లక్ష్యాలను ఎల్లవేళలా గుర్తు పెట్టుకుని ఈ ఆర్థిక సంవత్సర నిర్దేశిత లక్ష్యసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే జీఎం కార్యాలయంలో లక్కీ డ్రాలో గెలుపొందిన ఉద్యోగులకు జీఎం బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం రఘు కుమార్, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్టు ఆఫీసర్ వి పురుషోత్తమరెడ్డి, డీజీఎం పర్సనల్ పి.అరవిందరావు, డీజీఎం సివిల్ ఆనంద్ కుమార్, డీజీఎం ఐఈడీ చిరంజీవులు, ఏరియా రక్షణాధికారి శ్రీధర్ రావు, డీవై సీఎంఓ డాక్టర్ పి.రమేష్ బాబు, శ్రీరాంపూర్ ఉపరితల గని మేనేజర్ సుధీర్, శ్రీరాంపూర్ ఉపరితల గని రక్షణా అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాములోరి అక్షింతల ఊరేగింపు

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీలంక కాలనీవాసులు అయోధ్య రాములోరి పూజిత అక్షింతలను సోమవారం శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం కరపత్రాలు పంచుతూ అక్షింతలు ఇంటింటికీ పంచుతూ వీధులలో శోభయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీలంక కాలనీవాసులు, మహిళలు, గ్రామ భక్తులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారి కుండా భాజా భజంత్రీలతో శోభ యాత్ర నిర్వహించారు. జన్నారం, పొంగల్ శ్రీలంక కాలనీలు శ్రీరామ నామస్మరణతో మార్మోగాయి.

బిజినెస్



డిసెంబర్‌లో రూ.1.65 లక్షల కోట్ల జిఎస్‌టి వసూలు

న్యూఢిల్లీ : గడిచిన ఏడాది డిసెంబర్ మాసంలో దేశంలో వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వసూళ్లు 10 శాతం పెరిగి రూ. 1.65 లక్షల కోట్లుగా చోటు చేసు కున్నాయని ఆర్థిక శాఖ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 2022 ఇదే డిసెంబర్‌లో రూ.1.50 లక్షల కోట్ల పన్ను వసూళ్లు జరిగాయి. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు ఏడో నెలలో జిఎస్‌టి వసూళ్లు రూ.1.60 లక్షల కోట్ల మార్క్‌ను దాటాయి. కాగా.. గడిచిన నవంబర్ నెలలోని రూ.1.68 లక్షల కోట్ల వసూళ్లతో పోల్చితే డిసెంబర్‌లో 2 శాతం తగ్గుదల చోటు చేసుకుంది. కాగా.. వరుసగా పది నెలల్లోనూ రూ.1.50 లక్షల కోట్ల మార్క్ దాటడం విశేషం.

2023 ఏప్రిల్ నుంచి డిసెంబర్ మధ్యకాలంలో స్థూల జిఎస్‌టి వసూళ్లు 12శాతం పెరిగి రూ.14.97 లక్షల కోట్లుగా చోటు చేసుకున్నాయి. 2022 అదే సమయంలో రూ.13.40 లక్షల కోట్లు వసూళ్లయ్యాయి. 2023 డిసెంబర్‌లోని రూ.1,64,882 కోట్ల స్థూల జిఎస్‌టిలో సిజిఎస్‌టి కింద రూ.30,443 కోట్ల రాబడి నమోదయ్యింది. ఎస్‌జిఎస్‌టి కింద రూ.37,935 కోట్లు, ఐజిఎస్‌టి కింద రూ.84,255 కోట్లు చొప్పున వసూళ్లయ్యాయని ఆర్థిక శాఖ వెల్లడించింది.

నెట్‌వర్క్ ఆధునీకరణపై బిఎస్‌ఎన్‌ఎల్ దృష్టి

- హెచ్‌ఎఫ్‌సిఎల్‌తో రూ.1,127 కోట్ల డీల్



న్యూఢిల్లీ : ప్రభుత్వ టెలికం కంపెనీ బిఎస్‌ఎన్‌ఎల్ నెట్‌వర్క్ ఆధునీకరణపై మరింత దృష్టి సారించింది. సంస్థ ఆప్టికల్ ట్రాన్స్‌పోర్ట్ నెట్‌వర్క్ (ఒటిఎన్) ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను పూర్తిగా మార్చనుంది. ఇందుకోసం హెచ్‌ఎఫ్‌సిఎల్ లిమిటెడ్‌కు రూ.1,127 కోట్ల విలువ చేసే భారీ ఆర్డర్‌ను ఇచ్చింది. బిఎస్‌ఎన్‌ఎల్ చేపట్టే సమగ్ర నెట్‌వర్క్ అప్‌గ్రేడ్ కేవలం కంపెనీ బ్రాడ్‌బ్యాండ్ సేవల అవసరాలను తీర్చడమే కాకుండా రాబోయే సంవత్సరాల్లో మెరుగైన 4జి సేవలను అందించడంతోపాటు 5జి సర్వీస్‌పైనా దృష్టి పెడుతున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. అత్యాధునిక ఆప్టికల్ టెక్నాలజీని అమలు చేయడానికి నోకియా నెట్‌వర్క్‌తో వ్యూహాత్మకంగా భాగస్వామ్యం కుదుర్చుకున్నామని హెచ్‌ఎఫ్‌సిఎల్ వెల్లడించింది.

మార్కెట్లకు తొలి రోజు స్వల్ప లాభాలు

ముంబయి : కొత్త ఏడాది 2024 తొలి రోజు దేశీయ స్టాక్ మార్కెట్లు స్వల్ప లాభాలతో ముగిశాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు.. మధ్యాహ్నం తర్వాత కొంత కొనుగోళ్ల మద్దతు లభించింది. తుదకు బిఎస్‌ఇ సెన్సెక్స్ 31.68 పాయింట్లు పెరిగి 71,272 వద్ద ముగిసింది.

ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 10.50 పాయింట్ల స్వల్ప లాభంతో 21,742 వద్ద నమోదయ్యింది. నిఫ్టీలో నెస్లే, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, కోల్ ఇండియా షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. మరోవైపు ఐషర్ మోటార్స్, భారతీ ఎయిర్‌టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఆటో, హిందాల్కో షేర్లు అధిక ఒత్తిడిని ఎదుర్కొన్న వాటిలో ఉన్నాయి.

ఎస్ బ్యాంక్ రూ.3 కోట్ల జరిమానా

న్యూఢిల్లీ : ఎస్ బ్యాంక్‌కు జిఎస్‌టి అధికారులు రూ.3 కోట్ల పన్ను నోటీసును జారీ చేశారు. పన్ను చెల్లింపుల సంబంధిత సమస్యల కారణంగా తమిళనాడు జిఎస్‌టి విభాగం నుంచి రూ.3 కోట్ల పన్ను నోటీసును అందుకుంది. గతంలో ఈ తరహా నోటీసులను అధికారులు ఇచ్చారు.

ఎఎఫ్‌ఎం విజేతగా ఎం సాయిదీప్



హైదరాబాద్ : గత 69 ఏళ్ల అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ మోటార్ సైకిలిస్ట్స్ (ఎఎఫ్‌ఎం) చాంపియన్‌షిప్‌లో తొలి సారి భారతీయుడు ఎం సాయిదీప్ విజేతగా నిలిచారు. అమెరికా కాలిఫోర్నియాలో జరిగిన రేసింగ్‌లో ఆయన గుర్తింపు పొందారు. 2023 సంవత్సరానికి గానీ జరిగిన అన్ని సీజన్లలో అతి వేగవంతమైన రేసుల్లన్నింటిని నిర్ణీత సమయంలోనే పూర్తి చేసి తాను, తన బృందం కలిసి అద్భుతమైన ప్రతిభను కనబరిచి విజేతగా నిలిచినట్లు సాయిదీప్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా భారత్ రేసింగ్‌ల్లో ప్రతిభను చాటేలా.. వాటి ప్రాముఖ్యతపై అందరికి అవగాహన కల్పించేలా కృషి చేస్తానన్నారు.

బ్యాంక్‌లకు చేరిన 97% పెద్ద నోట్లు



ముంబయి : ఇప్పటి వరకు 97 శాతం విలువ చేసే రూ. 2,000 నోట్లు బ్యాంక్‌లకు చేరాయని ఆర్‌బిఐ వెల్లడించింది. 2023 డిసెంబర్ 29వ తేదీ వరకు 97.38 శాతం తిరిగి బ్యాంకుల్లోకి వచ్చాయని తెలిపింది. పెద్ద నోటును ఉపసంహరించుకుంటున్నట్లు 2023 మేలో ప్రకటించిన విషయం తెలిసిందే. అప్పటి వరకు దాదాపు రూ.3.56 లక్షల కోట్ల విలువ చేసే రూ.2వేల నోట్లు చెలామణిలో ఉన్నాయి. కాగా.. డిసెంబర్ 29వ తేదీ నాటికి రూ. 9,330 కోట్లు ఇంకా బ్యాంక్‌లకు రాకుండా మార్కెట్‌లో ఉండిపోయాయని ఆర్‌బిఐ వెల్లడించింది. ఇప్పటికీ పెద్ద నోట్లకు లీగల్ గుర్తింపు ఉందన్నారు. గతేడాది అక్టోబర్ 7వ తేదీ వరకు అన్ని బ్యాంకుల్లో రెండు వేల నోట్లను డిపాజిట్లను స్వీకరించారు. ఆ తర్వాత నుంచి ఆర్‌బిఐ రీజినల్ ఆఫీసుల్లో మాత్రమే ఈ నోట్లను తీసుకుంటున్న విషయం తెలిసిందే.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	63,870	-	---
22 క్యారెట్లు	58,550	-	---
కిలో వెండి	80,000	-	---



చికెన్ ధరలు హైదరాబాద్

బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ.	110
రిటైల్ (లైవ్)	రూ.	132
స్కిన్‌తో	రూ.	191
స్కిన్‌లెస్	రూ.	218

ఎన్‌ఆర్‌ఐలలో భయాందోళనలు

బైడెన్‌ను నిలదీస్తున్న అమెరికా సెనెటర్లు

మా భద్రత మాటేమిటంటున్న హక్కుల కార్యకర్తలు



న్యూఢిల్లీ : విదేశాలలో సిక్కు వేర్పాటువాదులను అంత మొందించేందుకు జరిగిన కుట్రలు ఆ మతస్తులలోనూ, ఇతర దేశాలలో నివసిస్తున్న భారతీయులలోనూ భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. కెనడాలో సిక్కు వేర్పాటువాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు గురైన విషయం, అలాగే ఉత్తర అమెరికాలో సిక్కు వేర్పాటువాదిని హతమార్చేందుకు కుట్ర జరిగిన విషయం తెలిసిందే. ఈ రెండు ఉదంతాల వెనుక నరేంద్ర మోడీ ప్రభుత్వ ప్రమేయం ఉన్నదని విమర్శలు కూడా వచ్చాయి. విదేశాలలో తనను విమర్శిస్తున్న వారిని భయపెట్టి, వారి గొంతు నొక్కేందుకే మోడీ ప్రభుత్వం ఈ చర్యలకు పూనుకుందన్న ఆరోపణలు కూడా వినవచ్చాయి. నిజ్జర్ హత్యతో భారత ప్రభుత్వానికి సంబంధం ఉన్నదని కెనడా ప్రధాని జస్టిస్ ట్రోడో ఆరోపించగా దానిని భారత్ తోసిపుచ్చింది.

ఏదేమైనా పరిస్థితి తీవ్రతను పలువురు అమెరికా శాసనకర్తలు గుర్తించారు. భారత ప్రధాని మోడీతో తమ దేశాధ్యక్షుడు బైడెన్ నెరపుతున్న బేషరతు సంబంధాలను ప్రశ్నించారు. ఇటీవల జరిగిన అమెరికా సెనెట్ విదేశీ వ్యవహారాల కమిటీ సమావేశంలో పలువురు సెనెటర్లు మోడీ ప్రభుత్వ చట్టవిరుద్ధ చర్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. మరో ముఖ్యమైన విషయమేమంటే అమెరికాలో సిక్కు వేర్పాటువాది హత్యకు జరిగిన కుట్రపై ఆందోళన వ్యక్తం చేస్తూ భారత మూలాలున్న ఐదుగురు అమెరికా సెనెటర్లు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. అయితే బైడెన్ ప్రభుత్వం మాత్రం దీనిని గురించి పెద్దగా పట్టించుకోలేదు. కుట్రపై విచారణ జరిపిస్తామని మోడీ ఇచ్చిన హామీతో బైడెన్ సంతృప్తి చెందినట్లు కన్పించింది.

భారత్‌లో మానవ హక్కులను, మతస్వేచ్ఛను మోడీ ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శిస్తున్న వారికి తాజా పరిణామాలు భయానక సంకేతాన్ని అందించాయి. భారత ప్రభుత్వం అమెరికా పౌరులను లక్ష్యంగా చేసుకోవడాన్ని తక్షణమే నిలిపివేయాలని బైడెన్ ప్రభుత్వం ప్రత్యక్షంగా డిమాండ్ చేయనంత వరకూ మోడీ విమర్శకులపై ఇలాంటి దాడులు జరుగుతూనే ఉంటాయన్న భయాందోళనలు వారిలో వ్యక్తమవుతున్నాయి. 'మోడీ లక్ష్యాల జాబితాలో తర్వాతి స్థానం మాదేనా?' అని పలువురు హక్కుల కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. అమెరికా భూభాగంలో మోడీ ప్రభుత్వం తమను లక్ష్యంగా చేసుకుంటే బైడెన్ పట్టించుకుంటారా అని కూడా వారు నిలదీస్తున్నారు.

హిందూస్ ఫర్ హ్యూమన్ రైట్స్ (హెచ్‌ఎఫ్‌హెచ్‌ఆర్) సంస్థ పైన మోడీ ప్రభుత్వం, బీజేపీ ఇప్పటికే పలు సందర్భాలలో దాడులు చేసింది. ఈ సంస్థను లక్ష్యంగా చేసుకొని అమెరికాకు చెందిన ట్విటర్ హాండిల్ 'డిస్‌ఇన్ఫో ల్యాబ్ (డీఎల్)'లో పలువురు బీజేపీ నేతలు ట్వీట్లు చేస్తున్నారు. ఉదాహరణకు గత సంవత్సరం జూన్‌లో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ఓ టీవీ ఛానల్‌తో మాట్లాడుతూ హెచ్‌ఎఫ్‌హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సునీతా విశ్వనాథ్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. భారత్‌ను నాశనం చేసేందుకు రాహుల్ గాంధీ, జార్జ్ సొరోస్‌తో కలిసి సునీత అంతర్జాతీయ కుట్ర పన్నారని అభియోగం మోపారు. ఆ తర్వాత సునీతను లక్ష్యంగా చేసుకొని బీజేపీ నేతలు మూకుమ్మడిగా ట్వీట్ల దాడి జరిపారు. సునీతను, హెచ్‌ఎఫ్‌హెచ్‌ఆర్‌ను అప్రదిష్టపాలు చేసేందుకు విశ్వప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో భారత్‌లో హెచ్‌ఎఫ్‌హెచ్‌ఆర్‌తో పాటు ఇండియన్ అమెరికన్ ముస్లిం కౌన్సిల్ (ఐఏఎంసీ) ట్విటర్ ఖాతాలను అక్టోబరులో బ్లాక్ చేశారు. ఐటీ చట్టాన్ని ఉల్లంఘించిందంటూ ఆరోపణ మోపారు. అయితే చట్టాన్ని ఎలా, ఎప్పుడు ఉల్లంఘించిందో మాత్రం చెప్పలేదు. దీనిపై హెచ్‌ఎఫ్‌హెచ్‌ఆర్ న్యాయ పోరాటం చేస్తోంది. ఇంతా చేస్తే హెచ్‌ఎఫ్‌హెచ్‌ఆర్ ఫాలోవర్ల సంఖ్య కేవలం 30 వేలు మాత్రమే. అదో చిన్న సంస్థ. మోడీని గుడ్డిగా విశ్వసించే బీజేపీ నాయకులు చివరికి వ్యక్తిత్వ హననానికి కూడా పాల్పడుతున్నారు. ఈ సంస్థ యాజమానులను అసభ్యంగా దూషిస్తూ, హెచ్చరిస్తూ ఇ-మెయిల్స్ కూడా పంపుతున్నారు. ఓ చిన్న సంస్థపై ఇంత కక్షసాధింపు ఎందుకని హెచ్‌ఎఫ్‌హెచ్‌ఆర్ ప్రశ్నించింది. ఈ విమర్శలకు, ఆరోపణలకు, బెదిరింపులకు అమెరికా ట్విటర్ హాండిల్ డీఎల్ వేదికగా మారింది.

'ఆమె'కు వేధింపులు | గతేడాది 28,811 ఫిర్యాదులు

- 55 శాతం యూపీ నుంచే
- ఎన్సీడబ్ల్యూ సమాచారం



న్యూఢిల్లీ : దేశంలో ఎన్ని కఠిన చట్టాలు వచ్చినా మహిళలపై వేధింపులు, నేరాలు ఆగటం లేదు. ప్రభుత్వాలు సైతం వారికి భద్రత కల్పించటంలో విఫలమవుతున్నాయి. మహిళలపై నేరాలకు సంబంధించి గతేడాది మొత్తం 28 వేలకు పైగా ఫిర్యాదులు అందాయి. ఇందులో అత్యధికంగా 55 శాతం బీజేపీ పాలిత యూపీ రాష్ట్రం నుంచే కావటం గమనార్హం. జాతీయ మహిళా కమిషన్ (ఎన్సీడబ్ల్యూ) ఈ విషయాన్ని వెల్లడించింది.

పలు వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులు

ఎన్సీడబ్ల్యూ సమాచారం ప్రకారం.. గతేడాది మహిళలపై నేరాలకు సంబంధించి 28,811 ఫిర్యాదులు అందాయి. గృహ హింస కాకుండా వేధింపులతో కూడిన గౌరవ హక్కు కేటగిరీలో అత్యధికంగా8,540 ఫిర్యాదులు అందాయి. దీని తర్వాత గృహ హింసపై 6,274 ఫిర్యాదులు వచ్చాయి. వరకట్న వేధింపుల ఫిర్యాదులు 4,797, వేధింపుల ఫిర్యాదులు 2,349, మహిళలపై పోలీసు ఉదాసీనత 1,618, లైంగికదాడి, లైంగికదాడికి ప్రయత్నించిన ఫిర్యాదులు 1,537గా నమోదయ్యాయి. లైంగిక వేధింపులపై 805 ఫిర్యాదులు, సైబర్ క్రైమ్‌లపై 605, స్టాకింగ్‌పై 472, గౌరవ నేరాలకు సంబంధించి 409 ఫిర్యాదులు వచ్చాయి.

రాష్ట్రాల వారీగా ఇలా..

యూపీలో అత్యధికంగా 16,109, ఢిల్లీలో 2,411, మహారాష్ట్రలో 1,343 ఫిర్యాదులు నమోదయ్యాయి. బీహార్‌లో 1,312, మధ్యప్రదేశ్‌లో 1,165, హర్యానాలో 1,115, రాజస్థాన్‌లో 1,011, తమిళనాడులో 608, పశ్చిమ బెంగాల్‌లో 569, కర్నాటకలో 501 ఫిర్యాదులందాయి. 2014లో కేంద్రంలో మోడీ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించిన ఫిర్యాదుల్లో 2022లో అత్యధికంగా (30,864) నమోదయ్యాయి.

సామూహిక లైంగికదాడి కేసులో ముగ్గురు వ్యక్తులు అరెస్టు


లక్నో : గతేడాది నవంబర్‌లో యూపీలోని వారణాసిలో గల ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ-బనారస్ హిందూ యూనివర్శిటీ (ఐఐటీ-బీహెచ్‌యూ) క్యాంపస్‌లో విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడిన ముగ్గురు వ్యక్తులను యూపీ పోలీసులు అరెస్టు చేశారు. ఫిర్యాదుదారు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నవంబరు 1న రాత్రి స్నేహితురాలితో కలిసి హాస్టల్ నుంచి బయటకు వెళ్లారు. మోటార్‌సైకిల్‌పై అక్కడికి వచ్చిన ముగ్గురు వ్యక్తులు ఆమెను ఒక నిర్జన ప్రాంతానికి తీసుకెళ్లారు. అనంతరం ఆ వ్యక్తులు ఆ మహిళను బట్టలు విప్పి ఫోటోలు తీసి వీడియో తీశారు. ఆమె ఫోన్ నంబర్ తీసుకున్న 15 నిమిషాల తర్వాత బాధితురాలిని పంపించారు. ఈ ఘటనతో యూనివర్శిటీ విద్యార్థులు నిరసనకు దిగారు. క్యాంపస్‌లోకి బయటి వ్యక్తుల ప్రవేశాన్ని నిషేధించాలని డిమాండ్ చేశారు. కాగా, అరెస్టయిన ముగ్గురు వ్యక్తులను కునాల్ పాండే, సాక్షం పటేల్, అభిషేక్ చౌహాన్‌గా గుర్తించినట్టు పోలీసులు తెలిపారు.

కాగా, నిందితులకు బీజేపీతో సంబంధాలున్నాయని ప్రతిపక్షాలు ఆరోపించాయి. సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ) చీఫ్ అఖిలేష్ యాదవ్ సోషల్ మీడియా పోస్ట్‌లో అరెస్టయిన వారు సీనియర్ నాయకుల కింద పని చేస్తున్నవారని ఆరోపించారు. ఈ కేసులో బలమైన సాక్ష్యాధారాలు, పెరుగుతున్న ప్రజల ఆగ్రహం కారణంగా యూపీ ప్రభుత్వం నిందితులను అరెస్టు చేయవలసి వచ్చిందని ఆయన వివరించారు. "మహిళల గౌరవంతో బీజేపీ ఎలా ఆడుకుంటున్నదో, అఘాయిత్యాలు, వేధింపులు, లైంగికదాడులకు పాల్పడిన వారికి రక్షణ కల్పిస్తున్నదని దేశవ్యాప్తంగా ప్రతి మహిళా చూస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీకి మహిళలు ఒక్క ఓటు కూడా వేయరు. బీజేపీ ఓటమికి మహిళలే కారణమవుతారు" అని అఖిలేశ్ యాదవ్ పేర్కొన్నారు.

ఆధారే ఆధారం !

- అనుసంధానం చేసుకుంటేనే ఇకపై ఉపాధి హామీ వేతనాలు
- అనర్హులుగా తేలిన 34శాతం మంది జాబ్ కార్డు హోల్డర్లు





న్యూఢిల్లీ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఆధార్‌తో అనుసంధానించి వేతనాలు చెల్లించే విధానం సోమవారం ప్రారంభమైంది. ఈ విధానంపై ఇప్పటికే పలు విమర్శలు వచ్చినప్పటికీ ప్రభుత్వం వాటిని బేఖాతరు చేసింది. జాబ్ కార్డులతో ఆధార్ అనుసంధానం కాని కార్మికులకు ఇకపై వేతనాలు లభించే అవకాశం లేకుండా పోయింది. ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డులు కలిగిన వారిలో గత నెల 27వ తేదీ నాటికి 34.8% మందికి ఆధార్ నెంబరుతో అనుసంధానం జరగలేదు.

ఉపాధి హామీ పథకంలో ఆధార్ ఆధారిత చెల్లింపుల పద్ధతిని గత సంవత్సరం జనవరి 30వ తేదీ నాడే తప్పనిసరి చేశారు. అయితే దీనిపై పలు విజ్ఞాపనలు అందడంతో గడువును ఐదుసార్లు పొడిగించారు. చివరికి సోమవారం నుండి ఆధార్ ఆధారిత చెల్లింపులు మొదలయ్యాయి. ఈ పద్ధతి కింద కార్మికుడి బ్యాంక్ ఖాతా, జాబ్ కార్డు... ఈ రెండూ ఆధార్‌తో అనుసంధానం కావాల్సి ఉంటుంది. అంతేకాదు...ఈ ఖాతా భారత జాతీయ చెల్లింపుల కార్పొరేషన్ 'మ్యాపర్'తో కూడా అనుసంధానం కావాలి.

ఆధార్ అనుసంధానాన్ని తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ చేసినప్పటి నుండీ కార్మికుల జాబ్ కార్డుల తొలగింపు గణనీయంగా పెరిగింది. విద్యావేత్తలు, హక్కుల కార్యకర్తలతో కూడిన 'లిబ్‌టెక్ ఇండియా' కన్సార్టియం తెలిపిన వివరాల ప్రకారం గత 21 నెలలలో 7.6 కోట్ల మంది కార్మికులను ఈ వ్యవస్థ నుండి తొలగించారు.

కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ అందించిన సమాచారం ప్రకారమే డిసెంబర్ 27వ తేదీ నాటికి జాబ్ కార్డు హోల్డర్లలో 34.8% మంది తాజా చెల్లింపుల పద్ధతిని అనర్హులు అయ్యారు. గత మూడు ఆర్థిక సంవత్సరాలలో కనీసం ఒక్క రోజైనా పనిచేసిన కార్మికులలో 12.7% మంది ఇప్పటికీ చెల్లింపుల విధానంతో అనుసంధానం కాలేదు. గ్రామీణ కుటుంబాలకు ఏడాదిలో కనీసం 100 రోజులు పని కల్పించేందుకు ఉద్దేశించిన ఈ పథకం ప్రభుత్వ అలసత్వం, నిర్లక్ష్యం కారణంగా నీరుకారిపోతోంది. ఈ పథకానికి మంచి ఆదరణ ఉన్నప్పటికీ ప్రభుత్వం దానిపై తగిన శ్రద్ధ చూపడం లేదు. 2023 బడ్జెట్‌లో ఈ పథకానికి కేటాయింపులు కూడా గణనీయంగా తగ్గించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.89,400 కోట్లు కేటాయించిన ప్రభుత్వం 2023-24లో దానిని రూ.60,000 కోట్లకు కుదించింది.

మణిపూర్ హింసను 'చర్చి' ఉపేక్షించదు

క్రైస్తవులపై సంఘ్ పరివార్ ప్రేమ ఓట్ల కోసమే : కేరళ సీఎం పినరయి విజయన్



న్యూఢిల్లీ : మణిపూర్ హింసను 'చర్చి' మర్చిపోదనీ, ఓట్ల కోసమే క్రైస్తవులపై సంఘ్ పరివార్ ప్రేమను గుప్పిస్తున్నదని కేరళ సీఎం పినరయి విజయన్ అన్నారు. పాలస్తీనా ప్రజలపై జియోనిస్ట్ శక్తులు మారణహోమం లాంటి క్రూరత్వానికి సమానమైన హింసను మణిపూర్‌లోని ఒక నిర్దిష్ట సమాజం వారి మత విశ్వాసం కారణంగా మాత్రమే అనుభవిస్తున్నారని అన్నారు. "జియోనిస్టులు పాలస్తీనా ప్రజలు భూమి నుంచి తుడిచిపెట్టబడాలనీ, పాలస్తీనా అనేది మ్యాప్ నుంచి అదృశ్యం కావాలని కోరుకుంటున్నారు. మణిపూర్.. మ్యాప్ నుంచి కనుమరుగవడాన్ని సంఘ్ పరివార్ కోరుకోనప్పటికీ, ఆ గడ్డపై ఒక నిర్దిష్ట సమాజం జీవించడం వారికి ఇష్టం లేదని ఆ రాష్ట్రంలో జరిగిన సంఘటనలు రుజువు చేశాయి" అని త్రిక్కాకర అసెంబ్లీ నియోజకవర్గంలో సోమవారం జరిగిన నవకేరళ సదస్సులో విజయన్ అన్నారు. మణిపూర్ ప్రజలపై జరిగిన క్రూరత్వాన్ని అరికట్టడానికి వేలు కదపని అధికార పీఠంలోని వారు ఇప్పుడు అజ్ఞానాన్ని ప్రదర్శిస్తూ స్నేహపూర్వకంగా మాట్లాడుతున్నారని తెలిపారు. శత్రుత్వాన్ని అణిచివేసుకుంటూ స్నేహం కోసం చేసిన ప్రయత్నాలు ఓట్ల కోసమేనన్నారు. రాజ్యాంగం ప్రకారం మనది సెక్యులర్ దేశం అయినప్పటికీ కొన్ని ప్రాంతాలలో ప్రజల మత విశ్వాసాల కారణంగా హింస చెలరేగిందని ఆయన తెలిపారు. భారత్.. ప్రపంచ వ్యవహారాల్లో భారతీయులమైన మనకు గర్వకారణమైన స్థానాలను అవలంబించేదనీ, కానీ ఇప్పుడు అలా లేదనీ, గాజాపై దాడి జరిగిన వెంటనే భారత్ ఇజ్రాయెల్‌కు అండగా ఉన్నదని ప్రధాని ప్రకటించటం అవమానం కలిగించే విషయమని విజయన్ చెప్పారు.

అధ్యయనానికి ముందే అనుమతులు

హైడ్రో ప్రాజెక్టుల పర్మిషన్‌పై రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు

వ్యతిరేకిస్తున్న పర్యావరణ నిపుణులు

- 2013 చట్టానికి విరుద్ధంగా ఆదేశాలు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

నదీ పరీవాహక ప్రాంత సామర్థ్యం, ప్రభావ అంచనాపై అధ్యయనాలకు ముందు ప్రతిపాదిత జలవిద్యుత్ (హైడ్రో)ప్రాజెక్టులకు సూత్రప్రాయంగా అనుమతి ఇవ్వొచ్చని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీచేసింది. కాగా, దీనిని పర్యావరణ నిపుణులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఖచ్చితంగా చెప్పాలంటే 2013 ఆదేశాల ప్రకారం.. పర్యావరణం, అటవీ క్లియరెన్స్‌ను పరిగణనలోకి తీసుకునేటప్పుడు ప్రాజెక్టు ప్రభావం, దాని సామర్థ్య అధ్యయనాల ఫలితాలను ముందుగా పరిగణనలోకి తీసుకోవాలి. అయితే కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత రాష్ట్రాలకు ఇచ్చిన ఆదేశాలతో 2013 నాటి ఆర్డర్‌ను తుంగలో తొక్కినట్టయింది.

"వన్ (సంరక్షన్ ఏవం సంవర్ధన్) అధినియం-1980 కింద అనుమతి మంజూరుకు సమయం తీసుకుంటుంది. కనుక కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పులు (ఎంఇఎఫ్సిసి) శాఖ అటవీ సంరక్షణ విభాగం అధినియం కింద 'సూత్రప్రాయంగా' ఆమోదం మంజూరు చేయడాన్ని పరిగణించవచ్చని తెలిపింది. 2013 మే 28 నాటి ఆర్డర్ ప్రకారం క్యారీయింగ్ కెపాసిటీ స్టడీస్ (సీసీఎస్), క్యుములేటివ్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ స్టడీస్ (సీఐఎస్) నిర్వహించాలి. నదీ పరీవాహక ప్రాంతంలోని మొదటి హైడ్రో-ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ మినహా, పైన పేర్కొన్న ఆర్డర్‌లో పేర్కొన్న విధంగా సీసీఎస్, సీఐఎస్ వంటి అధ్యయనాలు చేయనవసరం లేని బేసిన్, అటువంటి అధ్యయన ఫలిత ఆధారంగా ఒక బేసిన్‌లో ఏదైనా జల విద్యుత్ ప్రాజెక్టును చేపట్టడానికి 'తుది అనుమతి' మంజూరు చేయబడుతుంది" అని రాష్ట్ర ప్రభుత్వాలకు రాసిన నోట్‌లో కేంద్ర మంత్రిత్వ శాఖ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది.

ఇది వన్ (సంరక్షన్ ఏవం సంవర్ధన్) అధినియం, లేదా అటవీ సంరక్షణ సవరణ చట్టం 2023 కింద, ప్రత్యేకించి వివిధ నదీ పరీవాహక ప్రాంతాల్లో ప్రతిపాదించిన చిన్న, మధ్యస్థ జలవిద్యుత్ ప్రాజెక్టులకు అనుమతుల మంజూరుకు ఈ ఆదేశాలు వర్తిస్తాయి. ఖచ్చితంగా చెప్పాలంటే, పర్యావరణం, అటవీ క్లియరెన్స్ కోసం జలవిద్యుత్ ప్రాజెక్టులను పరిశీలిస్తున్నప్పుడు ప్రాజెక్టు ప్రభావం, పరీవాహక సామర్థ్య అధ్యయనాల ఫలితాలను పరిగణనలోకి తీసుకుంటామని 2013 ఆర్డర్ పేర్కొంది. నదీ పరీవాహక ప్రాంతంలో ఒకటి కంటే ఎక్కువ జలవిద్యుత్ ప్రాజెక్టులను మంజూరు చేయాలంటే దాని సామర్థ్యం, పర్యావరణ ప్రభావ అధ్యయనాలు తప్పనిసరి అని మంత్రిత్వ శాఖ తెలిపింది. కొత్త ప్రాజెక్టుల మంజూరుకు ఈ నిబంధనలు వర్తిస్తాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. అందుబాటులో ఉన్న నదీ పరీవాహక అధ్యయనాల వివరాలను సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలతో మంత్రిత్వ శాఖ ప్రభావ అంచనా విభాగం పంచుకుంటుందని పేర్కొంది. నదీ పరీవాహక ప్రాంతం ప్రభావ అధ్యయనం పర్యావరణ ప్రవాహం, జీవవైవిధ్యం, బురద పారవేసే ప్రదేశాలు, ఈ ప్రాంతంలో ట్రాఫిక్ ప్రవాహం, పునరావాసం, పరిహారం వంటి ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుంటుందని మంత్రిత్వ శాఖ 2013లో తెలిపింది.

"ప్రభావ అంచనాను పూర్తి చేయడానికి బేసిన్‌లోని ఇతర ప్రాజెక్ట్‌ల ప్రభావాన్ని పొందుపరచడానికి ఇతర ప్రాజెక్ట్‌ల డెవలపర్ బాధ్యత వహించాలి. ఈ షరతు పర్యావరణ అనుమతులు (ఈసీ) ప్రక్రియలో రిఫరెన్స్ నిబంధనలు (టీఓఆర్) దశలోనే నిర్దేశించబడుతుంది. అటువంటి ప్రభావ అధ్యయనం చేసిన తర్వాత, దానిని నిపుణుల అంచనా కమిటీ (ఈఏసీ) ఫారెస్ట్ అడ్వైజరీ కమిటీ (ఎఫ్ఏసీ)తో పంచుకోవచ్చు" అని పేర్కొంది. "జీవవైవిధ్య భాగానికి సంబంధించి ప్రభావ అధ్యయనాన్ని ప్రత్యేక సంస్థల్లో ఒకదాని ద్వారా విడిగా చేయవచ్చు. అటువంటి ప్రాజెక్ట్‌ల కోసం ఈసీ/ఎఫ్సిపై సిఫార్సు చేస్తున్నప్పుడు, ఈఏసీ/ఎఫ్ఏసీ అటువంటి అధ్యయనాల ఫలితాలను పరిశీలిస్తుంది" అని తెలిపింది.

"చట్టం ప్రకారం నదీ పరీవాహక ప్రాంతాల ప్రభావ అంచనా లేకుండా అటువంటి ఏదైనా ప్రాజెక్ట్ కోసం సూత్రప్రాయంగా ఆమోదాలు మంజూరు చేయడం వలన విధినిర్వహణను పనికిరానిదిగా చేస్తుంది" అని సెంటర్ ఫర్ లీగల్ పాలసీలో క్లైమేట్ అండ్ ఎకోసిస్టమ్స్‌కు చెందిన దేబాదిత్యో సిన్హా అన్నారు. "కార్యనిర్వాహక అధికారి తన అధిక అధికార పరిధి కారణంగా ఈ చర్యలు అల్ట్రా వైర్లు (అధికారాలకు మించినవి) మాత్రమే కాకుండా, అటవీ సంరక్షణ చట్టం, నిబంధనల ఆదేశాలను కూడా ఉల్లంఘించి, పర్యావరణ భద్రతలను బలహీనపరుస్తాయి" అని అన్నారు.

కరీంనగర్
మంగళవారం
2 జనవరి 2024
నవతెలంగాణ మానవి 11
www.navatelangana.com

లింగపరమైన అడ్డంకులను అధిగమించి, ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన యుద్ధభూమిగా చెప్పుకునే సియాచిన్‌లో మొహరించిన మొదటి మహిళా వైద్య అధికారిగా కెప్టెన్ గీతికా కౌల్ నిలిచారు. సియాచిన్ యుద్ధ పాఠశాలలో కఠినమైన ఇండక్షన్ శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ ప్రదేశాన్ని 'ప్రపంచపు పైకప్పు' అని పిలుస్తుంటారు. ఇది అత్యంత ఎత్తైన ప్రాంతం మాత్రమే కాదు, అత్యంత క్లిష్టమైన వాతావరణ పరిస్థితులకు నిలయం. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ఆమె అక్కడికి చేరడం ఎందరికో స్ఫూర్తిదాయకం.





'ప్రపంచ పైకప్పు'కు చేరింది

స్నో లిపర్డ్ దళానికి చెందిన కెప్టెన్ గీతికా కౌల్ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన యుద్ధభూమి అయిన సియాచిన్‌లో సేవలందించిన భారత సైన్యానికి చెందిన తొలి మహిళా మెడికల్ ఆఫీసర్‌గా చారిత్రక ఘనత సాధించింది. ఇది హిమాలయాలకు ఉత్తర ప్రాంతంలో ఉంది. సియాచిన్ బాటిల్ స్కూల్లో అత్యంత కష్టంతో కూడిన ఇండక్షన్ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత ఆమె ఈ ఘనత సాధించింది. ఇప్పుడు అక్కడే ఆమె నియమించబడి తన విధులు నిర్వర్తిస్తుంది. ఈ కఠోర శిక్షణ శారీరక, మానసిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అత్యంత ఎత్తులో ఉన్న సియాచిన్‌లోని కష్టమైన వాతావరణ పరిస్థితులలో మనుగడ అత్యంత కష్టంతో కూడుకున్నది. అక్కడ జీవించాలంటే మానసికంగా, శారీరకంగా మనిషి సిద్ధపడి ఉండాలి. అలాగే నిర్దిష్ట వైద్య పద్ధతులపై కూడా అవగాహన తప్పనిసరి.

సగర్వంగా ప్రకటించింది

గీతికా సాధించిన ఈ విజయాన్ని ఇండియన్ ఆర్మీకి చెందిన ఫైర్ అండ్ ఫ్యూరీ కార్ప్స్ సోషల్ మీడియాలో సగర్వంగా ప్రకటించింది. అసాధారణమైన విజయంగా దీన్ని గుర్తించి సైన్యంలో మహిళలు చేరేవిధంగా ప్రోత్సహించడంలో గీతికా చేరిన మైలురాయి ఎంతో దోహద పడుతుందని నొక్కి చెప్పింది. ఎటువంటి కఠినమైన పరిస్థితులనైనా మహిళలు ఎదుర్కోగలరు అని ఆమె చేసింది. తరతరాలుగా పురుషుల ఆధిపత్యం వహించే పాత్రలలో మహిళలు కూడా రాణించగలరు అని ఆమె నిరూపించింది.





ప్రాణాలను సైతం పణంగా పెట్టి

తాను సాధించిన ఈ ఘనతపై కెప్టెన్ గీతిక సంతోషం వ్యక్తం చేసింది. దీంతో పాటు దేశానికి సేవ చేసేందుకు తనను ఎంపిక చేసి ఈ చారిత్రాత్మక ఘట్టానికి సాక్షిగా నిలిచిన భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. దేశం కోసం ప్రతి కర్తవ్యాన్ని నిర్వహిస్తానని, ప్రాణాలను సైతం పణంగా పెట్టి దేశాన్ని కాపాడుతానని ఆమె తెలిపింది. ఇండియన్ ఆర్మీకి చెందిన ఫైర్ అండ్ ఫ్యూరీ కార్ప్స్ సోషల్ మీడియాలో తన చిత్రంతో పాటు ఆమె ఈ విషయాలను మనతో పంచుకుంది.

ముఖ్యమైన ప్రాంతం

సియాచిన్ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన యుద్ధభూమి మాత్రమే కాదు ఇది భారతదేశానికి, పాకిస్తాన్‌కు చాలా ముఖ్యమైనది. ఇది హిమాలయాలలోని కారకోరం శ్రేణి తూర్పు భాగంలో సముద్ర మట్టానికి దాదాపు 5753 మీటర్ల ఎత్తులో అంటే 20 వేల అడుగుల ఎత్తులో విస్తరించి ఉంది. ఈ యుద్ధభూమి నుండి భారత ఆర్మీ సైనికులు లేహ్, లడఖ్, చైనాలపై నిఘా ఉంచుతారు. సియాచిన్‌లో దాదాపు పదివేల మంది సైనికులు నిత్యం మోహరించి వుంటారు. ఇక్కడ పాదరసం ఎప్పుడూ మైనస్‌లోనే ఉంటుంది. భారత సైన్యం 1984లో సియాచిన్‌లో తన సైనిక స్థావరాన్ని ఏర్పాటు చేసుకుంది. ఈ ప్రాంతంలో మోహరించిన సైనికులకు ఏటా కోట్లాది రూపాయలు ఖర్చవుతున్నాయి. శత్రువుల నుండి దేశ సరిహద్దులను రక్షించడానికి భారత ఆర్మీ సైనికులు ఇక్కడ నిత్యం మంచు కలిసి జీవిస్తుంటారు.

మొబైల్ కమ్యూనికేషన్

ఈ ఏడాది అక్టోబర్‌లో భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్, కొత్త బేస్ ట్రాన్స్‌సీవర్ స్టేషన్‌ని ఏర్పాటు చేసి సియాచిన్‌లో నివసించే సైనికులకు కమ్యూనికేషన్ మద్దతును మెరుగుపరిచింది. సియాచిన్ వారియర్స్ భాగస్వామ్యంతో ఈ ప్రయత్నం 15,500 అడుగుల ఎత్తులో ఉన్న సైనికులకు మొబైల్ కమ్యూనికేషన్ సేవలను అందించడానికి రూపొందించబడింది. ఇప్పటి వరకు ఆ ప్రాంతంలో పని చేసే సైనికులు తమ కుటుంబ సభ్యులతో మాట్లాడే అవకాశం ఉండేది కాదు. బీఎస్ఎన్ఎల్ చేసిన ఈ కృషి ప్రపంచంలోని అత్యంత విపరీతమైన, ఎత్తైన యుద్ధభూమిలో సేవ చేస్తున్నప్పుడు వారి కుటుంబాలతో సన్నిహితంగా ఉండటానికి వీలు కల్పిస్తుంది.

ప్రొటీన్లు కావాలంటే...!

ఆరోగ్యానికి ప్రొటీన్లు చాలా ముఖ్యమైనవి. ఇవి శరీరంలోని కణాలకు, కణజాలాలకు సమస్యలు వచ్చినప్పుడు వాటిని తిరిగి ఆరోగ్యవంతంగా చేయటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. అయితే అన్ని ఆహార పదార్థాలలో ప్రొటీన్లు ఒకే విధంగా ఉండవు. కొన్నింటిలో ప్రొటీన్లతో పాటు కొవ్వు కూడా ఉంటుంది. వీటిని తినటం వల్ల ప్రొటీన్లతో పాటుగా కొవ్వు కూడా చేరుతుంది. అందువల్ల ప్రొటీన్లు అదనంగా కావాల్సిన వారు కొన్ని రకాల ఆహారపదార్థాలు తినాలని పౌష్టికాహార నిపుణులు సూచిస్తున్నారు. అవేంటంటే...

గుడ్డు



ప్రొటీన్లు అదనంగా కావాల్సిన వారు గుడ్లను తప్పనిసరిగా తినాలి. వీటి ద్వారా లభించే ప్రొటీన్లను శరీరం వంద శాతం వినియోగించు కుంటుంది. అంతే కాకుండా వీటిలో కొవ్వు శాతం కూడా చాలా తక్కువగా ఉంటుంది.

తోఫు

సోయాబీన్లను బాగా నానపెట్టి, వాటి నుంచి తోఫును తయారు చేస్తారు. తోఫులో శరీరానికి తప్పనిసరిగా కావాల్సిన తొమ్మిది అమినో యాసిడ్స్ ఉంటాయి. అంతే కాకుండా దీనిలో ఐరన్, కాల్షియం కూడా ఎక్కువగానే ఉంటాయి. గుండె జబ్బులు, ఓస్టియో పోరోసిస్ వంటి వ్యాధులు ఉన్నవారు తప్పనిసరిగా తినాల్సిన ఆహారమిది.



పిస్తా



పిస్తాలో ప్రొటీన్‌తో పాటు ఫైబర్ కూడా ఉంటుంది. ప్రతి రోజూ సాయంత్రం క్రమం తప్పకుండా కొన్ని పిస్తా పప్పులను తినటం వల్ల మన శరీరానికి అవసరమైన ప్రొటీన్లు . లభిస్తాయని పౌష్టికాహార నిపుణులు సూచిస్తున్నారు.

పప్పుధాన్యాలు

పెసర్లు, బొబ్బర్లు, రాజ్మా వంటి పప్పుధాన్యాలలో ప్రొటీన్ చాలా ఉంటుంది. ఒక కప్పు పప్పుధాన్యాల్లో 18 గ్రాముల ప్రొటీన్, 15 గ్రాముల ఫైబర్ ఉంటుందని పౌష్టికాహార నిపుణులు పేర్కొం టుంటారు. రోజూ క్రమం తప్పకుండా పప్పు ధాన్యాలు తినే వారికి ఎటు వంటి హృద్రోగ సమస్యలు రావు.



మత్తు దించారు..

(మొదటిపేజీ తరువాయి)

అన్ని చర్యలు చేపట్టారు. మద్యం సేవించి వాహనాలు నడుపొద్దంటూ ముందు నుంచే అధికారులు హెచ్చరిస్తూ వచ్చారు. మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడంతో నియంత్రణ కోల్పోతారని, ఈ క్రమంలోనే అధిక శాతం రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పదేపదే చెప్పుతూ వచ్చారు. అయినా కొందరు వాహనదారులు పోలీసుల సూచనలను పట్టించుకోలేదు. పట్టుకున్నప్పుడు చూద్దాంలే అంటూ పీకలదాక మద్యం సేవించి వాహనాలపై దూసుకెళ్లారు. ఈ క్రమంలో హైదరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో 1760 మంది పోలీసులకు చిక్కారు.

1760 మందికిపైగా కేసులు

న్యూఇయర్ వేడుకల సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు నగరంలో బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మాదాపూర్, నాంపల్లి, నారాయణగూడ, కాచిగూడ, మీర్‌చౌక్, అంబర్‌పేట్, చార్మినార్, నెక్లెస్ రోడ్‌తోపాటు మరో 31 ప్రాంతాల్లో ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మందు బాబులపై కొరఢా ఝులిపించారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి 1వ తేదీ తెల్లారే వరకు హైదరాబాద్, రాచకొండ రెండు కమిషనరేట్ల పరిధిల్లో 1760కి పైగా మద్యం ప్రియులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 1243 మంది మద్యం ప్రియులు నగరంలో పోలీసులకు చిక్కారు. అందులో 1066 ద్విచక్రవాహనదారులు కాగా, 42 మంది ఆటో డ్రైవర్లు, 135 మంది కార్లు నడిపినవారు ఉన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎల్బీనగర్, వనస్థలిపురం, ఇబ్రాహీంపట్నం, ఉప్పల్, మల్కాజ్‌గిరి, కుషాయిగూడ, చౌటుప్పల్, భువనగిరి, యాదాద్రి డివిజన్‌ల పరిధిలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో 517 మంది వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు చిక్కారు. వీరిలో ద్విచక్రవాహనదారులు 431 మంది కాగా 10 మంది ఆటోవాలాలు, 76 మంది కారు నడిపిన వారు ఉన్నారు. వీరందరికి కౌన్సిలింగ్ నిర్వహించి, కోర్టులో ప్రవేశపెడతామని ఆయా కమిషనర్లు తెలిపారు.

కె-స్మార్ట్‌ను ఆవిష్కరించిన కేరళ

(మొదటిపేజీ తరువాయి)

అన్ని సేవలను అందుబాటులోకి తీసుకుని వస్తుందని అన్నారు. కేరళ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని తరగతులకు చెందిన ప్రజలందరూ అధునిక సాంకేతికత వృద్ధిని వినియోగించుకునే విధంగా అడుగులు వేస్తోందని, రాష్ట్రంలో దాదాపు 45 వేల తరగతి గదులను హైటెక్‌గా మార్చడమే ఇందుకు ఉదాహరణగా ముఖ్యమంత్రి విజయన్ గుర్తు చేశారు. అలాగే 2023లో అన్ని పంచాయితీల్లో ప్రవేశపెట్టిన ఇంటిగ్రేటెడ్ లోకల్ గవర్నెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా దాదాపు 250 సేవలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. ఈ వ్యవస్థతో ఏడాదికి సుమారు ఒక కోటి ఫైళ్లపై నిర్ణయాలు తీసుకోవచ్చునని ముఖ్యమంత్రి తెలిపారు. పబ్లిక్ ప్రదేశాల్లో ఉచిత వై-ఫై ప్రాజెక్టు అయిన కె-ఫోన్‌లో భాగంగా ఇప్పటి వరకూ 2 వేలకు పైగా హాట్‌స్పాట్లను గుర్తించామని తెలిపారు.

పారిశుధ్య కార్మికులతో కేటీఆర్ వేడుకలు

(మొదటిపేజీ తరువాయి)

తీసుకురావాలని కోరారు.

కేటీఆర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తెలంగాణ భవన్లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను పలువురు నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారిలో మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మెన్లు రాజీవ్ సాగర్, దూదిమెట్ల బాలరాజుయాదవ్, నగేశ్, పలువురు విద్యార్థి నాయకులు, పార్టీశ్రేణులున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేలాది మంది కార్యకర్తలను కేటీఆర్ కలిశారు.

వణికిన జపాన్

(మొదటిపేజీ తరువాయి)

అలలు 1.2 మీటర్ల నుంచి ఐదు మీటర్ల ఎత్తు వరకూ ఎగిశాయి. భూకంపం ధాటికి అనేక చోట్ల మౌలిక సదుపాయాలు చిన్నాభిన్నమయ్యాయి. ప్రాణభయంతో ప్రజలు పరుగులు తీశారు. కోస్తా ప్రాంతాలైన ఇషికావా, నిగేట్, టొయామాలో వాతావరణ విభాగం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. భూకంపం ధాటికి అనేక ఇండ్లు దెబ్బతిన్నాయి. వాజిమా నగరంలో 30 నివాస గృహాలు నేలమట్టమయ్యాయి. కొన్ని చోట్ల అగ్ని ప్రమాదాలు సంభవించాయి. జాతీయ రహదారులను మూసేశారు. ప్రజలను ఖాళీగా ఉన్న మైదాన ప్రాంతాలకు వెళ్లాల్సిందిగా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. భూకంపం ప్రభావం ఎక్కువగా పడిన ఇషికావా జిల్లాలో 36 వేలకు పైగా ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో చీకట్లు కమ్ముకున్నాయి. సహాయ చర్యలలో పాల్గొనేందుకు సైన్యాన్ని రంగంలోకి దింపారు. జరిగిన నష్టాన్ని అంచనా వేయడంలో అధికారులు నిమగ్నమయ్యారు. వాజిమాకు సుమారు 500 కిలోమీటర్ల దూరంలోని రాజధాని టోక్యోలో సైతం ఇళ్లు దెబ్బతిన్నాయి. అత్యంత వేగంతో నడిచే రైలు సర్వీసులను నిలిపివేశారు. ఇషికావా, టొయామా రాష్ట్రాలలో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. టెలికం, ఇంటర్నెట్ సేవలు కూడా నిలిచిపోయాయి. టొయామా, ఇషికావా నగరాలకు బయలుదేరిన విమానాలను వెనక్కి పంపారు. ఇషికావాలోని ఓ విమానాశ్రయాన్ని మూసివేశారు. అనేక విమాన సర్వీసులు రద్దయ్యాయి. అయితే అణు విద్యుత్ ప్లాంట్లకు మాత్రం ఎలాంటి నష్టం వాటిల్లలేదు.

టీవీ ఛానల్స్ సాధారణ ప్రసారాలను నిలిపివేసి ప్రత్యేక బులెటిన్లు ప్రసారం చేశాయి. ప్రజలంతా సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ప్రధాని పురిమో కిషిండా కోరారు. మరింత విపత్తు సంభవించే అవకాశం ఉన్నదని, అందుకు సిద్ధంగా ఉండాలని ఆయన ప్రజలను హెచ్చరించారు. టీవీ స్క్రీన్లపై 'రన్..' అనే హెచ్చరిక సందేశాన్ని పదే పదే ప్రసారం చేశారు. భారతీయులకు అవసరమైన సమాచారం అందించేందుకు వీలుగా జపాన్‌లోని భారత రాయబార కార్యాలయం అత్యవసర కంట్రోల్ రూమును ఏర్పాటు చేసింది.

2011 మార్చిలో జపాన్ ఈశాన్య ప్రాంతంలో భూకంపం, సునామీ సంభవించాయి. ఆ తర్వాత తీవ్ర స్థాయిలో సునామీ హెచ్చరికలు జారీ కావడం ఇదే మొదటిసారి.

ఈ దేశాల్లో కూడా..

ఉత్తర కొరియా, దక్షిణ కొరియా, రష్యా దేశాలు కూడా అప్రమత్తమై సునామీ హెచ్చరికలు జారీ చేశాయి. తూర్పు నగరాలైన వ్లాదివోస్తాక్, నఖోద్కాలకు రష్యా హెచ్చరికలు జారీ చేసింది. షకాలిన్ దీవికి పశ్చిమాన ఉన్న కోస్తా ప్రాంతం నుండి ప్రజలను ఖాళీ చేయించాల్సిందిగా రష్యా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని టాస్ వార్తా సంస్థ తెలిపింది. దక్షిణ కొరియా తూర్పు తీరంలో సునామీ అలలు 3.3 మీటర్ల ఎత్తున ఎగిశాయి. వీటి తాకిడి పెరగవచ్చునని అధికారులు తెలిపారు.

మతిభ్రమించినట్టు.. కేటీఆర్, హరీశ్ రావు మాటలు

- టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు మాటలు మతిభ్రమించినట్టున్నాయని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు జి.నిరంజన్ విమర్శించారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కూడా కాలేదు. ముఖ్యమంత్రి నుంచి మంత్రుల వరకు మెరుపు తీగల్లాగా పని చేస్తున్నారు. ఆరు గ్యారంటీ స్కీమ్స్ అమలు చేయడానికి కృషి చేస్తున్నారు. గ్యారంటీలు ఎన్నికల కోడ్ రాకముందే అమలు చేయాలంటూ హరీశ్ రావు ప్రజల్లో అభద్రత కల్పించే ప్రయత్నం చేస్తున్నారని నిరంజన్ విమర్శించారు. వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చామనీ, చేసి తీరుతామని తెలిపారు. 32 యూట్యూబ్ ఛానెల్స్ పెట్టుకుంటే గెలిచేవారమంటూ కేటీఆర్ ట్వీట్ చేయడం అహంకారానికి నిదర్శనమని నిరంజన్ విమర్శించారు. దిగజారుడు రాజకీయాలకు స్వస్తి పలకాలని బీఆర్ఎస్ నాయకులను డిమాండ్ చేశారు. 22 క్రూయిజ్ వాహనాలపై కడియం శ్రీహరి, కల్వకుంట్ల కవితలు ఒకే రోజు భిన్నంగా మాట్లాడారని గుర్తుచేశారు.

ఫార్మాసిటీని రద్దు చేయం

(మొదటిపేజీ తరువాయి)

వివరించారు. అవసరమైతే మియాపూర్ నుంచి రామచంద్రాపురం వరకూ మెట్రోను పొడిగిస్తామని చెప్పారు.

ఫార్మాసిటీని పకడ్బందీగా ప్లాన్ చేస్తున్నామనీ, రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్ మధ్య జీరో కాలుష్యంతో ప్రత్యేక క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని రేవంత్ ఈ సందర్భంగా వెల్లడించారు. వాటి వద్ద పరిశ్రమల్లో పనిచేసే వారికి ఇండ్లను నిర్మిస్తామని చెప్పారు. యువతకు అవసరమైన నైపుణ్యాలు పెంచేందుకు ప్రత్యేక విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలు కలిగిన సంస్థలు, ప్రముఖ పారిశ్రామికవేత్తల ద్వారా వారికి శిక్షణనిప్పిస్తామని వివరించారు. వంద పడకల ఆస్పత్రులున్న చోట నర్సింగ్ కళాశాలలను కూడా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. విదేశాలకు వెళ్లే యువతకు ఓరియంటేషన్ ఇప్పిస్తామని వెల్లడించారు. అధికారుల నియామకాల్లో సామాజిక న్యాయం పాటిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి...సంస్కరణలతో అత్యుత్తమ పాలనను అందిస్తామంటూ భరోసానిచ్చారు. ప్రభుత్వ శాఖలకు ప్రతిభ కలిగిన అధిపతులను నియమించడం వరకు సీఎంగా తన బాధ్యతనీ, ఆ తర్వాత ఆయా అధిపతులు తమ పరిధిలో అవసరమైన అధికారులను నియమించుకోవటం ద్వారా యంత్రాంగం సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని అన్నారు. తాను చెప్పిందే చేస్తానంటూ సీఎం ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. జర్నలిస్టుల సమస్యలను వంద రోజుల్లో పరిష్కరిస్తామని హామీనిచ్చారు. అయితే ముందుగా ప్రెస్ అకాడమీకి చైర్మెన్‌ను నియమించాల్సి ఉందన్నారు. త్వరలోనే ఆ పోస్టును భర్తీ చేస్తామని చెప్పారు.

బుధవారం పీసీసీ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించబోతున్నామని రేవంత్ ఈ సందర్భంగా తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఉంటాయని ఆయన హామీనిచ్చారు. ఆ అంశంలో పైరవీలకు ఏమాత్రం తావుండబోదనీ, బంధువులనో, మరొకరనో పదవులు ఇవ్వబోమని స్పష్టంచేశారు. డ్రగ్స్ మహమ్మారిని కూకటివేళ్లతో పెకిలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని చెప్పారు. నక్సల్స్ ఏరివేతకు గతంలో అంతరాష్ట్ర సరిహద్దుల్లో కూంబింగ్ నిర్వహించేవారని గుర్తు చేశారు. అదే తరహాలో ఇప్పుడు డ్రగ్స్ సరఫరాను అడ్డుకుంటామని రేవంత్ తెలిపారు.

గతంలోని సీఎం క్యాంపు కార్యాలయాన్ని స్టేట్ గెస్ట్ హౌస్‌గా మారుస్తామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా తెలిపారు. అక్కడున్న భవనాల్లో ఒకదాన్ని ఇప్పటికే డిప్యూటీ సీఎంకు కేటాయించామని గుర్తు చేశారు. మరో భవనాన్ని మంత్రి సీతక్కకు కేటాయిస్తామని వెల్లడించారు. మిగిలిన బిల్డింగుల్లో మహాత్మా జ్యోతిరావు పూలే రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. దానికి చైర్మెన్‌గా తానే (సీఎం) ఉంటానని చెప్పారు. అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులుగా ప్రొఫెసర్ నాగేశ్వర్, హరగోపాల్, విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళితోపాటు ఇతర మేధావులు, నిపుణులను నియమిస్తామని వివరించారు. ఇందుకు సంబంధించి త్వరలోనే విధి విధానాలను ఖరారు చేస్తామన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలు కలిగిన ప్రముఖ పారిశ్రామికవేత్తల ద్వారా యువతకు ఈ సెంటర్‌లో శిక్షణనిప్పిస్తామని చెప్పారు. సాధారణ డిగ్రీలకు ఉండే అర్హతలతోపాటు ఇక్కడ అదనంగా నైపుణ్యాలకు పదును పెడతామని వివరించారు. అక్కడి నుంచి బయటకు వెళ్లే వారికి క్యాంపస్‌లోనే ఎంపిక ఉంటుందని తెలిపారు. ఆ రకంగా తఇతర దేశాలకు అవసరమైన మానవ వనరులను ప్రభుత్వం ద్వారా అందిస్తామని చెప్పారు. తద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగావకాశాలు లభిస్తాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

నిప్పులు చిమ్ముతూ నింగిలోకి..

(మొదటిపేజీ తరువాయి)

ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ ఏడాదిలో పీఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ, ఎస్ఎస్ఎల్వీ, 10 నుంచి 12 రాకెట్ ప్రయోగాలు ఉంటాయని తెలిపారు. మానవ రహిత గగన్‌యాన్ ప్రయోగమూ ఈ ఏడాది ఉంటుందని తెలిపారు.

అంతరిక్షం అంతు చూసేలా..

ఈ ప్రయోగం దేశ తొలి పొలారిమెట్రీ మిషన్ కాగా.. ప్రపంచంలో రెండోది. ఇంతకు ముందు ఈ తరహా మిషన్ అమెరికా చేపట్టింది. సవాళ్లతో కూడుకున్న పల్సర్‌లు, బ్లాక్‌హోల్ ఎక్స్ రే బైనరీలు, యాక్టివ్ గెలాక్సీ న్యూక్లియోలు, న్యూట్రాన్ స్టార్స్, నాన్ థర్మల్ సూపర్ నోవా అవశేషాలతో సహా విశ్వంలో గుర్తించబడిన 50 ప్రకాశవంతమైన మూలాలను ఎక్స్‌పోశాట్ అధ్యయనం చేయనున్నది. ఈ ఉపగ్రహాన్ని 500-700 కిలోమీటర్ల దూరంలో వృత్తాకార దిగువ భూ కక్ష్యలో ప్రవేశపెడుతారు. ఐదేండ్లపాటు సేవలందించనున్న ఎక్స్‌పోశాట్‌లో రెండు పేలోడ్స్ ఉన్నాయి. పాలీఎక్స్ (ఎక్స్-కిరణాలలో పొలారిమీటర్ పరికరం), ఎక్స్-రే స్పెక్ట్రోస్కోపీ, టైమింగ్ (ఎక్స్‌పెక్ట్-ఎక్స్‌స్పీఈసీటీ)ను అమర్చారు. ఖగోళ వస్తువులు, తోకచుక్కల నుంచి సుదూర గెలాక్సీల వరకు సమాచారాన్ని ఎక్స్‌పోశాట్ సేకరించనున్నది.

ఇస్రో శాస్త్రవేత్తలకు సీఎం అభినందనలు

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) చేపట్టిన పీఎస్ఎల్వీ-సీ58 రాకెట్ ప్రయోగం విజయవంతం కావటంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఇస్రో శాస్త్రవేతలకు ఆయన ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ ప్రయోగంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అమెరికా తర్వాత బ్లాక్ హోల్స్‌ను అధ్యయనం చేయటానికి అబ్జర్వేటరీ ఉపగ్రహం ఉన్న రెండో దేశంగా భారతదేశం అవతరించిందని పేర్కొన్నారు. కొత్త సంవత్సరం రోజున మిషన్‌ను విజయవంతంగా ప్రయోగించటంతో ఇస్రో రోదసిలో భారతదేశ పతాకాన్ని ఎగుర వేసిందన్నారు. దీంతో ఇస్రో మరో శిఖరాన్ని చేరుకుందనీ, భవిష్యత్తులో అది మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

అయోధ్యలో మాంసం.. మందు నిషేధం

(మొదటిపేజీ తరువాయి)

వేలాది మంది జీవనోపాధిపై దెబ్బ పడింది. ముస్లిం, హిందూ, కులమనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ యోగి సర్కారు నిర్ణయంతో తిప్పలు పడుతున్నారు. 'ఈ ఏడాది బీజేపీకి చాలా ముఖ్యమైంది. ఈ నెలలో అయోధ్య రామ మందిర ప్రారంభం, విగ్రహ ప్రతిష్టాపన వంటివి ఉన్నాయి. అలాగే, లోక్‌సభ ఎన్నికలూ కొన్ని నెలల్లో షెడ్యూల్ ప్రకారం జరగాల్సి ఉన్నది. అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవానికి ఎక్కడా లేని ఏర్పాట్లు, ఆంక్షలు అయోధ్యలో కనిపిస్తున్నాయి' అని అక్కడి స్థానికులు కొందరు అంటున్నారు. అయోధ్యలోని రామమందిరంలోని 84 కోస్ పరిక్రమ మార్గ్‌లో మాంసం విక్రయాన్ని నిషేధిస్తూ యోగి సర్కారు ఇటీవల నిర్ణయం తీసుకున్నది. ఇది తమ జీవనోపాధిపై దెబ్బ కొడుతున్నదని ఇక్కడి స్థానికులు, మాంసం, మద్యం అమ్మకందార్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. '10 సంవత్సరాలుగా మేవాటిపురాలో చికెన్ దుకాణం నడుపుతున్నాం. ఆకస్మికంగా మాంసం అమ్మకాలపై నిషేధం విధించడంతో మాకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. ఇది చాలా ఆందోళన కలిగిస్తున్నది. ఎందుకంటే నా పిల్లల చదువుల కోసం చెల్లించే ఏకైక ఆదాయం ఇదే' అని సద్దాం అనే వ్యక్తి వాపోయాడు.

నగరంలోని మాంసం విక్రయదారుల యూనియన్ తంజీముల్ ఖురైష్ కార్యదర్శి దస్తగిర్ అహ్మద్ మాట్లాడుతూ.. 'ఈ వ్యాపారంలో కనీసం 90 శాతం మంది ముస్లింలు ఉన్నారు. మాంసాన్ని తినే వారిలో 90 శాతం మంది హిందువులు ఉన్నారు. కాబట్టి, ప్రభుత్వ నిర్ణయం రెండు వర్గాలకూ నష్టం. ఈ వ్యాపారం మీద ఆధారపడినవారు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు' అని అన్నారు. తంజీముల్ ఖురైష్ సభ్యుడు మొహమ్మద్ ఇర్ఫాన్ మాట్లాడుతూ.. 'నేను సీఆర్పీఎఫ్ క్యాంపు, ఆర్మీ హెడ్‌క్వార్టర్స్‌కు కిలోల చికెన్, మటన్ సరఫరా చేస్తాను. అయితే అయోధ్యలో మాంసాన్ని నిషేధించాలని ప్రభుత్వం నిర్ణయించిన తర్వాత నిరాశ చెందాను' అని తెలిపాడు. మద్యం, మాంసం అమ్మకాలపై ప్రత్యక్షంగా జీవనం సాగించేవారు మాత్రమే కాకుండా పరోక్షంగా వీటిపై ఆధారపడేవారూ నష్టపోతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి రాజకీయాలను వదిలి.. తమ లాంటి వారిపై పడుతున్న ప్రతికూల ప్రభావాన్ని గమనించాలని ఇక్కడి బాధితులు కోరుతున్నారు.



నిలబడతారా?

- భారత్ ముంగిట కేప్‌టౌన్ సవాల్
- ఇక్కడ ఒక్క విజయం దక్కని చెత్త రికార్డు

సిరీస్ సమంపై రోహిత్‌సేన మల్లగుల్లాలు

దక్షిణాఫ్రికాలో భారత్ టెస్టు సిరీస్. 32 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించే తరుణం ఆసన్నమైందని అందరూ భావించిన పర్యటన ఇది. కానీ సెంచూరియన్‌లో మూడు రోజుల్లోనే టీమ్ ఇండియా కథ తేల్చేసిన బవుమాసేన.. టెస్టు సిరీస్‌లో ఎదురులేని 1-0 ఆధిక్యం సాధించింది. రెండు మ్యాచుల టెస్టు సిరీస్‌ను కోల్పోకుండా ఉండేందుకు భారత్ ఒక్క మార్గమే ఉంది. సఫారీ కంచుకోట కేప్‌టౌన్‌లో చారిత్రక విజయం సాధించాల్సిందే. ఆత్మవిశ్వాసంతో బరిలో నిలిచినా సెంచూరియన్‌లో ఓడిన భారత్... ఒత్తిడిలో కేప్‌టౌన్‌లో ఎలా ఆడుతుంది? సఫారీ పేస్ పదును ముంగిట మనోళ్లు నిలబడతారా? ఆసక్తికరం. భారత్, దక్షిణాఫ్రికా రెండో టెస్టు మ్యాచ్ బుధవారం నుంచి ఆరంభం.

నవతెలంగాణ క్రీడావిభాగం

భారీ అంచనాలతో సఫారీతో టెస్టు సవాల్‌ను మొదలెట్టిన టీమ్ ఇండియాకు సెంచూరియన్‌లో భారీ అవమానమే జరిగింది. ఆతిథ్య జట్టును కనీసం రెండోసారి బ్యాటింగ్‌కు రప్పించకుండానే టీమ్ ఇండియా చేతులెత్తేసింది. ఇన్నింగ్స్ 32 పరుగుల తేడాతో భారత్ దారుణ పరాజయం చవిచూసింది. టెస్టు సిరీస్‌లో 0-1తో వెనుకంజ వేసింది. ఇక సఫారీ గడ్డపై తొలి టెస్టు సిరీస్ అవకాశం టీమ్ ఇండియాకు ఇప్పటికి లేదు. కానీ ఇక్కడ మరో సిరీస్ పరాజయం నుంచి తప్పించుకునే మార్గం మాత్రం ఉంది. బుధవారం నుంచి భారత్, దక్షిణాఫ్రికా కేప్‌టౌన్ న్యూలాండ్స్ గ్రౌండ్స్‌లో చివరి టెస్టులో తలపడనున్నాయి. ఇక్కడ భారత్‌కు మంచి రికార్డు లేదు. సఫారీ జట్టు ఈ మైదానంలో టీమ్ ఇండియా చేతిలో ఓటమి చవిచూడలేదు. దీంతో ఆతిథ్య దక్షిణాఫ్రికా 2-0 సిరీస్ విజయంపై కన్నేయగా.. భారత్ 1-1తో సిరీస్‌ను సమం చేయటంపై దృష్టి సారిస్తోంది.

ఇక్కడ చెత్త రికార్డు : కేప్‌టౌన్ న్యూలాండ్స్‌లో భారత్‌కు అత్యంత చెత్త రికార్డు ఉంది. తొలి టెస్టు వేదిక సెంచూరియన్‌లో గత పర్యటనలో అద్భుత విజయం సాధించిన టీమ్ ఇండియా ఈసారి ఆ ప్రదర్శన పునరావృతం చేయలేకపోయింది. కానీ కేప్‌టౌన్‌లో భారత్ ఇప్పటివరకు ఒక్క టెస్టు మ్యాచ్‌లోనూ విజయం సాధించలేదు. భారత్, దక్షిణాఫ్రికాలు ఇక్కడ ఆరు మ్యాచుల్లో తలపడ్డాయి. నాలుగు మ్యాచుల్లో దక్షిణాఫ్రికా విజయం సాధించగా, రెండు టెస్టులు డ్రాగా ముగిశాయి. కేప్‌టౌన్‌లో టీమ్ ఇండియాకు అత్యుత్తమ ఫలితం డ్రా. విచిత్రంగా దక్షిణాఫ్రికాలో ఇతర పిచ్‌ల తరహాలో కాకుండా కేప్‌టౌన్ పేసర్లతో పాటు స్పిన్నర్లకూ అనుకూలం. ఇక్కడ భారత టర్బోనేటర్ హర్భజన్ సింగ్‌తో పాటు పేస్ దళపతి జశ్‌ప్రీత్ బుమ్రా ఐదు వికెట్ల ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ప్రస్తుత జట్టులో అశ్విన్, జడేజా రూపంలో ఇద్దరు ప్రపంచ శ్రేణి స్పిన్నర్లు అందుబాటులో ఉన్నారు. బుమ్రాకు తోడు సిరాజ్ పేస్‌తో ఆకట్టుకుంటున్నాడు. స్పిన్‌తో ఒకరు, పేస్‌తో ఒకరు అంచనాలు అందుకుంటే కేప్‌టౌన్‌లో సారి కథ మారేందుకు అవకాశం లేకపోలేదు.

బ్యాటర్లు నిలవాలి : సెంచూరియన్ ఓటమికి ప్రధాన బాధ్యత పేసర్లు తీసుకున్నారు. పేస్‌కు అనుకూలించిన పిచ్‌పై సఫారీలకు తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు కోల్పోయారు. అదే తొలి టెస్టులో టీమ్ ఇండియా కథ ముగియడానికి కారణమైంది. అయితే, బ్యాటర్లు అద్భుతంగా ఆడారని చెప్పడానికి ఏం లేదు. బ్యాటర్లు సైతం చెత్త ప్రదర్శనే చేశారు. టాప్ ఆర్డర్‌లో ఎవరూ మెప్పించలేదు. ఓపెనర్లు యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ రెండు ఇన్నింగ్స్‌ల్లో శుభారంభం అందించలేకపోయారు. తొలి ఇన్నింగ్స్‌లో యశస్వి 17 పరుగులు చేయగా, రోహిత్ 5 పరుగులకు అవుటయ్యాడు. తొలి వికెట్ భాగస్వామ్యం 30 బంతుల్లో 13 పరుగులు. రెండో ఇన్నింగ్స్‌లో ఓపెనర్లు 17 బంతుల్లో 5 పరుగుల భాగస్వామ్యం నమోదు చేశారు. యశస్వి 5 పరుగులు చేయగా, రోహిత్ శర్మ పరుగుల ఖాతా తెరువలేదు. శుభ్‌మన్ గిల్ తొలి ఇన్నింగ్స్‌లో 2 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 26 పరుగులు చేశాడు. కీలక నం.3 స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన గిల్ కర్తవ్యం మరిచాడు. సహజంగా ఓపెనర్లు సహా నం.3 బ్యాటర్ ప్రధాన బాధ్యత.. కనీసం బంతి పాతబడే వరకు క్రీజులో పాతుకుని ఉండటం. కొత్త బంతిని ఎదుర్కొని నిలబడేందుకు మిడిల్ ఆర్డర్‌కు కష్టసాధ్యం. కనీసం 20 ఓవర్ల పాటు ప్రత్యర్థి పేసర్ల ఒత్తిడిని తట్టుకుని నిలబడాలి. అప్పుడే పాత బంతిపై మిడిల్ ఆర్డర్ స్వేచ్ఛగా పరుగులు చేయగలదు. కానీ 20 ఓవర్లు ముగిసే వరకు టెయిలెండర్లు బంతిని ఎదుర్కొనేందుకు వస్తున్నారు. ఇదే అతిపెద్ద సమస్య. దీన్ని టీమ్ ఇండియా అధిగమించాలి. తొలి ఇన్నింగ్స్‌లో కెఎల్ రాహుల్ ఒక్కడే శతక ఇన్నింగ్స్‌తో ఆదుకున్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో విరాట్ కోహ్లి ఒక్కడే అర్ధ సెంచరీతో ఎదురు నిలిచాడు. దీంతో భారత్ మళ్లీ పాత కాలంలోకి వెళ్లింది. ఒకరిద్దరు రాణిస్తేనే ఓ మోస్తరు స్కోరు సాధించే రోజులను గుర్తు చేసింది. జట్టులో అందరూ నాణ్యమైన బ్యాటర్లు అందుబాటులో ఉండగా.. కనీసం పోటీ ఇవ్వగల స్కోరు సాధించకపోతే ఇక అగ్రజట్టు హోదాకు అర్థం ఏముంటుంది?

తొలి టెస్టు ఓటమి అనంతరం కెప్టెన్ రోహిత్ శర్మ మాట్లాడుతూ.. ' సఫారీ పిచ్‌లపై ఎలా బ్యాటింగ్ చేయాలో మాకు తెలుసు. ఎలా ఆడాలనే విషయం తెలియక కాదు' అని విమర్శలకు ఘాటుగా బదులిచ్చే ప్రయత్నం చేశాడు. నిజమే.. విదేశీ పిచ్‌లపై, సెంచూరియన్.. కేప్‌టౌన్ వంటి పిచ్‌లపై ఎలా బ్యాటింగ్ చేయాలనే విషయం క్రికెట్ విశ్లేషకులు కాదు ఆధునిక యుగంలో అభిమానులు సైతం చెప్పగలరు. కానీ క్రీజులో పరిస్థితులకు నిలబడి పరుగులు చేయాల్సింది బ్యాటర్లే కదా!. ఇక్కడ సమస్య ఎలా ఆడాలనే అంశం ఆటగాళ్లకు తెలియదు అనేది కాదు. స్థానిక పరిస్థితులు, పిచ్ స్వభావం, పేస్, బౌన్స్‌ను అంచనా వేయటంలో జరుగుతున్న పొరపాటు గురించే. ఈ చిన్న విషయంలో తప్పులు దిద్దుకుంటే మన బ్యాటింగ్ లైనప్‌లో భారీ శతకాలు నమోదు కావటం పెద్ద విషయం కాబోదు. విరాట్ కోహ్లి, కెఎల్ రాహుల్ తొలి టెస్టులో రాణించిన విశ్వాసంలో ఉన్నారు. రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్ సెంచూరియన్‌లో విఫలమయ్యారు. ఈ ఇద్దరికి తోడు యువ బ్యాటర్లు యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ బ్యాట్‌తో కదం తొక్కాలి. తొలి రోజు బ్యాటింగ్‌కు వచ్చినా.. మూడో రోజు బ్యాటింగ్‌కు వచ్చినా భారీ స్కోరు లక్ష్యంగా కదం తొక్కాలి. ఈ జోరుకు పేసర్లు సైతం జతకలిస్తే.. కేప్‌టౌన్ కంచుకోట బద్దలు కొట్టడం సాధ్యమే!



వార్నర్ వీడ్కోలు

టెస్టులతో పాటు వన్డేలకూ గుడ్‌బై



సిడ్నీ : ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్, డ్యాషింగ్ ఓపెనర్ డెవిడ్ వార్నర్ టెస్టు క్రికెట్‌తో పాటు వన్డేలకు వీడ్కోలు పలికాడు. జనవరి 3 నుంచి పాకిస్థాన్‌తో సొంత మైదానం సిడ్నీలో జరిగే న్యూ ఇయర్ టెస్టు డెవిడ్ వార్నర్‌కు ఆఖరు కానుంది. ఈ విషయం వార్నర్ ముందే ప్రకటించినా.. వీడ్కోలు టెస్టు ముంగిట వార్నర్ మరో నిర్ణయం సైతం తీసుకున్నాడు. ' వన్డేలు ఆడతానని ప్రపంచకప్ విజయం అనంతరం చెప్పాను. కానీ ఇప్పుడు కుటుంబంతో మరింత సమయం గడిపేందుకు వన్డే క్రికెట్‌కు సైతం వీడ్కోలు పలుకుదామని నిర్ణయం తీసుకున్నాను. ఆసీస్ వన్డే జట్టు సైతం ముందుకు సాగేందుకు నా నిర్ణయం ఉపయోగపడుతుందని అనుకుంటున్నాను. చాంపియన్స్ ట్రోఫీలో ఆసీస్‌కు నా సేవలు అవసరమని భావిస్తే... నేను సదా సిద్ధంగా ఉంటాను' అని డెవిడ్ వార్నర్ తెలిపాడు. 37 ఏండ్ల డెవిడ్ వార్నర్ 2009లో వన్డే అరంగ్రేటం చేశాడు. 163 వన్డేల్లో 45.30 సగటుతో 22 సెంచరీలు సహా 6932 పరుగులు చేశాడు. బుధవారం పాకిస్థాన్‌తో సిడ్నీ టెస్టు వార్నర్‌కు కెరీర్ 112 టెస్టు మ్యాచ్ కానుంది.



బ్రిజ్‌భూషణ్ తిరుగుబాటు?

క్రీడాశాఖ విధించిన సస్పెన్షన్‌ను గుర్తించమని సంజయ్ సింగ్ వ్యాఖ్య

న్యూఢిల్లీ : భారత రెజ్లింగ్ ఫెడరేషన్ (డబ్ల్యూఎఫ్‌ఐ) మరింత సంక్షోభంలో కూరుకునే ప్రమాదంలో పడింది. మహిళా రెజ్లర్లపై బిజెపి ఎంపీ, డబ్ల్యూఎఫ్‌ఐ మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ లైంగిక వేధింపులకు పాల్పడగా అతడిపై చట్టపర చర్యలకు డిమాండ్ చేస్తూ భారత స్టార్ రెజ్లర్లు జంతర్‌మంతర్ వద్ద మూడు నెలల పాటు తీవ్ర ఆందోళనకు దిగిన సంగతి తెలిసిందే. బ్రిజ్‌భూషణ్,అతడి అనుచరులు రెజ్లర్లపై కక్ష సాధింపు చర్యలకు దిగగా.. రెజ్లింగ్ సమాఖ్య ఎన్నికల జాప్యంతో ఇప్పటికే యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ (యుడబ్ల్యూడబ్ల్యూ) భారత రెజ్లింగ్ సమాఖ్యపై వేటు వేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. మహిళా రెజ్లర్ల భద్రతపై ఎటువంటి రాజీ ఉండబోదని, పారదర్శక విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని భారత ప్రభుత్వాన్ని కోరింది. ఇక న్యాయస్థానం ఆదేశాలతో డిసెంబర్ 21న భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడిగా సంజయ్ సింగ్ ఎన్నికయ్యారు. బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌కు సంజయ్‌సింగ్ వ్యాపార భాగస్వామి,అత్యంత సన్నిహితుడు, నమ్మిన బంటు!. దీంతో సంజయ్ సింగ్ ఎన్నికను నిరసిస్తూ అగ్రశ్రేణి రెజ్లర్లు తీవ్ర నిర్ణయాలు తీసుకున్నారు. సాక్షి మాలిక్ రెజ్లింగ్‌కు వీడ్కోలు పలుకగా.. వినేశ్ ఫోగట్ ఖేల్‌రత్న, అర్జున అవార్డులను, బజరంగ్ పూనియా పద్మశ్రీ పురస్కారాలను వెనక్కి ఇచ్చారు. దీంతో సార్వత్రిక ఎన్నికల ముంగిట రాజకీయ ప్రయోజనాలు కాపాడుకునేందుకు రెజ్లింగ్ సమాఖ్య నూతన ఎగ్జిక్యూటివ్ బాడీని సస్పెండ్ చేస్తూ కేంద్ర క్రీడాశాఖ అధికారులు సర్క్యూలర్ జారీ చేశారు. క్రీడాశాఖ నిర్ణయం అనంతరం బీజేపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాతో బ్రిజ్‌భూషణ్ సమావేశమయ్యారు. క్రీడా రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటన చేశారు. బీజేపీ పెద్దలతో సమావేశం అనంతరం తెర ముందు నుంచి తెర వెనక్కి వెళ్లిన బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్.. సంజయ్ సింగ్ భుజాలపై గన్ పెట్టి షూట్ చేయటం మొదలెట్టారు!.

గుర్తించం, సహకరించం : భారత రెజ్లింగ్ సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నికైన మూడురోజుల్లోనే సస్పెన్షన్ ఎదుర్కొవటంపై అధ్యక్షుడు సంజయ్ సింగ్ స్పందించారు. ప్రజాస్వామికంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సస్పెండ్ చేసే అధికారం క్రీడాశాఖకు లేదని వ్యాఖ్యానించాడు. ' క్రీడాశాఖ ఏ అధికారంతో రెజ్లింగ్ ఫెడరేషన్ కార్యవర్గాన్ని సస్పెండ్ చేసింది. హైకోర్టు విశ్రాంత మాజీ చీఫ్ జస్టిస్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించి, ఎన్నికైన ధృవప్రతాలు అందించారు. నిబంధనల ప్రకారమే జాతీయ చాంపియన్‌షిప్స్ షెడ్యూల్ ప్రకటించాం. క్రీడాశాఖ మాపై వేసిన సస్పెన్షన్‌ను గుర్తించబోము. క్రీడాశాఖ ఏర్పాటు చేసిన అడ్‌హాక్ కమిటీకి ఏమాత్రం సహకరించేది లేదు. ఫిబ్రవరిలో జైపూర్ వేదికగా నేషనల్ చాంపియన్‌షిప్స్ ఏర్పాటుకు అడ్‌హాక్ కమిటీ నిర్ణయం తీసుకుంది. సస్పెన్షన్‌పై క్రీడాశాఖకు కార్యవర్గం తరఫున లేఖ రాశాం. రెండు మూడు రోజుల్లో చర్చలకు ముందుకొస్తే సరే.. లేదంటే కొత్త కార్యవర్గమే రెజ్లింగ్ సమాఖ్య వ్యవహారాలను చూసుకుంటుంది. మేమే జాతీయ చాంపియన్‌షిప్ పోటీలను నిర్వహిస్తాం. రాష్ట్ర జట్లను పంపించకుంటే అడ్‌హాక్ కమిటీ ఏం చేయగలదు? అని సంజయ్ సింగ్ ప్రశ్నించారు. భారత రెజ్లింగ్ సమాఖ్యలో 25 అనుబంధ రాష్ట్ర సంఘాలు ఉన్నాయి. వీటిలో కనీసం 23 రాష్ట్ర సంఘాలు బ్రిజ్‌భూషణ్ కనుసన్నల్లో నడుస్తున్నాయి. సంజయ్ సింగ్ సారథ్యంలోని ఎగ్జిక్యూటివ్ కమిటీ సొంతంగా జాతీయ టోర్నీలు నిర్వహిస్తే భారత రెజ్లింగ్‌లో మరో సంక్షోభం ముంచుకొచ్చినట్టే అని సంబంధిత వర్గాలు అంటున్నాయి.

నవచిత్రం

అందర్నీ మెప్పించే సైంధవ్



వెంకటేష్, సారా

వెంకటేష్ 75వ ల్యాండ్‌మార్క్ మూవీ 'సైంధవ్' ఈ ఏడాదిలో విడుదలవుతున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్టలలో ఒకటి. శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల వస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు ట్రిమండస్ రెస్పాన్స్ వస్తోంది.
మేకర్స్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'సైంధవ్' ట్రైలర్ అప్డేట్ ఇచ్చారు. ట్రైలర్ ఈనెల 3న విడుదల కానుంది. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో వెంకటేష్, బేబీ సారా చిరునవ్వులు చిందిస్తూ కనిపించారు. నవాజుద్దీన్ సిద్ధిఖీ, ఆర్య, రుహానీ శర్మ, ఆండ్రియా జెరెమియా లాంటి ప్రముఖ నటీనటులు ఈ చిత్రంలో కీలక పాత్రలలో అలరించనున్నారు. ఈ పాన్ ఇండియా మూవీని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి భారీ స్థాయిలో నిర్మించగా, కిషోర్ తాళ్లూరు సహ నిర్మాత. సెన్సేషనల్ కంపోజర్ సంతోష్ నారాయణన్ 'సైంధవ్'కు చార్ట్ బస్టర్ ఆల్బమ్ అందించారు. ఇప్పటికే విడుదలైన పాటలన్నీ సూపర్ హిట్స్ అయ్యాయి.
ఎస్.మణికందన్ ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్, గ్యారీ బిహెచ్ ఎడిటర్. ఈనెల 13న అన్ని దక్షిణ భారత భాషలు, హిందీలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రానికి సహ నిర్మాత: కిషోర్ తాళ్లూరు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్ వెంకటరత్నం (వెంకట్).

సుందరం మాస్టర్



హర్ష

హర్ష చెముడు, దివ్య శ్రీపాద ప్రధాన తారాగణంగా ఆర్.టి.టీమ్ వర్క్స్, గోల్ డెన్ మీడియా బ్యానర్స్‌పై కళ్యాణ్ సంతోష్ దర్శకత్వంలో రవితేజ, సుధీర్ కుమార్ కుర్రు నిర్మాతలుగా రూపొందుతోన్న చిత్రం 'సుందరం మాస్టర్'.
సుందరం అనే టీచర్ చుట్టూ నడిచే కథే ఇది. తను గవర్నమెంట్ టీచర్. సోషల్ స్టడీస్ బోధిస్తుంటాడు. అయితే మిర్యాల మెట్ట అనే మారుమూల పల్లెలో ఇంగ్లీష్ టీచర్‌గా వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది. అందులో అన్నీ వయసుల వారు ఇంగ్లీష్ నేర్చుకోవటానికి విద్యార్థులుగా వస్తారు. మరి సుందరం మాస్టర్ వారికెలా ఇంగ్లీష్‌ను బోధించారు అనే విషయం ఎంటర్‌టైనింగ్‌గా రూపొందించిన చిత్రమే ఇది. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ట్రిమెండస్ రెస్పాన్స్ వచ్చింది. న్యూ ఇయర్ సందర్భంగా 'సుందరం మాస్టర్' అటెండెన్స్ ప్రోమోను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ మూవీ ఎంత ఎంటర్‌టైనింగ్‌గా ఉండనుందనే విషయాన్ని ఈ ప్రోమోలో మరోసారి ఎలివేట్ చేశారు. సినిమాలో కీలక పాత్రల్లో నటించిన ఆర్టిస్టులకు భిన్నమైన పేర్లు, అవెందుకు వచ్చాయనే బ్యాక్‌డ్రాప్‌తో ఉన్న ప్రోమో అందరినీ ఆకట్టుకుంటోంది. ఇందులో ఈ సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ అనౌన్స్ చేశారు. ఫిబ్రవరి 16న ఈ హిలేరియస్ ఎంటర్‌టైనర్‌ను థియేటర్స్‌లతో ఎంజాయ్ చేయండంటూ మేకర్స్ ప్రకటించారు. ఇప్పటి వరకు కమెడియన్‌గా మెప్పించిన హర్ష చెముడు.. ఈ మూవీలో తొలిసారి ప్రధాన పాత్రధారిగా ఎలా మెప్పించబోతున్నారోనని అందరిలోనూ ఆసక్తి నెలకొంది. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తోన్న ఈ చిత్రానికి దీపక్ ఎరెగడ సినిమాటోగ్రఫీ అందించారు. చంద్రమౌళి ఆర్ట్ డైరెక్టర్‌గా వర్క్ చేశారు.



ఎన్టీఆర్

8న దేవర గ్లింప్స్ రిలీజ్

ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తున్న భారీ చిత్రం 'దేవర'. కొరటాల శివ దర్శకుడు. శరవేగంగా సినిమా చిత్రీకరణ జరుగుతోంది. ఇప్పటికే 80 శాతం చిత్రీకరణ పూర్తయ్యింది. 'జనతా గ్యారేజ్' తర్వాత ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రమిది. బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రంలో మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు.
ఈ సినిమా రెండు భాగాలుగా రిలీజ్ కానుంది. అందులో పార్ట్ 1 ఈ ఏడాది ఏప్రిల్ 5న వరల్డ్ వైడ్‌గా తెలుగు, తమిళ్, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో భారీ ఎత్తున విడుదలకు సిద్ధమవుతుంది. అభిమానులు, ప్రేక్షకులు 'దేవర'తో కొరటాల శివ అండ్ టీమ్ క్రియేట్ చేసిన ఓ కొత్త ప్రపంచం ఎలా ఉంటుందో చూడాలని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.
ఈ సినిమాను అనౌన్స్ చేసిన రోజు నుంచి సినిమాపై అంచనాలు భారీగా పెరుగుతున్నాయి. దీనికి తగ్గట్లు ఈ మూవీకి సంబంధించిన అప్‌డేట్ సోషల్ మీడియాలో సెన్సేషన్‌ను క్రియేట్ చేస్తోంది. ఈ నేపథ్యంలో ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ నుంచి మేకర్స్ మరో అప్‌డేట్ అనౌన్స్ చేశారు. దేవర పార్ట్ 1 నుంచి ఎన్టీఆర్‌కు సంబంధించిన పవర్‌ఫుల్ లుక్‌ని కొత్త ఏడాది సందర్భంగా నిర్మాతలు విడుదల చేశారు. అలాగే పార్ట్ 1 గ్లింప్స్‌ను ఈనెల 8న రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించారు.
ఎప్పటి నుంచి దేవర అప్‌డేట్ కోసం ఆతృతగా ఎదురు చూస్తోన్న అభిమానులు గ్లింప్స్ ఎలా ఉండబోతుందోనని మరింత ఉత్సాహంగా ఉన్నారు. ఈ ప్రకటనతో ఎక్స్‌పెక్టేషన్స్ మరింత పెరిగాయి. 'ఇంటర్నెట్‌లో టైగర్ సెన్సేషన్ క్రియేట్ చేయబోతున్నారు. ప్రతీ ఒక్కరూ దేవర ప్రపంచానికి చూడటానికి విజువల్ ట్రీట్‌ను ఎంజాయ్ చేయటానికి సిద్ధంగా ఉన్నారు' అంటూ 'దేవర' నుంచి రాబోతున్న గ్లింప్స్‌పై మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ స్పందించారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్‌పై ఈ భారీ చిత్రం రూపొందుతోంది.

పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా గోపీచంద్



గోపీచంద్

గోపీచంద్ హీరోగా తెరకెక్కుతున్న యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భీమా' నిర్మాణ దశలో ఉంది. ఈ చిత్రాన్ని కన్నడ దర్శకుడు ఎ. హర్ష దర్శకత్వం వహిస్తుండగా, శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మిస్తున్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ ఇంటెన్స్ పోస్టర్‌ను విడుదల చేశారు. గోపీచంద్ ఖాకీ దుస్తుల్లో ఫెరోషియస్‌గా కనిపించారు. సినిమాలో పవర్ ఫుల్ పోలీసు పాత్ర పోషిస్తున్న గోపీచంద్ పోస్టర్‌లో చేతిలో సంకెళ్ళు పట్టుకొని టెర్రిఫిక్‌గా కనిపించారు. ఈ పోస్టర్ సినిమాలో గోపీచంద్ వైల్డ్ నేచర్‌ని తెలియజేస్తోంది.
హై స్టాండర్డ్ టెక్నికల్, ప్రొడక్షన్ వాల్యూస్‌తో భారీ ఎత్తున తెరకెక్కుతున్న ఈ సినిమాలో గోపీచంద్ సరసన ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. స్వామి జె గౌడ సినిమాటోగ్రాఫర్ కాగా, సలార్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. రమణ వంక ప్రొడక్షన్ డిజైన్, తమ్మిరాజు ఎడిటర్. కిరణ్ ఆన్‌లైన్ ఎడిటర్ కాగా, అజ్జు మహంకాళి డైలాగ్స్ అందిస్తున్నారు. రామ్-లక్ష్మణ్, వెంకట్, డాక్టర్ రవివర్మ ఫైట్స్ ని కొరియోగ్రఫీ చేస్తున్నారు.



అంజలి

గీతాంజలి మళ్ళీ ఎందుకొచ్చింది?

హీరోయిన్ అంజలి టైటిల్ పాత్రలో నటిస్తోన్న హారర్ కామెడీ మూవీ 'గీతాంజలి మళ్ళీ వచ్చింది'. మలయాళ నటుడు రాహుల్ మాధవ్ ఈ చిత్రంతో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నారు.
ప్రముఖ రైటర్, ప్రొడ్యూసర్ కోన వెంకట్ సమర్పణలో ఈ సీక్వెల్‌ను ఎంవీవీ సినిమా, కోన ఫిల్మ్ కార్పొరేషన్ సంస్థలపై ఎంవీవీ సత్యనారాయణ, జీవీ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. అంజలి నటిస్తోన్న 50వ సినిమా ఇది. హారర్ కామెడీ జోనర్‌లో ట్రెండ్ సెట్ చేసిన 'గీతాంజలి' సినిమాకు ఇది సీక్వెల్.
'గీతాంజలి మళ్ళీ వచ్చింది' మూవీ చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. కొత్త ఏడాది 2024 ప్రారంభం సందర్భంగా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేస్తూ మేకర్స్ ఈ సినిమా నుంచి స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు.
పాడుబడ్డ భవంతిలో నాట్య కళాకారిణి లుక్‌లో అంజలి కనిపిస్తోంది. ఓ వైపు అంజలి లుక్.. మరో వైపు భవంతి బ్యాక్ డ్రాప్ చూస్తుంటే సరికొత్త కథ, కథనంతో 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' ఈ ఏడాది ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమైందని తెలుస్తోంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతోన్న ఈ చిత్రాన్ని మేకర్స్ తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు. 'గీతాంజలి' సినిమా ఎక్కడ ముగిసిందో అక్కడి నుంచే సీక్వెల్ స్టార్ట్ అవుతుంది. ఇంకా ఈ సినిమాలో శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేష్, షకలక శంకర్‌లతో పాటు సత్య, సునీల్, రవిశంకర్, శ్రీకాంత్ అయ్యంగార్ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటి వరకు వచ్చిన హారర్ కామెడీ చిత్రాలన్నీ ఒక ఎత్తైతే 'గీతాంజలి మళ్ళీ వచ్చింది'లో హారర్ కామెడీ వాటన్నింటినీ మించేలా ఉంటుంది.
'నిన్ను కోరి, నిశ్శబ్దం' చిత్రాలకు కొరియోగ్రఫీ చేసిన అట్లాంటా (యు.ఎస్)కు చెందిన కొరియోగ్రాఫర్ శివ తుర్లపాటిని డైరెక్టర్‌గా ఈ చిత్రంతో పరిచయం చేస్తున్నారు. సినిమాను వచ్చే త్వరలోనే దక్షిణాది భాషల్లో విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నామని మేకర్స్ పేర్కొన్నారు.
నిర్మాతలు: ఎంవీవీ సత్యనారాయణ, జీవీ, దర్శకత్వం: శివ తుర్లపాటి, కథ: కోన వెంకట్, స్క్రీన్ ప్లే: కోన వెంకట్, భాను కిరణ్, మాటలు: భాను భోగవరపు, నందు సవరిగాన , సంగీతం: ప్రవీణ్ లక్కరాజు, కెమెరా: సుజాత సిద్ధార్థ్, ఎడిటర్: చోటా కె ప్రసాద్, ఆర్ట్: నార్ని శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: నాగు వై.

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.